ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కర్నూలు : fb.com/vaartha Digital

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

19-6-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 138 పేజీలు: 10+4 వెల: 6.50


'కబుర్ల దేవత'కు కేంద్ర బాలసాహిత్య పురస్కారం 2లో

స్కూళ్లలో హిందీ తప్పనిసరి కాదు: మహారాష్ట్ర 5లో

# రైతులకు లాభసాటిగా కొనుగోళ్లు

## పంట ఉత్పత్తుల్ని వాణిజ్య కోణంలోనే చూడాలి

## హెచ్డీబర్లీ పొగాకు కొనుగోళ్లలో వేగం పెంచండి

## మామిడి, పొగాకు, కోకో పంటల మద్దతు ధరలపై సమీక్షలో సిఎం చంద్రబాబు



**విజయవాడచజూన్ 18,ప్రభాతవార్తప్రతినిధి:** పొగాకు, మామిడి తదితర పంట ఉత్పత్తులకు సంబంధించి నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా రైతులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పంట ఉత్పత్తులను వాణిజ్య కోణంలోనే చూడాలని, వీలైనంత మెరుగైన ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సచివాలయంలో మామిడి, పొగాకు, కోకో పంటల మద్ధతు ధరతో పాటు వివిధ అంశాలపై ముఖ్యమంత్రి సమీక్షించారు.

ఈ ఏడాది హెచ్డీ బర్లీ పొగాకు 80 మిలియన్ కేజీల మేర ఉత్పత్తి వచ్చిందని సమీక్షలో అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇప్పటి వరకూ 27 మిలియన్ కేజీల మేర విక్రయాలు జరిగినట్టు అధికారులు తెలిపారు. మిగిలిన 53 మిలియన్ కేజీల హెచ్డీ బర్లీ పొగాకును త్వరగా కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇందులో 33 మిలియన్ కేజీల పొగాకును 24 కంపెనీల ద్వారా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నట్టు అధికారులు వివరించారు. మరో 20 మిలియన్ కేజీల మేర పొగాకును ఎపి మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలుకు ఏర్పాట్లు చేసినట్టు సిఎంకు అధికారులు తెలిపారు. బాపట్ల 3, గుంటూరు2, పలనాడు 1, ప్రకాశం 1 కొనుగోలు కేంద్రాలు ద్వారా పొగాకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని.. వీటి ద్వారా రేపటి నుంచే కొనుగోళ్లు ముమ్మరం చేస్తామని అధికారులు సిఎం దృష్టికి తెచ్చారు. కొనుగోళ్ల కేంద్రాల వివరాలను, సంబంధిత సమాచారాన్ని ప్రతీ పొగాకు రైతుకు అందివ్వాలని సిఎం ఆదేశించారు.

**ఎగుమతులు పెంచేందుకు అత్యుత్తమ గ్రేడింగ్ విధానాలు అమలు చేయండి..**

పామ్ ఆయిల్‌పై సుంకంతగ్గింపు, మ్యాంగో పల్ప్‌పై జిఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించే అంశంపై ఇప్పటికే కేంద్రంతో మాట్లాడానని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దీనిపై అధికారులు సంబంధిత కేంద్ర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. మామిడి పంటకు సంబంధించి పంట ప్రణాళికపై రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సిఎం అధికారులకు సూచించారు. పండించిన పంటకు సరైన ధర దక్కాలంటే.. ఆ పంటకు మార్కెట్టులో ఎలాంటి డిమాండ్ ఉందనే సమాచారం రైతులకు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం మామిడికి ఒక్కో కిలోకు రూ.4 చొప్పున అదనంగా మద్ధతు ధర ఇస్తున్నామని.. ప్రాసెసింగ్ యూనిట్లు రూ.8కి తగ్గకుండా కొనుగోలు చేసేలా చూడాలని అధికారులకు సూచించారు.

రైతులకు నష్టం రాకుండా ప్రభుత్వం ఆదుకుంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మరోవైపు ఈ ఏడాదిలో కోకో 12 వేల మెట్రిక్ టన్నుల మేర ఉత్పత్తి వచ్చిందని అధికారులు సీఎంకు వివరించారు. ఇప్పటికే 10 వేల మెట్రిక్ టన్నుల మేర విక్రయంకూడా జరిగినట్టు తెలిపారు. >>2



బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయిన మంత్రి నారా లోకేష్

# కేంద్రం నుంచి పూర్తి సాయం

## మంత్రి లోకేష్‌కు హామీ ఇచ్చిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా

## యేడాది కూటమి పాలన సాధించిన ఫలితాలను వివరించిన మంత్రి

## అమిత్‌షాకు 'యువగళం' పుస్తకం అందజేత

**విజయవాడ,జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీ పర్యటనలో భాగంగా ఎపి మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేష్ బుధవారం పలువురు మంత్రులను కలిసారు. అందులో భాగంగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో లోకేష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, కేంద్ర సహకారంతో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతి, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను లోకేష్ వివ >>2



బుధవారం విశాఖలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి అనగాని సత్యప్రసాద్, మంత్రులు

# మడమ తిప్పిన జగన్.. మాట తప్పని లోకేష్

## తల్లికి వందనంతో తల్లుల కళ్లలో వెలుగులు : మంత్రి అనగాని

**విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 18, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే మంత్రి నారా లోకేష్ సత్తా చాటుకుని తండ్రికి తగ్గ తనయుడుగా నిరూపించుకున్నారని ఆర్థిక శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల క్యాంపెయిన్‌లో వైస్ జగన్ మోహన్ రెడ్డి, జగన్ సతీమణి భారతి రెడ్డి ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి ఇస్తామని చెప్పారని అన్నారు. భారతి రెడ్డి వీడియో అప్పట్లో సోషల్ మీడియాలో కూడా వైరల్‌గా మారిందని, తీరా గెలిచాక ఒక్కరికే ఇచ్చి జగన్ మడమ తిప్పారని అన్నారు. 2024 ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం విద్యా శాఖలో సంస్కరణలు తీసుకువచ్చారని అన్నారు. కీలకమైన ఈ శాఖను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు అప్పగించారని అన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం డబ్బులు జమ చేసి ఇచ్చిన మాట తప్పకుండా హామీ అమలు చేసి లోకేష్ సత్తా చాటారని అన్నారు.

ఇపుడు రాష్ట్రంలో ప్రతి తల్లి కళ్లలో వెలుగులు నింపిన ఘనత లోకేష్‌కు దక్కుతుందని అన్నారు. దీంతో ఖంగుతిన్న వైఎస్సార్సీ నాయకులు లోకేష్‌పై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, అయితే డబ్బులు అందుకున్న తల్లులు వాస్తవాలు తెలుసుకుని కూటమి ప్రభుత్వంకు జేజేలు పలుకుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు స్వామి, బిసి జనార్దన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఐ లవ్ పాకిస్థాన్

## భారత్-పాక్ యుద్ధాన్ని నేనే ఆపించా..

## మోడీ గొప్పవ్యక్తి.. ఆయనతో చాలా విషయాలు మాట్లాడా : ట్రంప్

**వాషింగ్టన్, జూన్ 18:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ పాత పాటే పాడారు. భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానంటూ మరోసారి ప్రకటించుకున్నారు. ఇరు దేశాల మధ్య ఒప్పందం విషయంలో అమెరికా ప్రమేయంలేదని ఫోన్‌కాల్‌లో ట్రంప్‌నకు ప్రధాని మోడీ స్పష్టంచేసిన గంటల వ్యవధిలోనే ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. అదేవిధంగా ప్రధాని మోడీని అద్భుతమైనవ్యక్తిగా ట్రంప్ కొనియాడారు. 'ఐ లవ్ పాకిస్థాన్.. మోడీ >>2


# యుద్ధానికి సిద్ధంకండి

## ట్రంప్‌ను హెచ్చరించిన ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ

## ఇజ్రాయెల్‌పై దాడులు ముమ్మరం చేసిన ఇరాన్, 10 చోట్ల హైపర్‌సోనిక్ దాడులు

## అమెరికా జోక్యం చేసుకొంటే నష్టం మరింత తీవ్రం

## ఇరాన్ అంతు చూసేదాకా వదలబోమన్న నెతన్యాహు



ఇజ్రాయెల్ లోని హాఫియా ప్రాంతంలో ఇరాన్ మిసైల్ దాడి జరిపిన దృశ్యం

**టెహ్రాన్, జూన్ 18:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీకి బేషరతుగాలొంగిపోవాలని హెచ్చరికలు జారీచేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై ఖమేనీ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఉగ్రవాద జియోనిస్ట్ పాలనకు గట్టి సమాధానం చెప్తామని.. వారి పట్ల కనికరం చూపే ప్రసక్తే లేదని హెచ్చరించారు. బుధవారం తెల్లవారుజామున ఇరాన్ ఇజ్రాయెల్‌పై రెండు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించిన కొద్దిసేపటికే ఈ పోస్టు పెట్టడం గమనార్హం. ఇజ్రాయెల్‌తో కలిసి టెహ్రాన్ అణుకేంద్రాలపై దాడులు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు అమెరికా ఇంటెలిజెన్స్ అధికారి ఇప్పటికే ఉప్పందించారు. టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్ ప్రకారం.. మంటపోస్టులో పార్సీ భాషలో 'యుద్ధం ప్రారంభమైంది' అని ఖమేనీ పోస్టుచేశాడు. దానితోపాటు ఖైబర్ చారిత్రాత్మక యుద్ధాన్ని సూచిస్తూ కోటద్వారంలోకి కత్తితోప్రవేశించే వ్యక్తి చిత్రం కూడా ఉంది. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఆరోరోజుకూడా భీకరపోరు కొనసాగుతోంది.



ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేని

**రెచ్చిపోయిన ఇరాన్.. 10 చోట్ల హైపర్‌సోనిక్ దాడులు..**

ట్రంప్ కఠిన హెచ్చరికల తర్వాత ఇరాన్ ఇజ్రాయెల్‌లో 10 చోట్ల హైపర్ సోనిక్ క్షిపణులతో దాడులకుతెగబడింది. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి) తాజా దాడిని ఒక ప్రకటనలో ధ్రువీకరించడంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. బుధవారం తెల్లవారుజామున ఇజ్రాయెల్‌లోని 10 లక్ష్యాలపై ఫతాహ్-1 హైపర్‌సోనిక్ బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించినట్లు ఐఆర్‌జిసి ధ్రువీకరించింది. 'ఆపరేషన్ హానెస్ట్ ప్రామిస్ 3'లో 11వ దశ కొనసాగుతోందని ప్రభుత్వ టివి చానల్ ద్వారా వెల్లడించింది. ఆక్రమిత భూభాగాల గగనతలంపై పూర్తి నియంత్రణ సాధించామని ప్రకటించుకుంది. యుద్ధం మొదలైందని ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ ప్రకటన తర్వాత టెహ్రాన్ ఈ దాడులు నిర్వహించింది. కాగా ఇజ్రాయెల్ ప్రతీకార దాడులకు ప్రణాళికలు రచిస్తోంది. ఇరాన్ మీడియా ప్రకారం.. ఇజ్రాయెల్ టెహ్రాన్ సమీపంలోని ఖోజిర్ >>2

# విజయవాడకు చెవిరెడ్డి

**విజయవాడ,జూన్18,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిమద్యం కుంభకోణం కేసులో అరెస్ట్ అయిన వైఎస్సార్సీ నేత చెవిరెడి భాస్కరరెడ్డిని సిట్ అధికారులు విజయవాడకు తీసుకొచ్చారు. బెంగుళూరులో మంగళవారం ఆయన్ను అరెస్ట్ చేసారు. విజయవాడ సిట్ కార్యాలయంలో విచారణ అనంతరం ఎసిబి కోర్టులో హాజరు పర్చనున్నారు. చెవిరెడ్డితో పాటు అరెస్ట్ అయిన సన్నిహితుడు వెంకటేష్‌నాయుడిని కూడ నగరానికి తీసుకువచ్చారు. వైఎస్సార్సీ హయాంలో జరిగిన రూ.వేల కోట్ల మద్యం కుంభకోణం కేసుపై సిట్ అధికారులు విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. డిస్టిలరీలు, మద్యం సరఫరా కంపెనీల నుండి కొల్లగొట్టిన సొత్తులో కొంత మొత్తాన్ని >>2

# 17 మంది ఖైదీల విడుదలకు ఆదేశం

**విజయవాడ.జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా పలు జైళ్లలో యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తోన్న 17 మంది సత్ప్రవర్తన కల్గిన ఖైదీలను విడుదల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం జైళ్లశాఖ ఎంపిక చేసిన 17 మంది సత్ప్రవర్తన కల్గిన ఖైదీల జాబితా రూపొందించింది. దాన్ని హోంశాఖ పరిశీలన అనంతరం మంత్రి వర్గం ఆమోదం తెలి >>2

# మరో భారీ ఎన్‌కౌంటర్

## మావోయిస్టు అగ్రనేతలు రవి, అరుణ, అంజు హతం



మృతిచెందిన గాజర్ల రవి (ఫైల్)

## బంద్ నేపథ్యంలో అలజడి

**చర్ల ,జూన్ 18, ప్రభాతవార్త:** ఆపరేషన్ కగార్‌ని తక్షణమే నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని దేశవ్యాప్తంగా ఒక వైపు నిరసనలు వెల్లువెత్తుతున్న క్రమంలో మరో వైపు ఎన్ కౌంటర్లను నిరసిస్తూ మావోయిస్టులు ఈ నెల 20న ఆంధ్ర తెలంగాణ ఉమ్మడి రాష్ట్రాల బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో మావోయిస్టులకు మరో బిగ్‌షాక్ తగిలింది. ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గ పరిధిలోని మారేడుమిల్లి మండలంలోని కింటుకూరు అటవి ప్రాంతంలో బుధవారం జరిగిన ఎన్ కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత కేంద్ర కమిటీ సభ్యుడు ఆంధ్ర ఒరిస్సా బోర్డర్ కమిటీ సభ్యుడు గాజర్ల రవి ఆలియాస్ గణేష్ ఉదయ్ (బిరుసు) స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు (ఏఓబి) సభ్యురాలు కేంద్రకమిటీ కమిటి సభ్యుడు చలపతి భార్య వెంకట లక్ష్మీ ౣ చైతన్య ఆలియాస్ అరుణ(రూపే)తో పాటు మరో దళ సభ్యురాలు అంజులు మృతిచెందారు. మారేడుమిల్లి అటవిప్రాంతంలోని కొండ మెదలు చింతకూరు కొయ్యలగూడెం అటవి ప్రాంతంలో మావోయిస్టులు సంచరి స్తున్నారన్న సమాచారంతో రంపచోడవరం పోలీసులు గ్రేహాండ్స్ బలగాలు సంయుక్తంగా కూబింగ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో జరిగిన ఎన్ కౌంటర్‌లో ఇద్దరు అగ్రనేతలతోపాటు మరో దళ సభ్యురాలు మృతిచెందారు. ఎన్ కౌంటర్ ఘటన ప్రాంతంలో మూడు ఎకె47 రైఫిల్స్ తోపాటు మందుగుండు సామాగ్రి స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది.. మృతదేహాలను రంపచోడవరం వైద్యశాలకు తరలించనున్నారు..

**గాజర్ల రవి..శాంతి చర్చల్లో కీలక నేత**

గాజర్ల రవి ఆలియాస్ గణేష్ స్వస్థలం భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం వెలిశాల గ్రామం ఆయనపై 25 లక్షల రూపాయల రివార్డు ఉంది. నాలుగు దశాబ్దాలుగా మావోయిస్టు ఉద్యమంలో ఉండి అంచెలంచెలుగా >>2

# రాష్ట్రంలో ఉన్నది రెడ్‌బుక్ రాజ్యాంగమే



బుధవారం మీడియాతో మాట్లాడుతున్న మాజీ సిఎం జగన్

## నాగమల్లేశ్వరరావు కుటుంబానికి ఏం సమాధానం చెబుతారు?

## సిఎం చంద్రబాబుకు జగన్ ప్రశ్న

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, జూన్ 18:** రాష్ట్రంలో రోజురోజుకీ దారుణమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయని, మాజీ సిఎం వైఎస్ జగన్ ఆరోపించారు. ఈమేరకు నాగమల్లేశ్వరరావు కుటుంబా నికి జరిగిన అన్యాయమే తార్కాణం అని అన్నారు. బుధవారం పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల గ్రామంలో జగన్ పర్యటించారు. పోలీసుల వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు ఘటనను ప్రస్తావించారు. తొలుత, నాగమల్లేశ్వరరావు విగ్రహాన్ని ఆవిష్కరించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోఅభివృద్ధి, సంక్షేమం ఏదీ లేదన్నారు. కేవలం రెడ్‌బుక్ రాజ్యాంగం మాత్రమే నడుస్తోందని అన్నారు. ఇందుకు నిదర్శనమే అనటానికి ఆంక్షలుమచ్చుతునక అని >>2

# అమరావతిలో మరో రెండు కీలక ప్రాజెక్టులు

## కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు ఉమ్మడి సెక్రటేరియట్


## రూ.2787 కోట్లతో నిర్మించేందుకు కేంద్రం ఆమోదం

**విజయవాడ,జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి రాజధాని అమరావతిలో రెండు కీలకమైన ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వివిధ కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల కోసం ఉమ్మడి కేంద్ర సచివాలయం, అక్కడ పనిచేసే ఉద్యోగులకు గృహసముదాయం నిర్మించాలని నిర్ణయించింది. ఈ రెండు ప్రాజెక్టులను రూ.2,787 కోట్లతో చేపట్టనుంది. ఈ విషయాన్ని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ 'ఎక్స్'వేదికగా వెల్లడించారు. వీటిలో ఉమ్మడి కేంద్ర సచివాలయా నికి ( కామన్ సెంట్రల్ సెక్రటేరియట్)కి రూ.1,458 కోట్లు, ఉద్యోగుల నివాస >>2

# జగన్ పర్యటనలో అపశ్రుతి

## కాన్వాయ్‌లో అనుమతికి మించి వాహనాలు 2లో

## వాహనం ఢీకొని ఒకరి మృతి



బుధవారం న్యూఢిల్లీలో భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌తో భేటీ అయిన మంత్రి లోకేష్



బుధవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ అయిన దృశ్యం

# కేంద్రం నుంచి పూర్తి సాయం

>> రించారు. ఈనెల 21న విశాఖలో ప్రధాని మోడీ హాజరయ్యే యోగాంధ్ర కార్యక్రమానికి విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రాజెక్టుల పురోగతిని వివరిస్తూ కొత్తప్రాజెక్టులకు కేంద్రం సహకారం అందించాలని కోరారు. యువగళం పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని అమిత్ షాకు అందజేశారు. సుదీర్ఘ పాదయాత్రతో ప్రజల్లో చైతన్యాన్ని నింపిన లోకేష్‌ను అమిత్ షా ప్రత్యేకంగా అభినందించారు. చంద్రబాబు గారి సుదీర్ఘ పాలన అనుభవం ఎపిని అభివృద్ధి బాటలో నడిపిస్తుంది, ఎపిలో డబుల్ ఇంజన్ సర్కారుకు కేంద్ర సహకారం కొనసాగుతుందని అమిత్ షా భరోసా ఇచ్చారు.

**ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ తో మంత్రి లోకేష్ భేటీ!**

భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్‌తో మంత్రి నారా లోకేష్ ఢిల్లీలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏడాదిపాలనలో సాధించిన విజయాలు, అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. మరింత వేగవంతమైన అభివృద్ధికి మీ వంతు సహాయ, సహకారాలను అందించాలని కోరారు. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో క్వాంటమ్ వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దీనికి ఉపరాష్ట్రపతి ధన్కడ్ స్పందిస్తూ అధునాతన టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎప్పుడూ ముందుంటారని అన్నారు. రాజధాని అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై ధన్కడ్ వాకబుచేయగా, రూ.64వేల కోట్ల వ్యయంతో పనులు ప్రారంభించామని, పనులు వేగంగా పూర్తిచేస్తామని లోకేష్ చెప్పారు. ఈనెల 21వతేదీన ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో ప్రధాని నరేంద్రమోడీ హాజరయ్యే యోగాంధ్ర కార్యక్రమంతో చరిత్ర సృష్టించబోతోందని చెప్పారు. ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశానికి గత 40ఏళ్లలో ఎప్పుడూ గెలవని మంగళగిరిని తాను ఎంచుకున్నానని లోకేష్ చెప్పగా, తాను కూడా తొలిసారి పరిచయం లేని నియోజకవర్గాన్నే ఎంచుకొని పోరాడానని ధన్కడ్ అన్నారు. ఈ సందర్భంగా 226 రోజులపాటు 3,132 కి.మీ.ల మేర తాను చేసిన పాదయాత్రలో ఎదురైన అనుభవాలను కళ్లకుకడుతూ రూపొందించిన యువగళం పుస్తకాన్ని ఉపరాష్ట్రపతికి అందజేశారు. పాదయాత్ర ద్వారా ఎపి ప్రజల్లో చైతన్యాన్ని నింపిన లోకేష్‌ను ఉపరాష్ట్రపతి ధన్కడ్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు లావు కృష్ణదేవరాయలు, కేశినేని చిన్ని, పెమ్మసాని చంద్రశేఖర్, బస్తిపాటి నాగరాజు, మాగుంట శ్రీనివాసుల రెడ్డి, సానా సతీష్, శబరి పాల్గొన్నారు.

**కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌తో లోకేష్ భేటీ**

పండ్లతోటల అభివృద్ధికి అన్నివిధాల అనుకూలమైన వాతావరణం కలిగిన రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు సహకారం అందించాలని కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి చిరాగ్ పాశ్వాన్‌కు మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తిచేశారు. కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్‌తో మంత్రి లోకేష్ న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... రాయలసీమలో రైతులు మామిడి, అరటి, టమోటా, బత్తాయి, దానిమ్మ, డేట్స్ వంటి పండ్లతోటలను పెద్దఎత్తున సాగు చేస్తున్నారు. అయితే పంట చేతికొచ్చే సమయంలో గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా వారి కష్టాలను ప్రత్యక్షంగా చూశాను. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు ద్వారా అక్కడి రైతులకు మెరుగైన రేట్లు లభించి ఆదాయం పెరిగే అవకాశం ఉంది. రాయలసీమలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులకు సహకరించాలకు లోకేష్ కోరారు. దీనికి కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ స్పందిస్తూ... ఎపిలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ అభివృద్ధికి పూర్తిస్థాయి సహకారం అందిస్తాం. తిరుపతి ట్రిపుల్ ఐటిలో ఫుడ్ ప్రాసెసింగ్ ఇంక్యుబేషన్ సెంటర్ ప్రారంభోత్సవానికి నేను ఎపికి వస్తున్నాను.

జులై 11, 12 తేదీల్లో రాయలసీమ పర్యటనకు వస్తున్నా. మీరు కూడా వస్తే క్షేత్ర స్థాయిలో పర్యటించి ఫుడ్‌ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుకు గల అవకాశాలపై అధ్యయనం చేద్దాం. అన్నదాతలకు మేలు చేసేందుకు మోడీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందని చెప్పారు. యువగళం పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని లోకేష్... చిరాగ్ పాశ్వాన్ కు అందించారు.

# లాభసాటిగా కొనుగోళ్లు

>> ప్రతీ రోజూ 80 నుంచి 100 మెట్రిక్ టన్నుల మేర కొనుగోలు చేస్తున్నట్టు తెలిపారు. జూలై మొదటి వారానికి మిగిలిన ఉత్పత్తిని కూడా కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా పండ్లకు సంబంధించిన ప్రాసెసింగ్ యూనిట్లను మరిన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. అంతర్జాతీయ మార్కెట్‌కు అవసరమైనట్టుగా ఎగుమతులు పెంచేందుకు అత్యుత్తమ గ్రేడింగ్ విధానాలను అమలు చేయాల్సిందిగా సిఎం సూచించారు. 365 రోజులు సాగుభూములు పచ్చగా ఉండేలా చూడాలని... ఇందుకోసం 3 పంటల విధానం తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. వచ్చే ఏడాది వేసవిలో ఉత్తర కోస్తా, గోదావరి, కృష్ణా డెల్టా ప్రాంతాల్లోని 5 లక్షల ఎకరాల్లో వేసవి పంటలు వేయాలని చెప్పారు. అనంతపురం వంటి జిల్లాల్లో 365 రోజుల్లో కేవలం 4 నెలలే పంటలు సాగు చేసి, 8 నెలల పాటు భూములు ఖాళీగా వదిలేస్తున్నారని...దీనివల్ల భూసారం దెబ్బతింటోందని, అలాకాకుండా మిగిలిన 8 నెలలు కూడా ఏదో ఒక పంట సాగు చేసే పరిస్థితులు కల్పించాలని చెప్పారు. వచ్చే వేసవిలో జలవనరుల లభ్యత ఉన్న 141 మండలాల్లోనూ పంటల సాగు జరిగేలా రైతుల్ని సన్నద్ధం చేయాలన్నారు. ఇందులో 19 మండలాలు రిజర్వాయర్లు, 57 మండలాలు చెరువులు, 65 మండలాలు భూగర్భ జలాలపై ఆధారపడి ఉన్నాయని... వీటిని వినియోగించుకుని దిగుబడులు సాధించాలన్నారు. అలాగే వరిలో అధిక డిమాండ్ ఉన్న సన్నరకాలను పండిచేలా రైతులను ప్రోత్సహించాలని చెప్పారు.

# మరో భారీ ఎన్‌కౌంటర్

>> ఎదిగి కేంద్రకమిటీ సభ్యుడిగా ఎఒబి కమిటి సభ్యుడిగా పనిచేస్తున్నారు. వైస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత 2004 అక్టోబర్ నెలలో జరిగిన శాంతిచర్చల్లో రవి కీలకపాత్ర పోషించారు. గణేష్ సోదరులు అశోక్ సారయ్యలు మావోయిస్టు ఉద్యమంలో పనిచేసారు. సారయ్య గతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందగా అశోక్ పోలీసులకు లొంగిపోయాడు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక సభ్యుడుగా పనిచేస్తున్నట్లు తెలిసింది. గాజర్ల రవి ఆలియాస్ గణేష్ మృతిచెందడం మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలినట్లు అయ్యింది..

**ముగిసిన అరుణ శకం..**

మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు రామచంద్రారెడ్డి ఆలియాస్ చలపతి భార్య అరుణ. ఈమెది విశాఖ జిల్లా పెందుర్తి మండలం కరకవాణిపాలెం గ్రామానికి చెందినది. నాలుగు దశాబ్దాల ఉద్యమంలో అనేక ఎన్‌కౌంటర్లలో పాల్గొన్నది. తిరుపతి అలిపిరి ఘాట్ రోడ్డులో అప్పటి ఇప్పటి ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై జరిగిన దాడి ఘటనలో విశాఖ జిల్లా మాజీ ఎంఎల్ ఏ కొలారి సర్వేశ్వరరావు పాటు అనేక ఎన్‌కౌంటర్లలో ఈమె ప్రమేయం ఉన్నట్లు చెబుతారు. మావోయిస్టు స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలి ఎఒబి కమిటీ మెంబర్ ప్రస్తుతం పనిచేస్తుంది. అరుణ భర్త మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు ఒరిస్సా రాష్ట్ర కార్యదర్శి రామచంద్రారెడ్డి ఆలియాస్ చలపతి జనవరి 20న చత్తీస్‌గఢ్ దండకారణ్యంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందాడు. భర్త మృతిచెందిన ఐదునెలలకే అరుణ మారేడుమిల్లి అటవీప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్ మృతిచెందడం గమనార్హం..

# ఐ లవ్ పాకిస్థాన్

>> అద్భుతమైన వ్యక్తి. మంగళవారం రాత్రి ఆయనతో మాట్లాడాను. మేం భారత్‌తో వాణిజ్య ఒప్పందం చేసుకోబోతున్నాం. పాకిస్థాన్-భారత్‌ల మధ్య యుద్ధాన్ని ఆపింది నేనే. పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్ చాలా ప్రభావవంతమైన వ్యక్తి. పాకిస్థాన్ వైపు నుంచి మునీర్, భారత్ తరఫున మోడీ తదితరులు యుద్ధానికి తెరదించేందుకు చొరవ చూపారు. రెండు ప్రధాన అణ్వస్త్ర దేశాల మధ్య యుద్ధాన్ని ఆపాను' అని మీడియాతో ట్రంప్ పేర్కొన్నారు.

భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలను తానే ఆపానంటూ ట్రంప్ పదేపదే చెబుతున్న విషయం తెలిసిందే. ట్రంప్ ప్రకటనపై స్పష్టతనివ్వాలని అటు ప్రతిపక్షాలు కూడా డిమాండ్ చేశాయి. ఈ క్రమంలోనే ప్రధాని మోడీ తొలిసారిగా దీనిపై స్పందించారు. ఇరు దేశాల మధ్య ఒప్పందం విషయంలో అమెరికా ప్రమేయం లేదని తేల్చి చెప్పారు. ఈ విషయాన్ని అగ్రరాజ్య అధ్యక్షుడికి ప్రధాని మోడీ స్పష్టంగా చెప్పినట్లు విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడించారు.

## మాజీ మంత్రి కాకాణిని వెంటాడుతున్న కోర్టు కేసులు

**నెల్లూరు క్రైమ్, జూన్ 18, ప్రభాతవార్త :** మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని కోర్టు కేసులు వెంటాడుతూనే ఉన్నాయి. బెయిల్‌కోసం ప్రయత్నిస్తున్నప్పటికీ ఊరట మాత్రం లభించడంలేదు. తాజాగా బుధవారం ఎంపి మాగుంట శ్రీనివాసుల రెడ్డి సంతకం ఫోర్జరీ చేసి గ్రావెల్ మట్టిని తరలించిన కేసులో 14 రోజులు రిమాండ్ విధిస్తూ జిల్లా రెండవ అదనపు మేజిస్ట్రేట్ న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. సర్వేపల్లి రిజర్వాయర్‌లో అక్రమ గ్రావెల్ తరలింపులో కాకాణి ఏ 2గా ఉన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి జూలై 2వ తేది వరకు రిమాండ్ విధిస్తూ ఆదేశించారు. అనంతరం కాకాణిని పోలీసులు నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు. అంతక్రితం ఎస్సీ, ఎస్టీ కేసులో కాకాణి బెయిల్ ఫిటిషన్ విచారణను ఈనెల 20కి ఎస్సీ,ఎస్టీ న్యాయస్థానం వాయిదా వేసింది.

## దౌత్యవేత్తల పునర్నియామకానికి భారత్-కెనడా అంగీకారం

**టొరాంటో, జూన్ 18:** నిజ్జర్ హత్యతో దెబ్బతిన్న భారత్-కెనడా మధ్య సంబంధాలు మళ్లీ బలపడుతున్నాయి. గత రెండేళ్లుగా ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు ఇటీవలే కెనడా ఎన్నికల్లో అధికార మార్పు జరగడం.. తాజాగా ప్రధాని మోడీ కెనడా పర్యటనతో మొత్తం మారిపోయింది. ట్రూడో పాలనలో తెగిపోయిన సంబంధాలు ఇప్పుడు మళ్లీ బలపడుతున్నాయి. రెండు దేశాల మధ్య పూర్తి దౌత్య సేవలను తిరిగి ప్రారంభించడానికి ఇరు దేశాలు తాజాగా అంగీకారానికి వచ్చాయి. కెనడాలో జరుగుతున్న జి-7 శిఖరాగ్ర సదస్సుకు హాజరయ్యేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ వెళ్లిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆ దేశ ప్రధాని మార్క్ కార్నీతో మోడీ సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య సంబంధాల బలోపేతానికి సంబంధించిన కీలక అంశాలపై ఇరువురూ చర్చించారు.

# చెవిరెడ్డి

>> గత ఎన్నికల్లో వైకాపా అభ్యర్థులకు చేరవేసినట్లు దర్యాప్తులో సిట్ గుర్తించింది. ఈ వ్యవహారంలో కర్త, కర్మ, క్రియగా చెవిరెడ్డి భాస్కరరెడ్డి వ్యవహరించారు. ఈ ముడుపుల సొమ్మును కలెక్షన్ పాయింట్లకు చేరవేయడంలో ఆయన బాల్యమిత్రుడు, సన్నిహితుడు వెంకటేష్ నాయుడు కీలకపాత్ర పోషించినట్లు తేల్చింది. వీరిద్దరూ బెంగుళూరు నుండి శ్రీలంకకు పారిపోతుండగా విమానాశ్రయంలో ఇమిగ్రేషన్ అధికారులు మంగళవారం ఉదయం అడ్డుకున్నారు. చెవిరెడ్డి, వెంకటేష్ నాయుడుపై లుకౌట్ సర్క్యులర్‌లు ఉండటంతో వారిద్దరినీ అక్కడే నిర్బంధించి ఆ సమాచారాన్ని సిట్ అధికారులకు తెలిపారు. సిట్ బృందాలు బెంగుళూరు వెళ్ళి మగంగశారి రిత్రి వారిద్దరినీ అరెస్ట్ చేశారు. వీరి అరెస్ట్‌తో మద్యం కుంభకోణంలో అరెస్ట్ అయిన నిందితుల సంఖ్య తొమ్మిదికి చేరింది

# విడుదలకు ఆదేశం

>> పింది. 2025 ఫిబ్రవరి 1 వరకు నిర్ణీత కాలంలో శిక్ష అనుభవిస్తోన్న ఖైదీలను విడుదల చేయాలని నిర్ణయించారు. జీవిత ఖైదీల మిగిలిన శిక్షను షరతులకు లోబడి రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ఆదేశాల్లో తెలిపింది. ఖైదీల ముందస్తు విడుదలకు రూ. 50 వేల వ్యక్తిగత బాండ్ సమర్పించాలని షరతు విధించింది. విడుదలైన తర్వాత ఖైదీలు శిక్ష పూర్తయ్యే వరకు పోలీస్ స్టేషన్ ముందు హాజరు కావాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. 3 నెలలకు ఒకసారి ప్రొబేషన్ అధికారి ముందు హాజరుకావాలని నిర్దేశించింది. విడుదలైన ఖైదీలు ఏదేని క్రిమినల్ నేరానికి పాల్పడితే తిరిగి అరెస్టు చేయాలని ఆదేశాల్లో ప్రభుత్వం తెలిపింది.

# పోలవరం లెఫ్ట్ కెనాల్ పనులు 30కి పూర్తి: మంత్రి నిమ్మల

**విజయవాడ,జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా నీటి విడుదలకు సంబంధించి పనులను జూన్ 30 నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయంతీసుకోవడం జరిగిందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఇందుకు అనుగుణంగానే క్షేత్రస్థాయిలో ఇరిగేషన్ అధికారుల పనితీరు ఉండాలని స్పష్టం చేశారు. ఇందుకోసం ఇప్పటికే ప్రభుత్వ ఇరిగేషన్ ప్రాజెక్టులు సలహాదారు ఎమ్. వెంకటేశ్వర రావు, ఇఎన్‌సి నరసింహా మూర్తితో కలిసి లెఫ్ట్ మెయిన్ కెనాల్ పనుల పురోగతిపై మంత్రి సమీక్షించడం జరిగిందని తెలిపారు. మీడియాతో మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ ద్వారా జూన్ 30 కి నాటికి నీరు అందించాలని ఉద్దేశ్యంతో అందుకు అనుగుణంగా షెడ్యూల్ నిర్ణయించడం జరిగిందన్నారు. ఎనిమిది ప్యాకేజీలతో కూడిన పనులను వేగవంతం చేసే క్రమంలో ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. ఆయా ప్యాజీలకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పనుల పురోగతి పై ప్యాకేజీ కింద వివిధ సూపరింటెండెంట్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ అధికారుల ద్వారా చేపట్టిన పనులు పురోగతి, ప్రస్తుత యదార్ధ స్థితి పై సమీక్షించినట్లు వివరించారు.. నిర్దేశించిన లక్ష్యాలను సాధించడం లో వెనుకబడిన ఇంజనీరింగ్ అధికారుల నుంచి వివరణ కోరాలని ఆదేశించామన్నారు. ఇప్పటికే ఆమేరకు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలియచేయగా, ఏ విధమైన వివరణ కోరడం జరిగింది వాటిని అందచెయ్యాలన్నారు. ఆయా ప్యాకేజీ కింద పనులు చేపట్టడం లో నిర్లక్ష్య వైఖరి ఉంటే, రొటీన్ పద్ధతిలో వివరణ కోరడం సముచితం కాదని తెలిపారు. ప్రాజెక్ట్ పనులు పూర్తి చెయ్యడం కోసం 20 రోజుల సమయం ఉందని, ఈ 20 రోజులు అత్యంత కీలకం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులు పూర్తి చేసి, నీరు విడుదల చేయాలని లక్ష్యం తో ఉందని, మీరు దృష్టి పెట్టి, సంకల్పంతో ముందుకు అడుగులు వేస్తే ఫలితాలు వాటంతట అవే వస్తాయని మంత్రి తెలిపారు. నిధులు మంజూరు విషయంలో ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. వచ్చే వారంలో ముఖ్యమంత్రి కార్యాలయంలో పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ పనుల పురోగతి పై ఏజెన్సీస్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రాజెక్టు పనులను నిర్దేశించుకున్న లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేసేందుకు అదనపు మిషనరీ, సిబ్బందిని ఏర్పాటు చేసుకొని వేగవంతం చేయాలని రాష్ట్ర జలవనుర్ల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ఆదేశించారుపోలవరం ఎడమ కాలువ, హంద్రీనీవా, వెలిగొండ ప్రాజెక్ట్ పనుల పురోగతిపై అప్డేట్: సమాచారం ఉండాలన్నారు. ప్రాజెక్టు పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడొద్దని, లక్ష్యానికి అనుగుణంగా పనులు పూర్తిచేసేలా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశాలు ఇచ్చారు. వెలిగొండ ప్రాజెక్ట్ హెడ్ రెగ్యులేటర్, టన్నెల్స్, ఫీడర్ కెనాల్, పునరావాస కాలనీల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని మంత్రి తెలిపారు.

## 'కబుర్ల దేవత'కు కేంద్ర బాలసాహిత్య పురస్కారం

### సాహిత్య యువ పురస్కారానికి మైరావణ నవల ఎంపిక

**న్యూఢిల్లీ, జూన్ 18:** బాల సాహిత్య, యువ పురస్కారాలను కేంద్ర సాహిత్య అకాడమీ ప్రకటించింది. 24 భాషల్లో ఉత్తమ రచనలను ప్రతిష్ఠాత్మక అవార్డులకు ఎంపిక చేసింది. తెలుగు భాషకు సంబంధించి గంగిశెట్టి శివ కుమార్ రచించిన 'కబుర్ల దేవత' పుస్తకానికి కేంద్ర బాల సాహిత్య పురస్కారం లభించింది. సాహిత్య యువ పురస్కారానికి ప్రసాద్ సూరి రచించిన మైరావణ నవలఎంపికైంది. భారతీయ భాషల్లో సాహిత్య రంగంలో పలు పుస్తకాలను ఈ ప్రతిష్టాత్మక అవార్డులకు జ్యూరీ సభ్యులు సిఫారసు చేశారు. కేంద్ర సాహిత్య అకాడమీ అధ్యక్షుడు మాధవ్ కౌశిక్ నేతృత్వంలోని సాహిత్య అకాడమీ ఎగ్జిక్యూటివ్ బోర్డు అవార్డు గ్రహీల వివరాలు వెల్లడించింది. ఈ యేడాది డోగ్రీ భాషకు సంబంధించి యువ పురస్కారాన్ని ప్రకటించలేదు.

## వారం - వర్జ్యం

తేది : 19-06-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణ పక్షం
అష్టమి ఉ.11.52
ఉత్తరాభాద్ర రా.11.14
వర్జ్యం ఉ.10.28-11.57
దు.ఉ.9.58-10.50, 2) మ.3.13-4.05
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**వృషభం :** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. రుణాలు తీరి ఊరటచెందుతారు.

**మిథునం:** అనుకోని ఉద్యోగ, విద్యావకాశాలు లభిస్తాయి. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**కర్కాటకం :** ముఖ్యమైన కార్యక్రమాలు సజావుగా పూర్తిచేస్తారు. ఆర్థిక ఇబ్బందులనుండి బయటపడతారు.

**సింహం :** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. స్వల్ప ధనలాభం.

**కన్య :** ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి.

**తుల:** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. వస్తులాభం.

**వృశ్చికం:** ఆకస్మిక ప్రయాణాలు కలిసి వస్తాయి. ఆర్థిక పరిస్థితులు అనుకూలిస్తాయి.

**ధనుస్సు:** ప్రముఖుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. పట్టుదలతో ముందుకు సాగుతారు.

**మకరం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**కుంభం :** వివాదాలకు దూరంగా వుండండి. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**మీనం :** సన్నిహితులను కలిసి మంచి, చెడు పంచుకుంటారు. వృత్తి-వ్యాపారాలు లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అమరావతిలో మరో రెండు కీలక ప్రాజెక్టులు

>> సముదాయానికి (జనరల్ పూల్ రెసిడెన్షియల్ అకామిడేషన్)కి రూ.1,329 కోట్లు చెల్లించనుంది. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ చేసిన ఈ ప్రతిపాదనలకు ఆర్థిక శాఖ ఆమోదముద్ర వేసి, ఉత్తర్వులు జారీ చేసింది. ఈ రెండు ప్రాజెక్టులను కేంద్ర ప్రజాపనుల విభాగం(సిపిడబ్ల్యూడీ) చేపడుతుంది. ఉమ్మడి కేంద్ర సచివాలయ నిర్మాణం కోసం 2018లోనే అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం రాజధానిలో సిపిడబ్ల్యూడీకి 22.53 ఎకరాలు కేటాయించింది. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్(ఎజిసి) పరిధిలో 5.53 ఎకరాలు, దానికి వెలుపల 17 ఎకరాలు ఇచ్చింది. ఆ తర్వాత అధికారం లోకి వచ్చిన వైఎస్సార్సీ అమరావతిపై కక్షగట్టి ఎక్కడి పనులు అక్కడే నిలిపివేసింది. ఒక పక్క జగన్ ప్రభుత్వం మూడు రాజధానులంటూ మూడు ముక్కలాటకు దిగడంతో పాటు దాన్ని సవాల్ చేస్తూ కోర్టులో కేసులు నడుస్తుండటంతో అమరావతిలో నిర్మాణాలు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కూడ ముందుకు రాలేదు. 2024లో రాష్ట్రంలో కూటమి అధికారం లోకి వచ్చినప్పటి నుంచి తిరిగి ఆ రెండు ప్రాజెక్టుల్ని పట్టాలెక్కించేందుకు కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతూ వచ్చింది. రాజధానిలో భూ కేటాయింపుల సమీక్ష కోసం ఏర్పాటు చేసిన మంత్రి వర్గ ఉపసంఘం సైతం సిపిడబ్ల్యూడీకి 22.53 ఎకరాల కేటాయింపునకు మళ్లీ ఆమోదముద్ర వేసింది. ఇది వరకు కొన్ని కేంద్ర ప్రభుత్వ సంస్థలకు రాజధానిలో విడివిడిగా స్థలాలు కేటాయించగా, ఇప్పుడు వాటిని రద్దు చేసి, కేంద్ర ప్రభుత్వ విభాగాల కార్యాలయాలన్నింటినీ ఒకే ప్రాంగణం లోకి తెచ్చేలా ఉమ్మడి సెక్రటేరియట్ నిర్మాణం చేపట్టనున్నారు. దీనిపై ఈ ఏడాది మార్చిలో ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను కలిసి విన్నవించారు. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్ర మంత్రి పెమ్మసాని వీటి గురించి చర్చిస్తూ వచ్చారు. అన్ని ప్రక్రియలు పూర్తయి ఈ రెండు ప్రాజెక్టులకు అవసరమైన నిధులు సమకూర్చడానికి ఆర్థిక శాఖ మంగళవారం ఆమోదముద్ర వేసింది. దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులను మరోహర్‌లాల్ ఖట్టర్ పెమ్మసానికి అందచేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మనోహర్‌లాల్ ఖట్టర్‌లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# యుద్ధానికి సిద్ధంకండి

>> క్షిపణి ఉత్పత్తి కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకున్నట్లు సమాచారం. ఈ కేంద్రం ఇరాన్ బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమానికి అత్యంత అవసరమైంది. 2024లో కూడా ఇజ్రాయెల్ దీనిపై దాడి చేసింది.

**లొంగిపోయే ప్రసక్తే లేదు: ఖమేనీ**

తమపై దాడిచేసి ఇజ్రాయెల్ భారీ తప్పిదం చేసిందని, అందుకు శిక్ష తప్పదని ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేని పేర్కొన్నారు. ఇజ్రాయెల్ దాడుల వేళ విడియో సందేశం చేసిన ఆయన.. ఇరాన్ లొంగిపోదనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు. ట్రంప్ హెచ్చరికలను ఉద్దేశిస్తూ.. అటువంటి బెదిరింపులకు భయపడమనే విషయం ఇరాన్ చరిత్ర తెలిసిన వారికి అర్థమవుతుందన్నారు. అంతేకాదు అమెరికా సైన్యం జోక్యం చేసుకుంటే కోలుకోలేని నష్టం ఉంటుందన్న విషయం అమెరికన్లు తెలుసుకోవాలన్నారు. ఇజ్రాయెల్‌తో కొనసాగుతున్న పోరులో అమెరికా జోక్యం చేసుకుంటే అది పశ్చిమాసియాలో విస్తృత యుద్ధానికి దారితీస్తుందని ఇరాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి కూడా హెచ్చరించారు.

**ఇరాన్‌లో 1,100 లక్ష్యలను ధ్వంసం చేశాం : ఇజ్రాయెల్**

ఇరాన్ అణు ముప్పును తాము ఓ వ్యూహం ప్రకారం అణచివేస్తున్నామని ఇజ్రాయెల్ సాయుధ దళాలు తెలిపాయి. ఇప్పటికే తమ వాయుసేన ఆ దేశంలోని 1,100 లక్ష్యాలను ధ్వంసం చేసినట్లు ఐడిఎఫ్ ప్రతినిధి బ్రిగేడియర్ జనరల్ ఎఫీ డెఫ్రిన్ పేర్కొన్నారు. 'మేము ఓ పద్ధతి ప్రకారం ఇరాన్‌లోని అణు ముప్పును నాశనం చేస్తున్నాం. మేము చేసే దాడులు వారి నష్టాన్ని గణనీయంగా పెంచుతున్నాయి. ఫలితంగా వారి బాలిస్టిక్ క్షిపణులు, ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు దెబ్బతింటున్నాయి' అని పేర్కొన్నారు. దాడులకు సంబంధించిన విడియోలను కూడా ఇజ్రాయెల్ దళాలు షేర్ చేశాయి. ఇజ్రాయెల్ వాయుసేన విమానాలు గత శుక్రవారం నుంచి ఇరాన్‌పై దాడులు నిర్వహిస్తున్నాయి. పశ్చిమ ఇరాన్, టెహ్రాన్ గగనతలంపై తాము పూర్తిగా పట్టు సాధించినట్లు చెబుతున్నాయి. ఇప్పటి వరకు 70 ఇరాన్ ఎయిర్ డిఫెన్స్ బ్యాటరీలను ధ్వంసం చేసినట్లు చెబుతోంది. మరోవైపు ఐడిఎఫ్‌కు చెందిన ఓ భారీ డ్రోన్‌ను కూల్చేసినట్లు ఇరాన్ ప్రకటించింది. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ కూడా ధ్రువీకరించింది. ఇరాన్ సైనిక స్థావరాలు, చమురు క్షేత్రాలు, అణుశుద్ధి కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయెల్ భీకర దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ దాడులతో టెహ్రాన్‌లోని పలు కీలక ప్రాంతాలు తీవ్రంగా ధ్వంసమయ్యాయి. తాజాగా ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో ఇరాన్‌లో 585 మంది మృతి చెందినట్లు మానవహక్కుల సంఘాలు తెలిపాయి. దాదాపు 1,326 మంది గాయపడినట్లు పేర్కొన్నారు. మృతుల్లో 239 మంది టెహ్రాన్ పౌరులు, 126 మంది భద్రతా సిబ్బంది ఉన్నట్లు సమాచారం.

# జగన్ పర్యటనలో అపశ్రుతి

## కాన్వాయ్‌లో అనుమతికి మించి వాహనాలు

## వాహనం ఢీకొని ఒకరు మృతి

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, జూన్ 18:** పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో మాజీ సిఎం వైఎస్ జగన్ పర్యటన సందర్భంగా ఉదయం 9.30 గంటల ప్రాంతంలో 30 నుంచి 35 వాహనాలు కాన్వాయ్ వాహనాలతోపాటు తాడేపల్లి నుంచి బయలుదేరటం జరిగిందని, రెండు రూట్లలో ప్రజలున్నారని, అదే సమయంలో వివిధ ప్రాంతాల నుంచి కాన్వాయ్‌లోకి మరిన్ని వాహనాలు వచ్చాయని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. ఈ క్రమంలోనే ఏటుకూరు ఆంజనేయస్వామి విగ్రహం వద్ద జరిగిన సంఘటనలో వెంళాయపాలెం, నల్లపాడుకు చెందిన చెల్లి శ్రీనియానాయక్ అనే వ్యక్తి మృతిచెందటం జరిగిందని తెలిపారు. ఎపి 26సి 0001 వాహనం.. ఇది కాన్వాయ్ వాహనం కాదని తెలిపారు. ఇది కేవలం ప్రైవేటు వాహనం అని తెలిపారు. దానికి తగిలి కిందకు పడిపోవటం జరిగిందన్నారు. ఎవరూ పట్టించుకోవటం జరగలేదన్నారు. ఆ తర్వాత హైవే పెట్రోలింగ్ పోలీసులు ఎఎస్ఐ రాజశేఖర్ 108కి ఫోన్ చేయటం జరిగిందన్నారు. క్షతగాత్రుడిని అంబులెన్స్ ద్వారా గుంటూరు జిజిహెచ్‌కు తరలించటం జరిగిందని తెలిపారు. దీంతో మాజీ సిఎంజగన్ సత్తెనపల్లి పర్యటన కార్యక్రమానికి కాన్వాయ్ వాహనంతో పాటు మరో 3 వాహనాలను అనుమతించటం జరిగిందని తెలిపారు. అయితే మరో 25 నుంచి 30 వాహనాలు కలవటం, ప్రజాసమ్మోహం విపరీతంగా రావటం వలనే ఈ సంఘటన జరిగిందని తెలిపారు. ఈ సంఘటనపై వారు ఫిర్యాదు మేరకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# రాష్ట్రంలో ఉన్నది రెడ్‌బుక్ రాజ్యాంగమే

>> అన్నారు. నాగమల్లేశ్వరరావు రెంటపాళ్ల ఉపసర్పంచ్ అని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ రోజున టిడిపి, జనసేన నేతల తప్పుడు ఆరోపణలతో నాగమల్లేశ్వరరావును పిఎస్‌కు తీసుకెళ్లారని తెలిపారు. అక్కడ ఘోరంగా అవమనించారని తెలిపారు. టిడిపికి అనుకూల ఫలితాలు రావటంతో నాగమల్లేశ్వరరావు ఇంటిపై దాడి చేశారన్నారు. ఊరు విడిచిపోవాలని ఆయన్ని వేధించారని జగన్ తెలిపారు. లేకుంటే రౌడీ షీట్ తెరుస్తామని ఏకంగా సిఐ బెదిరించారని అన్నారు. జూన్ 5వ తేదీ రాత్రి పోలీసులు నాగమల్లేశ్వరరావును విడిచిపెట్టారని, ఆయన సరాసరి గుంటూరులోని తన సోదరుని ఇంటికి వెళ్లటం జరిగిందన్నారు. అక్కడ నుంచి తన తండ్రికి ఫోన్ చేసి పోలీసులు బెదిరించిన తీరును నాగమల్లేశ్వరావు వివరించారని అన్నారు. పోలీసుల తీరుతోనే నాగమల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకున్నారని, తన కొడుకుని కాపాడుకోవటానికి వెంకటేశ్వర్లు తీవ్రంగా యత్నించారని, అయినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇదిలా ఉండగా నాగమల్లేశ్వరరావు ఇంటిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోలేదన్నారు. ఇందుకు సిఎం చంద్రబాబు ఏం సమాధానం చెబుతారు? అంటూ జగన్ నిలదీశారు.

**కమ్మవారు మా పార్టీలో ఉంటే నీకేంటి అభ్యంతరం:**

రాష్ట్రంలో కొందరు పోలీసులు కుల ఉన్మాదంతో పనిచేస్తున్నారని మాజీ సిఎం జగన్ మండిపడ్డారు. కమ్మవారు కేవలం చంద్రబాబుకి ఊడిగం చేయటానికి పుట్టారా? అని జగన్ ప్రశ్నించారు. బుధవారం సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించి అనంతరం మీడియాతో మాట్లాడారు. స్థానిక డిఎస్పీ హనుమంతరావు కుల ఉన్మాది అని, కమ్మ పుట్టుక ఎందుకు పుట్టావంటూ లక్ష్మీనారాయణ అనే కార్యకర్తను ఆయన అవమానించారన్నారు. అది భరించలేక సెల్ఫీ వీడియో తీసి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడన్నారు. సిఎం, ఆయన కుమారుడు ఎలాంటి రాజకీయాలు చేస్తున్నారో ఆ వీడియోలో చెప్పారన్నారు. చంద్రబాబూ.. మీకు ఊడిగం చేయటానికి కమ్మవారు పుట్టారా? అని ప్రశ్నించారు.

# పన్ను వసూళ్లలో వేధింపులు వద్దు

## - వ్యవస్థలో లొసుగులు వాడుకుని రెవెన్యూకు గండి కొడితే కఠిన చర్యలు: సిఎం చంద్రబాబు

**విజయవాడ జూన్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వ్యాపారం చేసి పన్నులు ఎగవేద్దామని అనుకుంటే ఇక కుదరదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పన్నుల ఎగవేతకు దారులు మూసేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవస్థలో లొసుగులను వాడుకుని ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించేందుకు ప్రయత్నిస్తే కఠినంగా వ్యవహరిస్తామని తేల్చి చెప్పారు. సచివాలయంలో ఆదాయార్జన శాఖలపై నిర్వహించిన సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు రెవెన్యూ టార్గెట్లుకు సంబంధించి ముఖ్యమైన సూచనలు చేశారు. అదే సమయంలో పన్ను వసూళ్లలో వ్యాపారులు, పన్ను చెల్లింపుదారులను ఇబ్బందులకు గురి చేయొద్దని స్పష్టం చేశారు. పన్ను వసూళ్లకు సంబంధించి వారిలో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పన్ను చెల్లింపులకు సంబంధించి 2017 నుంచి ఉన్న సమాచారాన్ని విశ్లేషించాలని సీఎం సూచించారు. ఎగవేత దారులకు ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాల గురించి కూడా పునరాలోచన చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మరోవైపు ప్రభుత్వ శాఖలు చేసే పన్ను వసూళ్లకు సంబంధించి ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ కూడా చేస్తామని సీఎం చెప్పారు. ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తం కావటమే కూటమి ప్రభుత్వానికి ముఖ్య మన్నారు. మరోవైపు 20 2526 ఆర్థిక సంవత్సరానికి రూ.1.24 లక్షల కోట్ల మేర ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నట్టు అధి కారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఆదాయాన్ని పెంచుకోగలిగితే అభివృద్ధి, సంక్షేమాన్ని మరింత చేయగలుగు తామని సీఎం చంద్రబాబు చెప్పారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా జీఎస్టీ, సహా వాణిజ్య పన్నుల వసూళ్లకు సంబంధించి ఆయా జిల్లాల జాయింట్ కమిషనర్లతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్సు ద్వారా మాట్లాడారు. పన్ను వసూళ్లలో మెరుగైన ఫలితాలు సాధించటంపై చిత్తూరు, కర్నూలు, కాకినాడ, అనంతపురం, నెల్లూరు జిల్లాలకు చెందిన వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్లను సీఎం అభినందించారు. ప్రస్తుతం రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితుల్లో ఉందని గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పులను సరిచేస్తేనే సమస్యలు తొలగుతాయని ముఖ్యమంత్రి అన్నారు. ఈ ప్రక్రియ జరగకపోతే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి శాశ్వతంగా ఇబ్బందుల్లో పడుతుందని చెప్పారు. విశాఖ, విజయవాడ లాంటి నగరాల నుంచి రాష్ట్ర ఆదాయానికి తోడ్పడేలా రెవెన్యూ ఆర్జన పెరిగేలా చూడాలని చంద్రబాబు సూచించారు. గతేడాదితో పోలిస్తే రెవెన్యూ వసూళ్లు పెరిగాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖలో 2025 ఏప్రిల్ నెలలో రూ. 906.12 కోట్లు, మే నెలలో రూ.916 కోట్ల మేర వసూళ్లు అయ్యాయని అధికారులు వివరించారు. గతేడాది ఇదే సమయానికి ఏప్రిల్ నెలలో రూ. 663.29 కోట్లు, మే నెలలో రూ.583 కోట్ల మేర ఉన్నట్టు అధికారులు సీఎంకు తెలిపారు. రాష్ట్రంలో జీఎస్టీ ఆదాయం క్రమంగా పెరుగుతున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. జీఎస్టీ, వాణిజ్య పన్నుల రాబడి 5.71 శాతం మేర పెరిగాయని స్పష్టం చేశారు. జీఎస్టీ, వాణిజ్య పన్నులకు సంబంధించి ఈ ఆర్థిక సంవత్సరానికి రూ. 43,020 కోట్ల మేరకు వసూళ్ల లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. నూతన మద్యం విధానం ద్వారా వ్యవస్థను పటిష్టం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. నూతన మద్య విధానం అమలు అనంతరం రాష్ట్రానికి రూ.2,432 కోట్ల మేర ఆదాయం పెరగనున్నట్టు సీఎంకు అధికారులు వివ రించారు. గనుల శాఖలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపగ్రహ సమాచారాన్ని అనుసంధానం చేయాలన్నారు.


ఆదాయార్జన శాఖల సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

# న్యాయసేవలో ప్రతిభావంతుడు కృపాసాగర్

## జస్టిస్‌సాగర్ పదవీ విరమణ సందర్భంగా కొనియాడిన సిజె ధీరజ్‌సింగ్ ఠాకూర్


హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జస్టిస్ డా. వి.ఆర్.కె.కృపాసాగర్ పదవి విరమణ ప్రసంగిస్తున్న చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్

**విజయవాడ, జూన్ 18,ప్రభాతవార్తప్రతినిధి:** మంచి ఓపిక, సహనం ఉన్న న్యాయమూర్తిగా జస్టిస్ డా.వి.ఆర్.కె.కృపాసాగర్ పేరుతెచ్చు కున్నారని రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ అభినందించారు. కేసుల వాదన విషయంలో ఇరు పార్టీలకు తమ వాదనను స్వేచ్ఛగా విని పించుకునే అవకాశాన్ని కల్పించి న్యాయమైన, సంతృప్తికరమైన నిర్ణయాన్ని తీసుకోవడంలో వీరికి వీరే సాటన్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తిగా సేవలు అందజేస్తున్న జస్టిస్ డా.వి.ఆర్.కె. కృపాసాగర్ పదవీ విరమణ సందర్భంగా బుధవారం హైకోర్టు మొదటి కోర్టు హాల్లో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ వీడ్కోలు కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ న్యాయమూర్తి జస్టిస్ డా.వి.ఆర్.కె.కృపాసాగర్ సేవలను కొనియాడారు. 1994 లో మునిసిఫ్ మెజిస్ట్రేట్ గా న్యాయ వ్యవస్థలో ప్రస్తానాన్ని ప్రారంభించి న్యాయ సేవలు అందించడంలో మంచి ప్రతిభ కనబరుస్తూ స్వయం కృషితో అంచలంచలుగా ఎదుగుతూ 2022 ఆగస్టు 4 న హైకోర్టు జడ్జి గా నియమించబడ్డారని అభినందించారు. వీరు వ్రాసిన పలు ఆర్టికల్స్ పలు లా జర్నల్స్ లో ప్రచురితమై యువ న్యాయవాదులకు మార్గదర్శకంగా నిలిచాయ న్నారు. ఏ.పి. జ్యూడిషియల్ అకాడమీ బోర్డు గవర్నరుగానే కాకుండా పలు కమిటిల్లో వీరు సభ్యులుగా ఉంటూ న్యాయ వ్యవస్థకు ఉత్తమమైన సేవలు అందజేయడం వీరి ప్రతిభకు నిదర్శనమన్నారు. పరిపాలనా పరంగానే కాకుండా న్యాయవ్యవస్థ పరంగా ప్రముఖ సేవలు వీరు అందజే శారన్నారు. హైకోర్టు జడ్జిగా మూడేళ్ల పాటు సేవలు అందజేసిన వీరు విభిన్న అంశాలను పర్యవేక్షిస్తూ అంకిత భావంతో విధులనల నిర్వహిస్తూ పలు కేసులను కూడా పెద్ద ఎత్తున పరిష్కరించి న్యాయ పరమైన అంశాల, చట్టాలపై వీరికి ఉన్న సమగ్ర అవగాహనను, పట్టును నిరూపిం చుకున్నారని ప్రశంసించారు. పదవీ విరమణ చేస్తున్న న్యాయమూర్తి డా.వి.ఆర్.కె. కృపాసాగర్ మాట్లాడుతూ న్యాయ అంశాలపై మంచి పట్టుతో అంకిత భావంతో విధులు నిర్వహించే తోటి న్యాయమూర్తులు తనకు మంచి ప్రేరణగా నిలిచారని, వారి స్ఫూర్తి, ప్రేరణతోనే న్యాయ మూర్తిగా తన విధులను విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. సామాజిక విలువలు, ఆశ యాలు, న్యాయ పరమైన అంశాలను పరిరక్షించే భాద్యత న్యాయమూర్తిపై ఉందన్నారు.

# బాధితురాలు శిరీషకు రూ.5 లక్షల చెక్కు అందించిన నాయకులు

## - కుప్పంలో యాభై సెంట్ల భూమి కేటాయింపు .. పిల్లల చదువుకు చర్యలు!


శిరీషకు 5లక్షల చెక్కు అందజేస్తున్న కడ పి.డి. తదితరులు

**కుప్పం, జూన్ 18 ప్రభాతవార్త** చిత్తూరు జిల్లా కుప్పం మున్సిపల్ పరిధి నారాయణపురంలో చోటు చేసుకున్న ఘటనలో బాధితురాలు శిరీషకు సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు బుధవారం కుప్పం కడ కార్యాలయంలో ఐదు లక్షల రూపాయల చెక్కును కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, కడ సభ్యులు డా॥ బిఆర్ సురేష్‌బాబు, రాజ్‌కుమార్, మండల టిడిపి అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ తదితరులు అందజేశారు. ఈసందర్భంగా జరిగిన సంఘటనపై శిరీషతో వారు మాట్లాడారు. నిందితులపై కఠిన చర్యలకు సిఎం చంద్రబాబునాయుడు ఆదేశిం చారన్నారు. కుప్పం మున్సిపాలిటీలో శిరీష కుటుంబానికి యాభై సెంట్ల స్థలం కేటాయించడంతో పాటు పిల్లల చదువుకు తగు చర్యలు తీసుకుంటామని కడ పి.డి. తెలిపారు. సిఎం చంద్రబాబు నాయుడు ఈసంఘటనను స్వయంగా పర్యవేక్షిసు_న్నారన్నారు. ప్రభుత్వం తరపున అన్ని సహాయ చర్యలు చేపడ్తామన్నారు. ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ శిరీష పట్ల జరిగిన సంఘటన దారుణమన్నారు. చెట్టుకు కట్టేసి దాడి చేయడం శోచనీయమన్నారు. పేదల ఆర్థిక అవసరాలు అదును చూసుకుని ఎక్కువ వడ్డీ వసూలు చేసే వారిపట్ల ప్రభుత్వం కఠినంగా చర్యలు తీసుకుంటుందన్నారు.

# ఎపిఇఆర్సీలో సభ్యుని నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

**విజయవాడ జూన్ 18 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ లో సభ్యుని నియామకానికి సంబంధించి అర్హులైన అభ్యర్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. అర్హులైన అభ్యర్థులు వారి నామినేషన్లు 9-7-2025లోగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ టు గవర్నమెంట్, ఇంధన శాఖ , గ్రౌండ్ ఫ్లోర్, బ్లాక్ -2 ఎపి సెక్రటేరియట్, వెలగపూడి-522 238 అనే చిరునామాకు పంపాల్సి ఉంటుందని ఆయన తెలియజేశారు. ఇ-మెయిల్ అడ్రస్ టప్వల్-ఇఎన్ఇ01 ఎపి.జిఓవి.ఇన్. అదే విధంగా ఎపిఇఆర్సి సభ్యుని నియామకానికి సంబంధించిన ఎంపిక ప్రక్రియ, అర్హతలు తదితర అంశాలకు సంబంధించిన పూర్తి వివరాలు వెబ్ సైట్లు .

డబ్ల్యూ డబ్ల్యూడబ్ల్యూ.ఎపి.జీఓవి.ఇన్, డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఎపిఇఆర్‌సి.జీఓవి.ఇన్ లో అందుబాటులో ఉన్నట్టు ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, కె.విజయానంద్ తెలియజేశారు.

# యుపిఎస్ ఆప్షన్లపై ముగుస్తున్న గడువు

## రైల్వే కార్మికులు త్వరపడాలని సూచన

**గుంతకల్లు రైల్వే, జూన్ 18,ప్రభాతవార్త** రైల్వే సిబ్బంది ఏకీకృత పెన్షన్ పథకంలో చేరేందుకు తమ తమ ఆప్షన్స్ ఫారాలను ఈనెలాఖరులోగా తాము పనిచేస్తున్న కార్యాలయాల్లో అందచేసేందుకు కొద్దిరోజుల గడువు మాత్రమే మిగిలిఉంది. ఆలస్యం అమృతం విషం అన్న చందంగా దరఖాస్తులు చేసుకోనివారు తమ సువర్ణ అవకాశాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. తద్వారా ఏమాత్రం ప్రయోజనంలేని ఎన్‌పిఎస్‌లోనే కొనసాగించాల్సి ఉంటుంది. ప్రస్తుతం అమలులో ఉన్న జాతీయ పెన్షన్ పథకం (ఎన్‌పిఎస్)పై రెండు దశాబ్దాలుగా కేంద్ర,రాష్ట్రాల ప్రభుత్వ సిబ్బంది ముఖ్యంగా రైల్వేలో జాతీయ స్థాయిలో ఎఫ్ఐఆర్ఎఫ్,ఎన్ఎఫ్ఐఆర్ వంటి జాతీయ స్థాయి ఫెడరేషన్‌ల ఫలితంగా, చేసిన సుదీర్ఘ పోరాటాల వంటి ఫలితంగా ఎట్టకేలకు దిగివచ్చిన కేంద్రం ఈ ఏడాది ఏప్రిల్ నుంచి దేశవ్యాప్తంగా ఏకీకృత పెన్షన్ పథకాన్ని(యూపిఎస్) అమలు చేసేందుకు కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా సిబ్బందిచే తమ తమ అభిప్రాయాలను తెలుసుకునేందుకుగాను ఆప్షన్లను కోరుతూ సంబంధిత ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేశారు. రైల్వే కార్మికులకు ఎంతో ఉపయోగకరమైన ఏకీకృత పెన్షన్ పథకం (యూపిఎస్)వలన జరిగే ప్రయోజనాలను రైల్వే కార్మికులకు వివరించేందుకు రైల్వే కార్మిక లోకంలో ముఖ్యంగా దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో కార్మిక సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు డిపిఓ కో-ఆర్డినేషన్ హెచ్ఎల్ఎన్ ప్రసాద్ ఆద్వర్యంలో ప్రత్యేక సెమినార్‌లను,కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ముందుగా గుత్తి రైల్వే ఇన్స్‌టిట్యూట్‌లో బుధవారం ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. రానున్నరోజుల్లో డివిజన్ పరిధిలోని ప్రముఖ స్టేషన్‌లు అయిన యాద్గీర్,క్రిష్ణా,రాయచూరు, మంత్రాలయం,ఆదోని, గుంతకల్లు,తాడిపత్రి,ఎర్రగుంట్ల,కడప,రాజంపేట,కోడూరు,రేణిగుంట,తిరుపతి,వెంకటగిరి, పాకాల,చిత్తూరు,మదనపల్లె,కదిరి,ధర్మవరం,అనంతపురం,డోన్,బుగ్గానిపల్లె,పాణ్యం వంటి స్టేషన్లలో, డిపోలలో ఈ అంశంపై ప్రత్యేక సెమినార్లు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈమేరకు డివిజన్లలోని అన్ని స్టేషన్లలో వివిధ విభాగాలకు చెందిన సంబంధిత సీనియర్ సబార్డినేట్లకు, ఆయా సెక్షన్ల వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ల ద్వారా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న స్టేషన్ ఆపరేటింగ్,కమర్షియల్ విభాగాలతో పాటు ట్రాక్‌మెన్స్,టిఆర్‌డి విభాగంలో పనిచేస్తున్న సిబ్బందికి సమాచారం అందించి వారికి ఏకీకృత పెన్షన్ పథకం (యూపిఎస్) పథకం ప్రయోజనాలను తెలియపర్చాలన్నారు.

# అదుపుతప్పి చెట్టును ఢీకొన్న బైక్

## ముగ్గురు యువకులు మృతి న- బొండపల్లిలో విషాదం

**బొండపల్లి ( విజయనగరం జిల్లా),జూన్ 18 ప్రభాతవార్త..** విజయనగరం జిల్లా లోని మండల కేంద్రం బొండపల్లి నుంచి చామలవలస వెళ్లే రహదారిలో బైక్ అదుపుతప్పి చెట్టును ఢీకొన్న సంఘటన లో ముగ్గురు యువకులు దుర్మరణం పాలయిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు, మృతుల కుటుంబ సభ్యులు ఇచ్చిన వివరాలు ఇలా ఉన్నాయి. బొండపల్లి యాతవీధికి చెందిన పురం సతీష్, నెల్లి రమణ, దత్తి రాజేరు మండలం వంగర గ్రామానికి చెందిన బుత్తల దినేష్ లు ఈ ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. మృతులు ముగ్గురు 22 ఏళ్ల వయసు కలిగిన వారే. ఒకేసారి ముగ్గురు యువకులు దుర్మరణం పాలవడం తో గ్రామంలో ముఖ్యంగా యాత వీధిలో విషాదఛాయలు అలముకున్నాయి. ప్రమాద ప్రదేశంలో మృతుల కుటుంబాల ఆక్రందనలతో ఆ ప్రాంతమంతా విషాదం అలముకుంది,

కాగా మృతులలో ఒకరైన సతీష్ కు ఇటీవల వివాహం నిశ్చయమైంది.

ఈ లోగా మృత్యువాత పడటంతో ఆ కుటుంబం బోరున విలపించింది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం విజయనగరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బొండపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఫాస్టాగ్ వార్షిక పాస్, ఇదో గేమ్ ఛేంజర్ : పవన్ కళ్యాణ్

**విజయవాడ జూన్ 18 ప్రభాతవార్త ప్రతినిధి:**పాస్‌ల వ్యవస్థను ప్రవేశ పెట్ట నున్నట్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించడంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. భారత రహదారి మౌలిక సదుపాయాల ప్రస్థానంలో దీన్నో గేమ్ ఛేంజర్‌గా ఆయన అభివర్ణిం చారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఈ నిర్ణయంతో ఫాస్టాగ్ వార్షిక పాస్ తీసుకురావాలన్న ప్రయాణికుల దీర్ఘకాలిక డిమాండ్‌కు పరిష్కారం లభించినట్టవుతుందని పేర్కొన్నారు.

# ఆగిన మున్సిపల్ స్థలం అమ్మకం

## తిరుపతి నగర కౌన్సిల్‌లో వీగిన ప్రతిపాదనలు

**తిరుపతి,జూన్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం,స్మార్ట్‌సిటీ తిరుపతినగరంలో ఎంతో కీలకమైన ప్రాంతంలో ఆర్టీసిబస్టాండుకు,రైల్వేస్టేషన్‌కు మధ్యన వందలకోట్ల రూపాయలు విలువైన ఆస్తి అమ్మకానికి పెట్టిన తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్‌కు సమావేశంలో ప్రతిఘటన ఎదురైంది. దీంతో విలువైన కోట్లాదిరూపాయలు ఆస్తి అమ్మకం ఆగిపోయింది. రాష్ట్రంలో కూటమిప్రభుత్వం ఏర్పాటైన ఏడాదికాలం తరువాత మూడుపార్టీలకు చెందిన కొందరు ప్రజాప్రతినిధులతోబాటు నగరపాలకసంస్థ కౌన్సిల్ ఓ డిప్యూటీ మేయర్ స్థలంపై కన్నేశారు. ఈ స్థలాన్ని తమవారికి అప్పనంగా తక్కువ ధరకు కట్టబెట్టేందుకు ఇచ్చిన హామీని నెరవేర్చుకునేలా బుధవారం కౌన్సిల్ సమావేశం ముందుకు వచ్చింది. ఈ విషయం 24గంటలు ముందుగానే తిరుపతిజనంలో చర్చనీయాంశమై సంచలనం రేకెత్తించింది. ఈ విషయంపై "వార్త"లో "మున్సిపల్ కార్పొరేషన్ స్థలం అప్పనంగా దోచేస్తారా!?పాత చాళుక్యలాడ్జి పై కూటమినేతల కన్ను"శీర్షికన కథనం వెలువడింది. దీంతో ఉదయం 7గంటలకల్లా కార్పొరేషన్‌లో వైసిపి బలమున్న కార్పొరేటర్లు దీన్ని అడ్డుకోవాలని ఆ పార్టీ సమన్వయనేత భూమన అభినయ్‌రెడ్డి ఆఘమేగాలపై విప్ జారీచేశారు. దీంతో ఉన్న 47మంది కార్పొరేటర్లలో 42మంది సమావేశానికి హాజరయ్యారు. వీరిలో 41మంది వైసిపి కార్పొరేటర్లు కాగా 34మంది ఆ స్థలాన్ని అమ్మడాన్ని వ్యతిరేకించారు. స్థలం అమ్మాలని కూటమికి మద్ధతుగా కేవలం 13మంది కార్పొరేటర్లు ఒక టిడిపి కార్పొరేటర్(ప్రస్తుతం డిప్యూటీ మేయర్)తోబాటు 12మంది అనుకూలంగా వ్యవహరించారు. అయితే కూటమి నేతలకు వ్యతిరేకత రావడంతో ,తిరుపతి జనంలో దీనిపై నిరసనలు వెల్లువెత్తడంతో కార్పొరేషన్ స్థలం పాత చాళుక్యలాడ్జి భవనం ఉన్న 924 అంకణాలు 138కోట్లు రూపాయలు విలువైన ఈ ఖరీదైన స్థలం.ఎంతో ప్రాధాన్యత ఉన్న బస్టాండు ప్రాంతంలో అంకణం ధర 15లక్షలు రూపాయలు పలుకుతోంది. మార్కెట్ విలువ కూడా అంతేగా ఉంది. 924 అంకణాలు 138కోట్లు రూపాయలు విలువైన ఈ ఖరీదైన స్థలాన్ని కూటమినేతలు అంకణం 60వేలరూపాయలుగా నిర్ణయించి ,కేవలం 5.54కోట్ల రూపాయలకే తక్కువ ధరకు తమవారికి కట్టబెట్టేందుకు సిద్ధమయ్యారు. జనంలో నుండి తీవ్రవ్యతిరేకత రావడంతో కార్పొరేటర్లు కూడా జనంవైపు నిలబడ్డారు. గత పదేళ్ళలో ఆ స్థలంపై లేని ఆశలు ఇప్పుడు కూటమిపార్టీల పెద్దలు అందినకాడికి అమ్మేందుకు చేసిన ప్రయత్నాలు బెడిసికొట్టాయి. సరిగ్గా ఆరునెలల క్రిందట 34మంది కార్పొరేటర్ల మద్దతుతో ఒకేఒక టిడిపి కార్పొరేటర్ ఉపమేయర్ పదవిని చేజిక్కించుకున్నా ఇప్పుడు మున్సిపల్ స్థలం అమ్మకం విషయంలో జనంవైపు వైసిపి మొగ్గుచూపడంతో నగరంలో కూటమికి వ్యతిరేకత ఎదురైందనే చెప్పుకుంటున్నారు.



# మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట

**సచివాలయం,జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా రోడ్లు, రైళ్లు, ఎయిర్ పోర్టులు, పోర్టులు, ఫిషింగ్ హార్బర్ అనుసంధానంతో పాటు వాటి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు.. గౌరవ ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రంలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు కలిపి మొత్తంగా 20 కి తగ్గకుండా.. అదే సమయంలో ఖచ్చితంగా 14 ఎయిర్ పోర్టులు ఉండే విధంగా భవిష్యత్తు కార్యాచరణతో ముందుకు సాగాలన్న ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా ప్రణాళికబద్ధంగా అడు గులు వేస్తున్నామన్నారు.. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రస్తుతం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి మంత్రి ఒక ప్రకటనలో వెల్లడించారు.. ఎయిర్ పోర్టుల ళి తయారీకి కన్సల్టెంట్ల ఎంపిక టెండర్ ప్రక్రియకు గ్రీన్ సిగ్నల్.. రాష్ట్రంలోని నాగార్జున సాగర్, ఒంగోలులో ప్రతిపాదిత గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ప్రాజెక్టుల అభివృద్ధి కోసం టెక్నో ఎకనామిక్ ఫీజిబులిటీ స్టడీ రిపోర్ట్ (గినినీళి) తయారీకి కన్సల్టెంట్ ఎంపిక కోసం టెండర్ ప్రక్రియను చేపట్టేందుకు ఆంధ్రప్రదేశ్ ఎయిర్ పోర్టు డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ కు రాష్ట్ర ప్రభుత్వం అనుమతించినట్లు మంత్రి తెలిపారు. ఈ రెండు ఎయిర్ పోర్ట్ ల అభివృద్ధిలో భాగంగా ఆయా జిల్లా కలెక్టర్ ల ఆధ్వర్యంలో ఇప్పటికే అనుకూలమైన ప్రాంతాలను గుర్తించడం జరిగిందన్నారు.. వీటికి సంబంధించి ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (తితి।) ముందస్తు సాధ్యాసాధ్యాల అధ్యయనాన్ని కూడా పూర్తి చేసిందని తెలియజేశారు.. ఇప్పటికే అమరావతి, కుప్పం ఎయిర్ పోర్టుల అభివృద్ధికి టెక్నో ఎకనామిక్ ఫీజిబులిటీ స్టడీ రిపోర్ట్ (గినినీళి) తయారీకి కన్సల్టెంట్ ఎంపిక కోసం టెండర్ ప్రక్రియకు ఆమోదం తెలిపామన్నారు...కర్నూలు ఎయిర్ పోర్టులో 2 అభివృద్ధి పనులకు అనుమతి.2025- 26 ఆర్థిక సంవత్సరంలో కర్నూలు విమానాశ్రయం కార్యకలాపాల కోసం 2 పనులకు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా అనుమతిని ఇచ్చిందని తెలిపారు.. 1) రన్‌వేస్ ఎండ్ సేఫ్టీ (ళినిళీతి) సరిదిద్దడానికి, ఇతర నిర్వహణ పనులకు రూ. 3.6 కోట్లు... 2) కర్నూలు ఎయిర్ పోర్టులో టాక్సీవే టు ఫ్లయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ (నీగివీ) అందించడం కోసం రూ. 4.433 కోట్లకు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు.


**AMARAVATI DEVELOPMENT CORPORATION LIMITED (ADCL)**
(CIN Number : U93000AP2015SGC105535), Email : ccdmc.amaravati@gmail.com
54-15-1, Venkateswara Nagar, Ring Road, Vijayawada, NTR Dist, Andhra Pradesh-520008.

E-Procurement –Tender Notice No.03/CE/ADC/Engg/2025-26, Dt.17.06.2025

| Sl.No. | Name of the work | ECV |
|---|---|---|
| 1 | Development of Hardscape works for waterbody and development of park at Nulakpeta Cheruvu, Managalagiri in Managalagiri Tadepalli Municipal Corporation, Guntur District, Andhra Pradesh. | Rs.625.00 lakhs |

The bid can be downloaded on "ap-eprocurement" portal @ tender.apeprocurement.gov.in from 19.06.2025 to 03.07.2025 and due date for submission of Bid on 03.07.2025 bid opening on 03.07.2025.

E-procurement –Tender Notice No.06/HOD/UG&F/ADCL/2025-26, Dt. 11 .06.2025

| Sl.No. | Name of the work | ECV |
|---|---|---|
| 2 | Development of softscape at APTIDCO Park & Nulakapeta lake development park at Mangalaigiri with 12 months Maintenance during 2025- 26 | Rs. 203.70 Lakh |

The above bid from Sl.No.2 can be downloaded on "ap-eprocurement" portal from 19.06.2025 to 03.07.2025, 3.00PM and due date for submission of Bid on 03.07.2025 up to 3.30PM, bid opening is on 03.07.2025 @ 4.00PM. Please refer to www.apeprocurement.gov.in for details. For any further clarifications contact: Sri. V.S.Dharmaja, Joint Director (i/c), ADCL Limited, Vijayawada, Mobile Number: 7095599512

Sd/- Chairperson & Managing Director, ADCL, Vijayawada



**FORM IV**

(See sub-rule (2A) of rule 5) Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure)Rules, 1993

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II HYDERABAD, FIRST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT HYDERABAD

T(O).A. No. 570 of 2017

BETWEEN :
KOTAK MAHINDRA BANK LTD., ... Applicant
AND
M/S RAYALASEEMA SOAPS AND DETERGENTS LIMITED AND OTHERS ...Defendants

TO,
19.Smt.T.G.Lakshmamma, wife of late T.G.Mallikarjuna Setty, aged about 80 years, Beside Gujarathi School, Victoria Pet, Adoni, Kurnool District.
20. Sri.T.G.Nagaraj, son of late T.G.Mallikarjuna Setty, aged about 61 years, Beside Gujarathi School, Victoria Pet, Adoni, Kurnool District.
21. Sri.T.G. Veeranna Setty, son of late T.G.Mallikarjuna Setty, aged about 59 years, care of Rajmata Maching Centre, Door No.18/23, Nehru Nagar, Kurnool.
22. Smt.K.Saraswati, daughter of late T.G.Mallikarjuna Setty, aged about 60 years, Beside Gujarathi School, Victoria Pet, Adoni, Kurnool District.
23. Smt.N.Ereamma, daughter of late T.G.Mallikarjuna Setty, aged about 42 years, resident of beside Gujarathi School, Victoria Pet, Adoni, Kurnool District.

Whereas, this Hon'ble Tribunal is pleased to issue summons/ notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.59,63,983.15.00ps (application along with copies of documents etc. annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted ;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Hon'ble Registrar DRT-II on 11.07.2025 at 10:30 A.M. failing which the application shall be heard and decided in your absense.

Given under my hand and seal of the Tribunal on this the 12th day of June, 2025

Sd/-
(By Order of the Tribunal)
Registrar Debts Recovery Tribunal, II Hyderabad


# చెవిరెడ్డి అక్రమ అరెస్ట్‌కు నిరసనగా వైఎస్సార్సీ నేతల ఆందోళనలు

**తిరుపతిరూరల్, జూన్18 ప్రభాతవార్త:**తమ అభిమాన నాయకుడు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేసి, బెంగళూరు నుంచి విజయవాడకు చిత్తూరు మీదగా సిట్ అధికారులు తీసుకువెళ్తూన్నారని తెలిసి చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా వైసిపి శ్రేణులు ఒందోళనకు దిగారు. తిరుపతి 150 రోడ్డుమీదగా వెళ్తారనే సమాచారంతో వైసిపి శ్రేణులు అర్ధరాత్రి నుంచి తెల్లవారేదాక తిరుపతిరూరల్ ఉప్పరపల్లి చెక్‌పోస్టు వద్ద పడిగాపులు గాచారు. చెవిరెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ, తమ్ముడు చెవిరెడ్డి రఘునాథరెడ్డి, బంధుమిత్రులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున నిరసన తెలిపారు. పెద్దఎత్తున బైపాస్ రోడ్డుపై బైఠాయించడంతో సమాచారం తెలుసుకున్న సిట్ అధికారులు చెర్లోపల్లి నుంచి జూపార్కు మీదగా అలిపిరి, మంగళం రోడ్డు మీదగా విజయవాడకు తరలించారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం నడవలేదని, లోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని, అక్రమంగా చెవిరెడ్డిని లిక్కర్ స్కామ్‌లో ఇరికించారని పార్టీ శ్రేణులు ఆవేదన వ్యక్తం చేసారు. చంద్రగిరి నియోజకవర్గంలో కులం, మతం, పార్టీ అనే తేడాలు లేకుండా అందరికి సాయం చేసిన గొప్ప మనస్సున్న నాయకుడు చెవిరెడ్డి అని, ఆయన అరెస్ట్ దుర్మార్గమని ఖండించారు. చెవిరెడ్డికి, ఆయన కుటుంబానికి అండగా నిలుస్తామని పార్టీ శ్రేణులు స్పష్టం చేసారు. న్యాయస్థానంలో సిట్ అధికారుల దుర్మార్గం బయటపడుతుందని,కడిగిన ముత్యంలా చెవిరెడ్డి బయటకు వస్తారని తెలిపారు.

# రైతులకు వేరుశనగ, వరి, పచ్చిరొట్ట విత్తనాలు

## - ఖరీఫ్ సాగుకు ప్రారంభమైన పంపిణీ

**విజయవాడ,జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** ఖరీఫ్ సాగుకు విత్తనాల పంపిణీ ప్రారంభమైంది.వేరుశనగ, జనుము,జీలుగ, పిల్లిపెసర విత్తనాలతో పాటు అన్నీ కలిపిన కిట్స్ డి.కృషిఒ యాప్ ద్వారా రైతులకు రాయితీపై ఇస్తున్నామని వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీరావు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 36,817 క్వింటాళ్ళ పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉంచగా...22,139 క్వింటాళ్ళ పంపిణీ జరిగింది. అత్యధికంగా ఏలూరు జిల్లాలో 4,089 క్వింటాళ్ళు,కృష్ణాజిల్లాలో 2,306 క్వింటాళ్ళు,ఎన్టీఆర్ జిల్లాలో 1,972 క్వింటాళ్ళు,విజయనగరం జిల్లాలో 1,493 క్వింటాళ్ళు రైతులకు పంపిణీ చేశారు. ఖరీఫ్‌లో ఇప్పటి వరకు 1,38,810 క్వింటాళ్ళ వేరుశనగ విత్తనకాయలు పంపిణీకి సిద్ధం చేయగా ఇప్పటికి 45,449 క్వింటాళ్ళు రైతులకు అందించారు.అత్యధికంగా చిత్తూరు జిల్లాలో 24,000 క్వింటాళ్ళు,

అనంతపురం జిల్లాలో 10,000 క్వింటాళ్ళు పంపిణీ చేశారు.26 జిల్లాల పరిధిలో 2,28,505 క్వింటాళ్ళ వరి విత్తనాలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించారు. 1,27,558 క్వింటాళ్ళు అందుబాటులో ఉంచగా...మంగళవారం వరకు 15,560 క్వింటాళ్ళు పంపిణీ చేశారు. కృష్ణా,అల్లూరి సీతారామరాజు,కాకినాడ,తూర్పు గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాలలో పంపిణీ ప్రారంభమైంది.

అన్నీ మన మేలు కోసమే అని తలిస్తే, ఎలాంటి క్లిష్టపరిస్థితి కూడా మనసును కలత పెట్టలేదు.

-జెఫర్సన్

# అన్నవస్త్రాల కన్నా మిన్నగా!


మూడో ప్రపంచయుద్ధం ముంచుకొస్తున్న ఛాయలు కనపడుతున్నవేళ, ప్రపంచ దేశాలు తమ ఆయుధ సంపత్తిని పెంచుకోవడంలో పరుగులు తీస్తున్నాయి. అణ్వాయుధాలున్న దేశాలే ఇప్పుడు తామే మొనగాళ్లమంటూ కాలరెగరేసే పరిస్థితి ఉంది. గెలుపోటముల ద్వైవాధీనాలైనా ఆయుధాల సంఖ్యలో ఏ మాత్రం వెనుకబడకూడదనే లక్ష్యంతో అగ్రదేశాలు ముందుకు కదులుతున్నాయి. అణ్వాయుధాల్లో అమెరికా,రష్యా తర్వాత చైనా ఏ దేశం వద్ద ఎన్ని అణ్వాయుధాలుంటే అంత గొప్పన్న స్థాయిగా చెప్పుకోగలుగుతున్నాయి. అణ్వాస్త్రాలు కావాలా? అన్న వస్త్రాలు కావాలా అన్న దేశీయ నినాదాల నుండి, అన్న వస్త్రాలున్నా లేకున్నా అణ్వాయుధాలు ఉంటే చాలనే స్థాయికి దేశాలు ఆయుధ సంపత్తి కోసం అర్రులు చాస్తున్నాయి. ఇందుకు పాకిస్థాన్ ఓ మంచి ఉదాహరణ. పాక్ గత కొన్నేళ్లుగా కరవు కోరల్లో చిక్కుకొంది. తమ సైన్యానికి నిండా తిండి వనరులు సమకూరుస్తున్నా లేకున్నా తమకు అణ్వాయుధాలుంటే చాలనే స్థాయికి వెళ్లింది. తమకు అణ్వాయుధాలున్నాయని విర్రవీగినా నిన్నమొన్నటి యుద్ధంలో భారత్ మీద గెలువలేక తోకముడిచింది. సభ్యదేశాల మధ్య నవ్వుల పాలయ్యింది. ఇరాన్, ఇజ్రాయెల్, రష్యా, ఉక్రెయిన్, భారత్, పాకిస్థాన్‌ల మధ్య యుద్ధోన్మాదాన్ని చూస్తున్నాము. తీవ్రంగా క్షిపణిదాడులు చేసుకుంటున్నాయి. తమ దేశంపై ఇజ్రాయెల్ అణ్వస్త్రాలను ప్రయోగిస్తే మా సోదర దేశం పాకిస్థాన్ ఇజ్రాయెల్‌పై అణుబాంబు వేస్తుందని ఇరాన్ సీనియర్ అధికారం జనరల్ మోహసీన్ రరజేయీ ముందుగా ప్రకటించేశారు. పాకిస్థాన్ పెద్దగా స్పందించక పోయినా వారి మధ్య స్నేహసంబంధాల రీత్యా పాకిస్థాన్ అణ్వాయుధాలను ప్రయోగించనూవచ్చు. ప్రయోగించకపోనూవచ్చు. అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం (ఎన్‌పిటి) నుంచి వైదొలగేందుకు ఇరాన్ వంటి దేశాలు సిద్ధపడ్డాయి. అంటే అణ్వస్త్రాల వినియోగంలో ఎలాంటి ఒత్తిడిలు ఉండరాదనే అర్థం. అమెరికా, రష్యా, యు.కె, ఫ్రాన్స్, చైనా, ఇండియా, పాకిస్థాన్, ఉత్తరకొరియా, ఇజ్రాయెల్ వంటి తొమ్మిది అణ్వాయుధ దేశాల్లో దాదాపు అన్ని దేశాలు 2024లో తమ ఆయుధ సంపత్తిని పెంచుకునే పనిలో పడ్డాయి. ఈ విషయాన్ని స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిప్రి)తప నివేదికలో పేర్కొంది. అనగా ప్రస్తుతమున్న ఆయుధాలను అప్‌గ్రేడ్ చేసి యుద్ధానికి సన్నద్ధంగా ఉండే స్థాయికి చేరుకున్నట్లు అనుకోవాలి. చైనాకు 600 అణ్వాయుధ వార్‌హెడ్స్ ఉండగా 2035 నాటికి చైనా 1500 అణ్వాయుధాలను సమకూర్చుకోవాలని అనుకుంటున్నట్లు 'సిపి' నివేదిక వెల్లడించింది. ప్రస్తుతమున్న ఆయుధ సంపత్తిని పరిశీలించి చూస్తే జనవరి 2025 నాటికి ప్రపంచదేశాల్లో 12,241 అణ్వాయుధాలుండగా మిలిటరీలో సత్వర ప్రయోగానికి సిద్ధంగా ఉంచినవి 9,614 క్షిపణులు, యుద్ధ విమానాలకు బిగించిన అణువార్ హెడ్‌లు 3,912మాత్రమే. 2100 బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగానికి సిద్ధంగా ఉన్నాయి. రష్యా (5459), అమెరికా (5177), చైనా (600), ఫ్రాన్స్ (290) బ్రిటన్ (225), భారత్ (180), పాక్ (170), ఇజ్రాయెల్ (90) ఉత్తర కొరియా(50) అణ్వాయుధాలున్నాయి. అణ్వాయుధ వ్యాప్తినిరోధానికి రెండు దశాబ్దాల క్రితమే ప్రపంచ దేశాల్లో అణ్వస్త్ర నిరోధక కార్యక్రమం ప్రారంభమైనా అణ్వస్త్ర నియంత్రణ నుంచి అణ్వస్త్ర విరమణకు కృషి చేసినా చాలాదేశాలు తమ దేశ భద్రత కోసం అణ్వాయుధాలను సేకరించుకోకుండా, తయారు చేసుకోకుండా నిరోధించడం అంత సాధ్యమైన పనికాదు. కొన్ని అగ్రదేశాల అణ్వాయుధాల జాబితా తేటతెల్లమే. కాగా అమెరికావంటి అగ్రరాజ్యం తన వద్దమాత్రమే అణ్వాయుధాలుండాలి, ఇరాన్ వంటి దేశాల వద్ద అణ్వాయుధాలుండరాదనే ఆంక్షలు పెడ్తున్నట్లు ఆ నేపథ్యంలో ఇరాన్ మీద ఇజ్రాయెల్ క్షిపణులతో తెగబడినట్లు తెలిసిందే. ఇరాన్ అణు కార్యక్రమాన్ని నిరోధించడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ ఆదేశంపై దాడులు ప్రారంభించి ప్రస్తుతానికి నతాంజ్ యురేనియం శుద్ధి కర్మాగారాన్ని మాత్రమే దెబ్బతీయగలిగింది. ఇరాన్ అణు కార్యక్రమానికి అత్యంత కీలకమైన 'ఫోర్డో' అణు కేంద్రం ఛాయలకైనా వెళ్లలేకపోయింది. అది అణుదుర్భేధ్యంగా ఉంటుందని చెబుతున్నారు. నిజానికి ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులకు అమెరికా పరోక్ష మద్దతు ఉన్నట్లే అర్థమవుతోంది. ఇరాన్ వద్ద ఎలాంటి అణ్వాయుధం ఉండరాదని ట్రంప్ అభిలషిస్తున్నందునే ఇజ్రాయెల్‌దూకుడు ఎక్కువగా ఉంది. భారీ ఎత్తున అణ్వస్త్రాలు కలిగి ఉన్న అమెరికా మరోచిన్నదేశం ఎలాంటి అణు కార్యక్రమాలు చేపట్టరాదని ఆంక్షలు విధించడం ఏమాత్రం సమర్థనీయంగా లేదు. ఇరాన్ దాడికి రాకుంటే...అనే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాటలు వింటుంటే అదొక ప్రమాదకర పెత్తందారీ వ్యవహారమే అనుకోవాలి. ఇరాన్ అణ్వాయుధ తయారీకి అతిచేరువలో ఉందని ట్రంప్ బాగా విశ్వసిస్తున్నారు. అందుకేనేమో ఎలాగైనా ఇరాన్‌ను దారిలోకి తెచ్చుకోవాలని విశ్వప్రయత్నం చేస్తున్నారు. సోమవారం కెనడాలో జరుగుతున్న జి7దేశాల సమావేశం నుంచి అత్యవసరంగా వెనుదిరిగారు. నిజానికి ఇరాన్ మూడేళ్లకు కానీఅణుబాంబు తయారుచేసుకోలేదని ఇప్పటికిప్పుడు అణ్వాయుధాలు తయారు చేసేసామర్థ్యం ఇరాన్‌కు లేదని అమెరికా నిఘా సంస్థ తేటతెల్లం చేసినా ట్రంప్, నెతన్యాహులు కలిసి ఇరాన్ పనిపట్టాలనే చూస్తున్నారు. ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య ఘర్షణలు ఉగ్రరూపందాలిస్తే స్పందించేందుకు వీలుగా అమెరికా యుద్ధనౌకలు, సైనికవిమానాలకు మోహరించింది. దీనికర్థమేమిటో కాలమే నిర్ణయిస్తుంది.

అంతులేని కోరికలుండడమే పెద్ద దోషం, ఇతరుల గురించి చెడుగా చెప్పడమే పెద్ద పాపం. సత్యంగా ప్రవర్తించటమే నిజమైన తపస్సు.



గురజాడ అప్పారావు

అదును తెలిసి వ్యవహరించటమంటే ఎంతో శ్రమను, సమయాన్ని, వ్యయాన్ని ఆదా చేయటమే.



ఆస్కార్‌వైల్డ్

## ప్రజావాక్కు



### వరుస హెలికాప్టర్ ప్రమాదాలు

గతంలో జరిగిన అనేక ఘటనల నుంచి అవసరమైన పాఠాలునేర్చుకోకుండా పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరం. వీటికి కారణాలు స్పష్టంగా ఉన్నాయి. పాతదైన హెలికాప్టర్లు, అనుభవ లేని సిబ్బంది, తగిన పర్యవేక్షణ లేకపోవడం, నిర్వహణ ప్రమాణాలకు తూట్లు పడటం, వాతావరణ సూచనలను నిర్లక్ష్యం చేయడం మొదలైనవి. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి. దేశవ్యాప్తంగా హెలికాప్టర్ రవాణాకు సంబంధించి ఒక సమగ్ర భద్రతా విధానాన్ని రూపొందించాలి. ప్రతి హెలికాప్టర్‌కు నిర్వహణ ఆడిట్లు తప్పనిసరిగా చేయాలి. విమాన నిబంధనలు పాటిస్తున్నాయా?సిబ్బంది శారీరక, మానసిక ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది? వాతావరణ పరిస్థితులపై వారికెంత అవగాహన ఉంది? ఇవన్నీ నిర్ధారించే విధంగా వ్యవస్థను పటిష్టం చేయాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పింఛన్లు పెంచండి

బిజెపి ప్రభుత్వం కేంద్రంలో పరిపాలన మొదలుపెట్టినప్పటి నుండి ఇప్పటివరకు ఇ.పి.ఎస్. 95 స్కీము ద్వారా పదవీ విరమణ చేసిన వారికి 2014 నుండి ఈనాటికీ కదలని మెదలని వెయ్యి రూపాయల ఫించన్ను కనీసం 7500కు పెంచమని గతదశాబ్దం పైగానేషనల్ ఏజిటేషన్ కమిటీ ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు చేసినా ఇంతవరకు చలనం లేదు. పదేళ్ళ క్రితమే అనేక కమిటీలు కనీస ఫించన్నుమూడు వేలకుపెంచాలని సిఫారసులు చేసాయి. ఇంకో నాలుగైదేళ్ళు ఇలానే కాలాయాపన చేస్తూ గడిపేస్తే ఆ తరువాత వికసించినా ఆనంద పడేవారేవరూ మిగిలి ఉండకపోవచ్చు.

- డా.ఎన్.ఎస్.ఆర్. మూర్తి, సికింద్రాబాద్

### గురుకుల లెక్చరర్స్ మనవి

గత సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలలో లెక్చరర్‌పోస్టులు భర్తీచేయడం జరిగింది. కొన్ని చోట్ల సబ్జెక్ట్ లెక్చరర్స్ ఉన్నారు కానీ సామాజిక శాస్త్రాలు అయిన ఆర్ట్స్ గ్రూపులు సబ్జెక్టులు కోర్సులు పెట్టడం లేదు. ఈవిధంగా మహిళా లెక్చరర్స్, వికలాంగులైన లెక్చరర్స్, సబ్జెక్టులు లేక ఇబ్బందులు పడుతున్నారు. వీరికి జనరల్‌నాలెడ్జి క్లాసులు బోధించే చూడాలి.

- రాపాక రవీందర్, జనగాం

### నవభారత నిర్మాణం జన గణనతో శ్రీకారం

నూట నలభైఆరు కోట్ల మంది ప్రజలతో,ప్రపంచ జనాభాలో మొదటిస్థానంలో ఉన్న భారతదేశం, జనాభా లెక్కల ప్రక్రియకు శ్రీకారంచుట్టింది. అందుకుగాను కేంద్రం అధికారిక నోటిఫికేషన్ విడుదలచేసింది. దానిప్రకారం దేశంలో రెండు విడతల్లో గణన జరిగి 2027 మార్చి ఒకటవ తారీఖుకి కొత్త అధికారిక లెక్కలు పూర్తవుతాయి. దశాబ్దానికి ఒకసారి జరగాల్సిన గణన ఈసారి కోవిడ్ పరిస్థితుల కారణంగా సమయానికి జరగక, ఏడేళ్ల ఆలస్యంగా జరగబోతోంది. ఈ గణన దేశ రాజకీయ, శాసన,పాలన ముఖచిత్రాల్ని మార్చబోతోంది. కొత్త జనాభా లెక్కల ఆధారంగా పార్లమెంట్ నియోజక వర్గాల పునర్విభజన జరిగి2029ఎన్నికలకు దేశం సిద్ధపడుతుంది. ఈసారి స్వతంత్ర భారత దేశం లో మొదటి సారిగా జనాభా లెక్కల్లో కుల గణన కూడా జరగబోతోంది.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### నీటిపారుదల సౌకర్యాలు కల్పించాలి

రాష్ట్రంలోని పట్టా కలిగిన బీడు భూములను సాగు చేయడానికి ఉపాధి హామీ ద్వారా అవకాశం ఉంది. అయితే భూమి చదును కార్యక్రమాల కింద విస్తృత భూమి సాగులోకి వచ్చే అవకాశం ఉంది. దీనికి ప్రధాన కారణం ఉత్తర తెలంగాణలోనే కాదు దేశంలోనే వ్యవసాయ అవసరాల కోసమే నిర్మించిన శ్రీపాద సాగర్ ఎత్తిపోతల పథకంతో పాటు కరీంనగర్‌లో నిర్మించిన లోయర్ మానేరు డ్యాం ,అప్పర్ మానేరు లాంటి ప్రాజెక్ట్స్ తో పాటు కాళేశ్వరం ద్వారా నిర్మించిన గొలుసుకట్టు డ్యాంలు తెలంగాణలో నీటి పారుదల సౌకర్యాలు పెరిగినవి. వీటితో పాటు గొలుసు కట్టు చెరువులు అదనం వీటి అన్నింటి మూలంగా భూమి అభివృద్ధి చేయడం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. వీటితో పాటు రైతు బంధు లాంటి పథకాల ద్వారా సదరు రైతులు బాగుపడే అవకాశం ఉంది.

-భారత అవినాష్, జనగామ

### పెరిగిపోతున్న పబ్లిక్ న్యూసెన్స్‌లు

మన పురాణకాలంలో ప్రజలను పీడించిన నరకాసురుడనే రాక్షసుని శ్రీకృష్ణుడు వధించిన సందర్భంలో ఆ రాక్షసుని పీడ విరగడై పోయిందనీ, చెడుపై మంచి సాధించిన విజయంగా ప్రజలంతా భావించి దీపావళి పండుగ చేసుకోవటం ఆనవాయి తీగా మారిందని పెద్దలు చెబుతారు. ఐతే ఈ రోజుల్లో ఆ దీపావళి టపాసుల వినియోగం నానాటికి పెరిగిపోతూ ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి కూడా ముప్పుగా తయారైంది.

-తిరుమలశెట్టి సాంబశివరావు, గుంటూరు

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లే కీలకం!

కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీ బిసివర్గాల్లో ఆశను కలిగించినా, దానిని కార్యరూపం దాల్చాలంటే రాజకీయ ప్రకటనలకన్నా పైగా చట్టబద్ధ ప్రణాళిక అవసరం. ఒకవేళ ప్రభుత్వం శాస్త్రీయంగా బిసి జనాభా గణాంకాలను సేకరించి, హైకోర్టు, సుప్రీంకోర్టుల మార్గదర్శకాలను అనుసరిస్తూ, అవసరమైతే కేంద్రంతో రాజ్యాంగ సవరణపై చర్చ జరిపితేనే ఈ సమస్యకు సుస్థిర పరిష్కారం కనుగొనగలుగుతుంది. లేదంటే ప్రతి ఎన్నికల నాటికి ఇదే సమస్య రాజకీయం చెంది, బిసిల సామూహిక ఆకాంక్షలు ఒక రాజకీయ నినాదంగా మిగిలిపోతాయన్నది దురదృష్టకరం. బిసి రిజర్వేషన్ల అంశంపై దృష్టి సారించే సమయం ఇది. ఇది కేవలం ఓట్ల కోసం తాత్కాలిక పథకంగా కాక, శాశ్వత సామాజికన్యాయ సాధనగా మారేందుకు పాలకుల చిత్తశుద్ధి అవసరం. ప్రజాస్వామ్యంలో నమ్మకం నిలబెట్టాలంటే, హామీల అమలు తప్పనిసరి. హామీలను కార్యరూపం దాల్చే విధంగా చట్టం, కార్యాచరణ రూపొందించి, సామాజిక న్యాయ సాధనలో సమగ్రమైన నైతికత ప్రధానం.



రామ కిష్టయ్య సంగన భట్ల

తెలంగాణలో స్థానిక సంస్థలఎన్నికలు సమీపిస్తున్న వేళ, బిసి రిజర్వేషన్ల అంశం రాజకీయ, న్యాయ, సామాజిక వేదికలన్నింటినీ కలకలం రేపుతోంది. ముఖ్యంగా 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తానంది. ఇప్పుడు కార్యరూపం దాల్చే దశకు వచ్చినపుడు అనేక ప్రశ్నలు, సందేహాలు, అడ్డంకులు ఆ హామీ విషయంలో తలెత్తడంతో ప్రశ్నార్థకంగా మారింది. బిసి రిజర్వేషన్ల అంశం మరోసారి సమగ్ర చర్చకు దారి తీసింది. ఈ హామీ సామాజిక న్యాయ పరిరక్షణలో కొత్త ఒరవడి తీసుకురాగలదా? లేక మరొకసారి రాజకీయ వాగ్దానంగా మిగిలిపోతుందా? అన్న ప్రశ్నలు ప్రజాస్వామ్య పరిరక్షక వర్గాలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. భారత రాజ్యాంగం 73వ, 74వ సవరణల ద్వారా దేశంలో ప్రజాపాలన వికేంద్రీకరణ దిశగా పదునెక్కింది. గ్రామపంచాయతీ నుండి మహానగర పాలక సంస్థల వరకు ఎన్నికల ద్వారా ఏర్పడే స్థానిక సంస్థలకు సముచితంగా ప్రజాప్రతినిధులను ఎంపిక చేసుకోవడంలో సామాజిక న్యాయం కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో వెనుకబడిన వర్గాలైన ఎస్సీ,ఎస్టీ, బిసి, మహిళలకు రిజర్వేషన్లు కల్పించి వారి రాజకీయ ప్రాతినిధ్యాన్ని పటిష్టపరచాలన్న ఆవశ్యకతను రాజ్యాంగమే గుర్తించింది. అయితే ఈ రిజర్వేషన్ల అమలులో అనేక అనిర్దిష్ట పరిణామాలు, న్యాయ సవాళ్లు, రాజకీయ ప్రయత్నాలు ఎదురవుతున్నాయి. ఇందులో ముఖ్యంగా బిసి రిజర్వేషన్ల అంశం అత్యంత సంక్లిష్టంగా మారింది. రాష్ట్రానికీ రాష్ట్రానికి బిసి వర్గీకరణలో భిన్నత ఉంటుంది. బిసిలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎటువంటి స్థితిలో ఉన్నారన్నదానిపై సమగ్ర అధ్యయనం చేయకుండానే వాటికి కోటాల ఖరారు ప్రజాస్వామ్యానికి ముప్పుగా పరిణమిస్తోంది. సుప్రీంకోర్టు ఇచ్చిన అనేక తీర్పుల్లో బిసిలకు రిజర్వేషన్ అమలులో మూడు ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చింది. ఒకటి శాస్త్రీయంగా సేకరించిన డేటా ఆధారంగా బిసిల వెనుకబడిన స్థితిని నిర్ధారించాలి. రెండు రిజర్వేషన్ల ప్రభావం ప్రజాస్వామ్య సమతుల్యతపై ఎలా ఉంటుందో పరిశీలించాలి. మూడవది మొత్తం రిజర్వేషన్లు 50శాతం మించకూడదు. ఈ నిబంధనలమధ్య కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 42శాతం బిసి రిజర్వేషన్ హామీ రాజ్యాంగ బద్ధతకు అనుగుణమా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో బిసిల సంఖ్య సుమారు 50శాతం వరకు ఉన్నదని కొన్ని సర్వేలు సూచించినా,రాష్ట్ర స్థాయిలో శాస్త్రీయంగా ధృవీకరించిన డేటా ఇప్పటికీ అందుబాటులో లేదు. 2010లో సుప్రీంకోర్టు మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంలో ఇచ్చిన తీర్పులో, లెక్కించ తగిన డాటా లేకుండా రిజర్వేషన్లు ఇవ్వడం సబబు కాదని స్పష్టం చేసింది. ఈ తీర్పు ఆధారంగా ఇటీవలే మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో బిసి రిజర్వేషన్లపై ఎన్నికల ప్రక్రియ నిలిపివేయబడ్డ సందర్భాలు ఉన్నాయి. అదే




బాటలో 2022లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బిసి రిజర్వేషన్ల గడిచిన అనుసరణల్లో సైతం వ్యతిరేకంగా తీర్పు ఇచ్చింది. ఈ పరిణామాల నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బిసి రిజర్వేషన్ల అమలుకు ముందు ఆయా న్యాయ మార్గదర్శకాలను గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇటు బిసివర్గాలు మాత్రం 42 శాతం హామీ అమలుపై స్పష్టత కోరుతున్నాయి. దశాబ్దాలుగా స్థానిక సంస్థల రాజకీయాల్లో బిసి వర్గాల అధికార ప్రాతినిధ్యం పెరిగినప్పటికీ, వాటిలోనూ కొన్ని వర్గాలకే పదేపదే అవకాశాలు లభిస్తున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. బిసిల్లోని వివిధ ఉపవర్గాలకు న్యాయం జరగాలంటే, రిజర్వేషన్లలో శ్రేణీకరణ అవసరమని పలువురు నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం నియమించిన రోహిణీ కమిషన్ నివేదిక ప్రకారం, బిసిల్లో 15 శాతం వర్గాలే దాదాపు 80శాతం రిజర్వేషన్‌ను వినియోగిస్తున్నాయని తేలింది. ఈ వాస్తవాల నేపథ్యంలో బిసి రిజర్వేషన్ పెంపునే కాకుండా, ఆ రిజర్వేషన్ పంపిణీ పద్ధతి పట్ల కూడా స్పష్టత అవసరమైంది. ఇంకా మరో సమస్య ఏమిటంటే, బిసి రిజర్వేషన్ల అమలును స్థానిక రాజకీయ నాయకులు, పార్టీలు నియంత్రిస్తున్న విధానం. వాస్తవంగా సామాజికంగా వెనుకబడిన వారికి అవకాశం రావాల్సిన చోట, పార్టీ అధినేతల బంధువులు, అనుచరులు, అదే వర్గానికి చెందినవారే పదే పదే పదవులను అధిష్టిస్తున్నారు. దీనివలన అసలు రిజర్వేషన్ ఉద్దేశానికి విరుద్ధంగా సామాజిక సమతుల్యత దెబ్బతింటోంది. ఇక కాంగ్రెస్ హామీపై వస్తున్న విమర్శల్లో ఒకటి ఎన్నికల ముందు ఇచ్చిన హామీకి స్పష్టమైన అమలుయోచన లేకపోవడమే. బిసి రిజర్వేషన్ 42శాతం చట్టంగా అమలవ్వాలంటే అసెంబ్లీలో చట్టం చేయడమే కాకుండా, ప్రస్తుతం ఉన్న మహిళా, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లతో కలిపి మొత్తంగా 50 శాతం మించకుండా ఉండాలన్న రాజ్యాంగ పరిమితిని దృష్టిలో ఉంచుకోవాలి. వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ మించలేము. అటువంటి పరిస్థితిలో బిసిలకు అదనంగా రిజర్వేషన్ ఇవ్వాలంటే, కేంద్ర రాజ్యాంగ సవరణల సహకారం కూడా అవసరమవుతుంది. బిసి రిజర్వేషన్ల అంశం కేవలం అంకెలగారడీ కాదనే విషయాన్ని గుర్తించాలి. ఇది శతాబ్దాల నాటి అసమానతల పరిహారయత్నం. ప్రజాస్వామ్యంలో ప్రాతినిధ్యం కేవలం ఓట్ల మీద ఆధారపడి ఉండకూడదు. సామాజికంగా వెనుకబడిన వర్గాలకి రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలన్నదే రిజర్వేషన్ లక్ష్యం. కానీ ఆ లక్ష్యాన్ని ఆచరణలో అమలు చేయాలంటే, సమగ్ర డేటా, శాస్త్రీయ పద్ధతులు, పారదర్శక విధానాలు, రాజకీయ సంకల్పం అవసరం. కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీ బిసివర్గాల్లో ఆశను కలిగించినా, దానిని కార్యరూపం దాల్చాలంటే రాజకీయ ప్రకటనలకన్నా పైగా చట్టబద్ధ ప్రణాళిక అవసరం. ఒకవేళ ప్రభుత్వం శాస్త్రీయంగా బిసి జనాభా గణాంకాలను సేకరించి, హైకోర్టు, సుప్రీంకోర్టుల మార్గదర్శకాలను అనుసరిస్తూ, అవసరమైతే కేంద్రంతో రాజ్యాంగ సవరణపై చర్చ జరిపితేనే ఈ సమస్యకు సుస్థిర పరిష్కారం కనుగొన గలుగుతుంది. లేదంటే ప్రతి ఎన్నికల నాటికి ఇదే సమస్య రాజకీయం చెంది, బిసిల సామూహిక ఆకాంక్షలు ఒక రాజకీయ నినాదంగా మిగిలిపోతాయన్నది దురదృష్టకరం. బిసి రిజర్వేషన్ల అంశంపై దృష్టి సారించే సమయం ఇది. ఇది కేవలం ఓట్ల కోసం తాత్కాలిక పథకంగా కాక, శాశ్వత సామాజికన్యాయ సాధనగా మారేందుకు పాలకుల చిత్తశుద్ధి అవసరం. ప్రజాస్వామ్యంలో నమ్మకం నిలబెట్టాలంటే, హామీల అమలు తప్పనిసరి. హామీలను కార్యరూపం దాల్చే విధంగా చట్టం, కార్యాచరణ రూపొందించి, సామాజిక న్యాయ సాధనలో సమగ్రమైన నైతికత ప్రధానం. •

# నేల తల్లిని కాపాడుకోవడం ఎలా?


డి. మోహన రావు

దాదాపు 800 కోట్ల మంది ప్రజల ఆకలి తీర్చి, భద్రత కల్పించి, ఆరోగ్యాన్ని కాపాడి, జీవనోపాధిని ప్రసాదించే శక్తి సారవంతమైన నేలలకే ఉంది. మనకు జీవనాధారమైన ఈ నేల తల్లికి ఇప్పుడు ప్రమాదం పొంచి ఉంది. ప్రకృతి వైపరీత్యాలతో పాటు, మన స్వయం కృతాపరాధం వల్ల ఈ నేలల్లో తీవ్ర మార్పులు చోటు చేసుకొని నేలలు ఎడారిగా మారి, కరువులు విలయతాండవం చేసే అవకాశాలున్నాయి. ఎడారీకరణ, కరువులు నేడు మనం ఎదుర్కొంటున్న అతి పెద్ద పర్యావరణ సవాళ్లు. ఐక్యరాజ్యసమితి సమాచారం ప్రకారం, గత దశాబ్దంలో ఎడారీకరణ తీవ్రత 35 రెట్లు పెరిగింది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సెకనుకు సుమారు నాలుగు ఫుట్‌బాల్ మైదానాల విస్తీర్ణంలో సారవంతమైన భూమి క్షీణిస్తోంది. 2040 నాటికి 25శాతం మంది పిల్లలు నీటి కొరతను ఎదుర్కోవాల్సి వస్తుందని, 2050 నాటికి ప్రపంచ జనాభాలో 75 శాతం మంది కరవులకు గురవుతారని నివేదికలు చెబుతున్నాయి. మన దేశ భూభాగంలో దాదాపు 32శాతం క్షీణించింది,25శాతం ఎడారీకరణకు గురవుతోంది. 2015 నుండి 2019 మధ్యలో మనదేశంలో 30.51 మిలియన్ హెక్టార్ల నేల క్షీణించింది. 2019 నాటికి 9.45 శాతానికి పెరిగింది. యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్ టు కాంబాట్ డెసర్టిఫికేషన్ నివేదిక ప్రకారం, మనదేశ భూభాగంలో 36.8శాతం కరువు ప్రభావిత ప్రాంతంగాఉంది. 85.44 కోట్లు (83.85శాతం) భారత జనాభా కరువు పరిస్థితులకు గురయ్యారని ఈ నివేదిక పేర్కొంది. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం, ప్రతీ సంవత్సరం 12మిలియన్ హెక్టార్ల విస్తీర్ణం కరవులు, ఎడారీకరణ కారణంగా నష్టపోతోంది. దీనివల్ల నిమిషానికి ఇరవై మిలియన్ టన్నుల ధాన్యం కోల్పోయినట్లే నని అంచనా. రాష్ట్రాల వారీగా చూస్తే, ఆంధ్రప్రదేశ్‌లో 14.35 శాతం,తెలంగాణలో 31.40 శాతం భూములు నిరుపయోగంగా మారాయి. రాజస్థాన్‌లో 21.23 మిలియన్ హెక్టార్లభూమి ఎడారిగా మారింది. అహ్మదాబాద్‌లోనిభారత స్పేస్ అప్లికేషన్ సెంటర్ రూపొందించిన 'ఎడారీకరణ, భూసార క్షీణత అట్లాస్' ప్రకారం దేశంలో భూసార క్షీణత, ఎడారీకరణ సుమారు 97.84 మిలియన్ హెక్టార్లుగా తేలింది. దేశంలోని మొత్తం 29రాష్ట్రాలకు గాను 26 రాష్ట్రాల్లో గత పదేళ్లలో ఎడారి ప్రాంతం గణనీయంగా పెరిగింది. మిజోరాంలో ఎడారీకరణ వేగంగా పెరుగుతోంది. నేల కోత లేదా క్షీణత ముఖ్యంగా వర్షపు తుఫానుల వల్ల సంభవిస్తుంది. వర్షపాతం రిల్ కోత, గల్లీ కోత, షీట్ కోత, స్ప్లాష్ కోత వంటి అనేక రకాల నేల కోతలకు దారితీస్తుంది. మానవ కార్యకలాపాలు మరొక ప్రధాన కారణం. ముఖ్యంగా సహజ వృక్షసంపదను తొలగించడం, సున్నితమైన భూముల్లో నిరంతరం సాగు చేయడం, నీటిని సమర్థవంతంగా వినియోగించుకోక పోవడం,పశువులు పచ్చిక బయళ్లను పూర్తిగా మేసివేయడం వల్ల నేల బహిర్గతమైకోతకు గురవుతుంది. అటవీనిర్మూలన, పట్టణ విస్తరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, వెలికితీత పరిశ్రమలు, రసాయనిక ఎరువుల అధిక వినియోగం,అక్రమ మైనింగ్, పారిశ్రామిక కాలుష్యం నేలక్షీణతకు దోహదపడుతున్నాయి. 2050నాటికి ప్రపంచ జనాభాలో మూడొంతుల మంది కరవులకు లోనవుతారు. కరువు కారణంగా 2050 నాటికి 21.6కోట్లమంది ప్రజలు వలస వెళ్లవలసి వస్తుంది. ఇది కేవలం నీటికొరత, ఆహార అభద్రతకే దారితీయదు, అనారోగ్యాలతో పాటు పేదరికం,నిరుద్యోగానికి కూడా దారి తీస్తుంది. ఈ ప్రమాదాన్ని గుర్తించి భారతదేశం తనజాతీయ లక్ష్యాన్ని సాధించే దిశగా వేగంగాఅడుగులు వేస్తోంది. 2030 నాటికి భూసారం క్షీణించిన 26మిలియన్ హెక్టార్ల భూమిని పునరుద్ధరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. గుజరాత్‌లోనిబన్నీ ప్రాంతంలోగల 'రాన్ ఆఫ్ కచ్'లో చేపట్టిన భూమి పునరుద్ధరణ విజయవంతమైన ఉదాహరణగా నిలుస్తుంది. సాధారణ అడవులతో పాటు మడఅడవులను కూడా కాపాడాలి. కొత్తగా మొక్కలను పెంచాలి. వర్షపునీరు నదులు, సముద్రాలలో వృధాకాకుండా చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలు చేపట్టాలి. నీటి వనరులను సంరక్షించాలి. భూసారపరిరక్షణ, జీవ వైవిధ్యం పెంపుతోపాటుగా వ్యవసాయ భూములలో నిర్మాణాలుచేపట్టరాదు. పట్టణాలలో అధిక అంతస్తులగృహాలను నివారించాలి. ఈ సమస్యను మనం తీవ్రంగా పరిగణించాలి. •

# పాఠశాల విద్యావ్యవస్థే జాతీయ సమైక్యతకు పునాది

దాడిశెట్టి శ్యామ్ కుమార్

దేశంలో మానవజాతిని కలవరపెడుతున్న హింసాత్మక సంఘటనలు అనాలోచిత మూర్ఖపు అనాగరిక దుశ్చర్యలు,మానవీయ సంబంధాల మధ్య పెరిగిపోతున్న అగాధం, మంచులా కరిగిపోతున్న ఆత్మీయతలు, మితిమీరిన హింస ప్రవృత్తి, అంతర్గతంగా దేశభద్రతకు విఘాతం కలిగించే స్వార్థపూరిత దేశద్రోహులు ఇలా చెప్పుకుంటూ పోతుంటే అనేకం. ఇటీవల కాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాం పర్యాటక ప్రదేశంలో జరిగిన నీచమైన మతోన్మాద ఉగ్రవాదం దేశాన్ని కలవర పెట్టింది. హింసాత్మక సంఘటనకు పాల్పడేపరాయి దేశ ఉగ్రవాదులకు సహకరించేటువంటి స్వదేశీయ దుర్మార్గులు కొందరు స్థానికులై దేశభక్తి, మానవీయ విలువలు కోల్పోయి,ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించడం అహేతుకమైన చర్యగా అభివర్ణించవచ్చు. భారతదేశంలో పుట్టి పెరిగి దేశ అభివృద్ధిని కాంక్షించే ఆలోచనలు వీడి పరాయి దేశపు చెప్పుచేతల్లో దేశ రహస్యాలను తీసుకెళుతున్న వ్యక్తులు చదువుకున్నవాళ్లే కావడం శోచనీయం. ఈ క్రమంలో భారతదేశంలో దేశభక్తి జాతీయ సమైక్యత వాదం ఆవశ్యకత ఏమైపోతున్నట్టు అనే సందేహాలు కలగకమానవు. తరం మారుతున్నా భారతజాతి స్వరం ఐక్యతరాగం స్వదేశం మీదఉన్న మమకారం ఎన్నటికీ వీడొద్దనే భావన కలిగిన ఆశావాదులు లేకపోలేదు. నేటి బాలలు రేపటి భారత పౌరులుగా భారత సమాజ నవనిర్మాణానికి పునాదులుగా,మానవతా విలువలను మానవీయ కోణాలను విద్యతోపాటు దేశభక్తిని సమాంతరంగా నేర్పించాల్సిన ఆవశ్యకత ఈ తరం విద్యాబోధకుల మీదనే ఆధారపడి ఉంది అనడంలో అతిశక్తి లేదు. భారత జాతీయ సమైక్యత వాదాన్ని దేశభక్తిని విద్యార్థి దశ నుండే విద్యార్థుల మనసు అంచుల్లోకి చొచ్చుకుపోయేలా సమాజంలో ఆదర్శవంతమైన భావి పౌరులుగా తీర్చిదిద్దడంలో నిపుణులుగా నేర్పులుగా బోధకులే కీలకపాత్ర పోషిస్తారనే వాదనలు బలంగా వినిపిస్తుంటాయి. పాఠశాలల్లో విద్యార్థుల్లో నైతిక విలువలతో కూడిన దేశభక్తి సమైక్యతవాదం లౌకికవాదానికి లోబడి భారత సమాజంలో చట్టాలు సమాజంపై బాధ్యత విలువలను గుర్తించే విధంగా, జీవన విధానాలను విద్యార్థి దశ నుండే అనుసరించే విధంగా ఉపాధ్యాయులు తర్ఫీదూ ఇవ్వడానికి పాఠశాలలు కేంద్ర బిందువుగా ఉండి తీరాల్సిందే. దేశ భవిష్యత్తు భారత నవ నిర్మాణంకు పటిష్టమైన పునాదులుగా నేటి విద్యార్థులను తిరుగులేని భావి పౌరులుగా తీర్చిదిద్దాల్సిందే. అందుకే దేశం పట్ల బాధ్యత కలిగిన వ్యక్తులుగా దేశ భద్రతకు నిబద్ధత కలిగిన దేశభక్తులుగా తయారు చేయడానికి సమైక్యతవాద భావానికి బీజం పడేది పాఠశాల స్థాయిలోనే. కాబట్టి విద్యా వ్యవస్థలు దేశ సమాజ నవనిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తాయనే వాదనలు బలంగా వినిపిస్తుంటాయి. పహల్గాం ఉగ్రవాద దాడి అనంతరం తీగ లాగితే డొంకంతా కదిలినట్లు ఉగ్రముఖలకు సహకరించిన కొందరు వ్యక్తులు స్వదేశంలోని పుట్టి పెరిగిన వారు కావడం గమనార్హం. దేశ ద్రోహానికి పాల్పడుతున్న



ఇలాంటి వారి జాబితా చూస్తే అసహ్యం వేస్తుంది. జాతీయ భద్రతను పణంగా పెట్టి ఉగ్రవాదులకు సహకరిస్తున్న వ్యక్తులు బాల్య దశ నుండి సరైన దిశ నిర్దేశం లేక మానవీయ కోణంలో ఆలోచించే ధోరణి తగ్గిపోవడం, హానికరమైన కనికరం లేని కఠినత్వ మనస్తత్వాలతో కొందరు క్రూరంగామారి దేశభక్తి జాతీయ సమైక్యత వాదాన్ని మరిచి క్షమించరాని దోషులుగా మిగిలిపోతున్నారు. జరిగే నష్టం జరిగిన తర్వాత ఏమి తమకు సంబంధం లేదన్నట్లుగా సమాజంలో చలామణి కావడానికి ప్రయత్నిస్తుండడం క్షమించరాని నేరమేఅవుతుందని విశ్లేషకులలో అభిప్రాయం లేకపోలేదు. తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయులు విద్యార్థుల జీవనగమనంలో విద్యతోపాటు భవిష్యత్తు సమాజ నిర్దేశికత ఆలోచన విధానాలను ప్రతిబింబించేలా ప్రేరణగా నిలుస్తారు. ప్రాథమిక పాఠశాల బాల్యదశలో విద్యార్థుల ఆలోచన విధానానికి బీజం పడుతుంది. పరిసరాల్లో జరుగుతున్న విషయాలపై ఆసక్తి ఈ దశలోనే పెరుగుతుంది. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఆవశ్యకత ఉపాధ్యాయులపై ఎంతైనా ఉంటుంది. ఈ దశలోనే విద్యతోపాటు విద్యార్థుల మనసులో మానవతా విలువలు మానవతాకోణంలో ఆలోచన విధానాలు దేశభక్తి జాతీయ సమైక్యత నైతిక విలువలతో కూడిన జీవన విధా నాలపై అవగాహన కల్పించవలసిందే. నేర ప్రవృత్తిని నిరోధించే విధంగా హింసకు తావులేని ఆదర్శవంతమైన జీవన విధానాలను జీవనగమ్యాన్ని నేర్పించాల్సిన బాధ్యత బోధకులపై ఉంటుందన్న భిన్న వాదన లేకపోలేదు. విద్యావ్యవస్థలో నేర్చుకున్నటువంటి సభ్యత సంస్కారం సరైన భావనతో ఉండే ఆలోచనలకు ఆస్కారం ఉంటుంది. సమాజంలో సరైన దిశా నిర్దేశం లేక కొన్నిసార్లు అనాలోచిత నిర్ణయాలతో కొందరు ప్రభావితం అవుతుంటారనే భిన్నవాదనలు సమాజంలో లేకపోలేదు. ఇలాంటి ధోరణి అరికట్టడానికి కేంద్ర బిందువుగా పాఠశాల విద్యావ్యవస్థ ప్రత్యేకత సంతరించుకోవాలి. విద్యావ్యవస్థలో నాణ్యమైన విద్యతోపాటు మానవీయ కోణంలో విలువైన జీవన విధానాలను విద్యార్థుల మనసులో నింపవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. బాల్యంనుండి మంచి దేశ పౌరులుగా తయారు చేయడానికి వీలైతే ఉపాధ్యాయులు పోలీసు వ్యవస్థలు సమన్వయంగా, పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన జీవన విధానాలను ప్రతిబింబించేలా పూర్తిస్థాయిలో మనసులో పదిలపరిచే సన్నివేశాలతో తరచుగా సమావేశాల్లో విద్యార్థులను భాగస్వామ్యం చేసుకుంటూపోతే, దేశ భావిభారత పౌరులుగా హింసకు తావులేని ఆదర్శవంతమైన జీవన ప్రమాణాలు కలిగిన ఆలోచన ధోరణి ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థులు అందుకోడానికి ఆస్కారం ఉంటుందేమో. మంచి ఆదర్శవంతమైన వ్యక్తిత్వానికి పదునుపెట్టే విధంగా పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు ఉన్నతంగా ఆలోచించే విధానానికి ఉపాధ్యాయులు ప్రేరణగా నిలుస్తారనే భావన సమాజంలో దృఢంగా వినిపిస్తుంటుంది. బోధకులు విద్యార్థుల్లో బాల్య దశనుండే నేర ప్రవృత్తి కలిగిన ఆలోచనలను పూర్తిగా తొలగించేందుకు ప్రయత్నించాలి. అవసరమైతే విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించి వాటి అనర్థాలను తెలియజేయాలి. అందుకు విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు సరైన దిశ నిర్దేశాన్ని విద్యార్థులకు చేయాలి. ఏదేమైనప్పటికీ ఉపాధ్యాయులు విషయ బోధనతో సమాంతరంగా విద్యార్థులకు పటిష్టమైన దేశభక్తి దేశ సమగ్రత జాతీయ సమైక్యత భావనలపై తిరుగులేని మనస్తత్వం విద్యార్థులకు కలిగించేలా, నేర ప్రవృత్తి చెడల వాట్లకు బానిసలు కాకుండా సమగ్రమైన జీవన విధానాన్ని కొనసాగించడానికి విద్యార్థులకు మంచి సంధానకర్తలుగా వ్యవహరిస్తూ, సమాజంలో బాధ్యతగల భారతదేశ బావి పౌరులుగా తీర్చిదిద్దడానికి కేంద్ర బిందువుగా ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారు అనడంలో సంశయం లేదు. •

# ఎవరి మధ్యవర్తిత్వం అక్కర్లేదు..



### అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు స్పష్టంచేసిన ప్రధాని మోడీ

## జి-7 సదస్సు నేపథ్యంలో ఫోన్‌లో మాట్లాడుకున్న ఇరువురు నేతలు

**న్యూఢిల్లీ, జూన్ 18:** జమ్మూ కాశ్మీర్ అంశంపై పాకిస్థాన్‌తో జరిపే చర్చల్లో మూడో పక్షం మధ్య వర్తిత్వం అవసరం లేదని.. అలా జరగాలని తాము కోరుకోవడం లేదని భారత్ కుండ బద్దలుకొట్టింది. ఈ విషయాన్ని యుఎస్ అధ్య క్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ప్రధాని నరేంద్రమోడీ స్పష్టం చేశారు. ఈ మేరకు భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ బుధవారం న్యూఢిల్లీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడిం చారు. జి-7 సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోడీ కెనడా వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా యుఎస్ అధ్యక్షుడు ట్రంప్‌నకు జమ్మూ కాశ్మీర్ అంశంపై ఫోన్ ద్వారా ప్రధాని మోడీ స్పష్టం చేశారని ఆయన వివరించారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో కాల్పుల విరమణ ఒప్పందాన్ని తొలుత తెరపైకి పాకిస్థాన్ తీసుకువచ్చిందని ట్రంప్‌నకు ప్రధాని మోడీ గుర్తు చేశారు. మంగళవారం రాత్రి ప్రధాని మోడీతో ట్రంప్ ఫోన్‌లో మాట్లాడారని చెప్పారు.

ఆ క్రమంలో ఆపరేషన్ సిందూర్‌పై ట్రంప్ వివరాలు అడిగినప్పుడు.. అందుకు సంబంధిం చిన అంశాలను ఆయనకు ప్రధాని మోడీ సోదాహరణగా వివరించారని పేర్కొన్నారు. ఆ క్రమంలో జమ్మూకాశ్మీర్ విషయంలో మూడో పక్షం, మధ్యవర్తిత్వాన్ని అంగీకరించే ప్రసక్తే లేదని ట్రంప్‌నకు మోడీ స్పష్టం చేశారన్నారు. తద్వారా భారత్, పాకిస్థాన్‌మధ్య పలు దఫా లుగా చర్చలుజరిపి.. ఇరుదేశాలమధ్య యుద్ధాన్ని తానే నిలువరించానంటూ ట్రంప్ చేస్తున్న ప్రకట నలకు ప్రధాని మోడీ బలమైన సమాధానం ఇచ్చినట్లు అయిందని విక్రమ్ మిస్రీ వివరించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రధాని మోడీ తొలిసారి జాతిని ఉద్దేశించి మాట్లాడుతూ.. పాకిస్థాన్‌తో చర్చలు జరిపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను నాశనంచేసి.. ఆ ప్రాంతాన్ని భారత్‌కు తిరిగి ఇవ్వాలని ఆయన స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 22వ తేదీ జమ్మూ కాశ్మీర్ అనంతనాగ్ జిల్లాలోని పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు మరణిం చారు. ఈ ఘటనకు తామే బాధ్యులమంటూ ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌పై భారత్ తీవ్ర ఆంక్షలు విధించింది. అదే తరహాలో పాకిస్థాన్ సైతం భారత్‌కు వ్యతిరేకంగా కీలకనిర్ణయాలు తీసు కుంది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త వాతావ రణం నెలకొంది. ఆ క్రమంలో పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను ఆపరేషన్ సిందూర్‌పేరిట భారత్‌సైన్యం దాడులు నిర్వహించి.. ధ్వంసం చేసింది. ఈ దాడుల్లో 100 మందికిపైగా ఉగ్రవాదులు మరణించారు. తర్వాత పాక్‌సైతం భారత్ భూభాగంలోకి క్షిపణులు, డ్రోన్లతో దాడులకు దిగింది. వీటిని భారత్ అడ్డుకున్న సంగతి తెలిసిందే.



## స్కూళ్లలో హిందీ తప్పనిసరి కాదు

### మహారాష్ట్ర సర్కారు వెనకడుగు

**ముంబై, జూన్ 18:** ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి చదివే పిల్లలందరికీ హిందీ విధిగా బోధించాలని ఇటీవల మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ నిర్ణయంపై రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. తప్పనిసరి అనే పదాన్ని నోటిఫికేషన్ నుంచి తొలగించింది. ప్రభుత్వ నిర్ణయంపై వ్యతిరేకత వ్యక్తమైన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

బుధవారం మహారాష్ట్ర పాఠశాలల విద్యాశాఖ ఓ ప్రకటనను విడుదల చేసింది. అందులో 'తప్పనిసరి' అనే పదాన్ని తొలగించింది. హిందీకి బదులు మరో భాషను ఎంచుకునే అవకాశం విద్యార్థులకు కల్పించింది. అయితే, ఆ భాష నేర్చుకోవాలనే తరగతిలో కనీసం 20 మంది విద్యార్థులు తప్పనిసరిగా ఉండాలని పేర్కొంది. అప్పుడే ఆ సబ్జెక్టు పాఠశాలలో అందుబాటులో ఉంటుందని స్పష్టం చేసింది. ఆ భాషకు సంబంధించిన ఉపాధ్యాయుడి నియామకం కుదరకపోతే ఆన్‌లైన్ ద్వారా తరగతులు జరుగుతాయని వెల్లడించింది.

జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి)లో భాగమైన త్రిభాషా సూత్రంలో భాగంగా దేశవ్యాప్తంగా విద్యార్థులు హిందీ, ఇంగ్లీషు, ఒక స్థానిక భాషను నేర్చుకోవాలని కేంద్రం పేర్కొంది. ఈ విధానాన్ని తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ద్విభాషా సూత్రానికి కట్టుబడి ఉంటామని, హిందీని బలవంతంగా రుద్దితే ఊరుకోబోమని డిఎంకె స్పష్టం చేసింది.

ఈ క్రమంలోనే హిందీని తప్పనిసరి చేస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుంది. దీనిపై 'మహారాష్ట్ర నవ నిర్మాణ్ సేన' (ఎంఎన్ఎస్) అధ్యక్షుడు రాజ్‌ఠాక్రేతోపాటు ఉద్ధవ్‌ఠాక్రే నుంచి కూడా తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ క్రమంలో దీనిపై పోరాడేందుకు ఠాక్రేలు ఏకం కానున్నారనే చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది.

## డ్రగ్స్ విక్రయిస్తున్న 8 మంది అరెస్టు

**హైదరాబాద్ జూన్ 18 ప్రభాతవార్త:** బెంగుళూరు నుంచి తక్కువ ధరలకు డ్రగ్స్ తీసుక రావడం ఎక్కువ ధరలకు ఎండిఎంఎ డ్రగ్స్‌ను అమ్మకాలు జరుపుతున్న ముఠా సభ్యులతోపాటు కొనుగోలు దారులను ఎస్‌టిఎఫ్‌బి టీమ్ సిబ్బంది పట్టుకున్నారు. వరాల దీక్షిత్, కొండబొయిన వరణ్ తేజ్ ఇద్దరు కలిసి బెంగుళూరు నుంచి తక్కువ ధరలకు ఎండిఎంఐ డ్రగ్స్‌ను తీసుకు వచ్చి, ఎక్కువ ధరలకు అమ్మకాలు జరుపు తుండగా ఎస్‌టిఎఫ్‌బి టీం సిఐ భిక్షా రెడ్డి, ఎస్ఐ బాలరాజు, సంధ్య సిబ్బంది కలిసి 6.34 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్‌ను పట్టుకు న్నారు. డ్రగ్స్‌ను కొనుగోలు చేయడానికి వచ్చిన భాషాపాగ ప్రవీణ్‌రాజ్, ఎండి అస్లామ్ హుస్సేన్, సంగ ప్రేమ్ సాయిలు కొనుగోలు సమయంలో పట్టుకున్నారు. వీరి వద్ద ఉన్న రెండు బైక్‌లను, ఐదు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న డ్రగ్స్‌ను, నిందితు లను అమీర్‌పేట్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్ప గించారు.

**1.248 కేజీల గంజాయి పట్టివేత**

ధూల్‌పేట్ బలరామ్ గల్లీలో గంజాయి అమ్మకాలు జరుపుతున్నారనే సమాచారం మేరనకు ఎస్‌టి ఎఫ్ఎ టీమ్ సిబ్బంది 1.248 కేజీల గంజా యిని పట్టుకున్నారు. ధూల్‌పేట్‌కు చెందిన నలుగురుపై కేసు నమోదు చేసినట్లు టీమ్ నంద్యాల అంజి రెడ్డి తెలిపారు. దుర్గేష్ సింగ్, గూలాబ్‌సింగ్, కాళీబాయిలను అరెస్టు చేశారు. రాజుసింగ్ అనే వ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలిపారు.

# ట్రంప్‌తో ఏం మాట్లాడారో మోడీ అఖిలపక్షానికి చెప్పాలి

## కాంగ్రెస్ ఎంపి జైరాం రమేష్



**న్యూఢిల్లీ, జూన్ 18:** అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ఏం మాట్లాడారో ప్రధానమంత్రి నరేంద్రమోడీ వివరించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. మూడు దేశాల పర్యటలన ముగించుకుని తిరిగి రాగానే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ వ్యాఖ్యలు చేశారు. 'పాకిస్థాన్ సైనికాధిపతి అసిమ్ మునీర్‌కు ట్రంప్ ఆతిథ్యం ఇవ్వడం భారత్ దౌత్య వ్యూహానికి పెద్ద దెబ్బ. పహల్గాం దాడికి ముందు రెచ్చగొట్టేలా ప్రకటనలు చేసిన మునీర్‌కు ట్రంప్ ఆతిథ్యంపై భారత్ అసంతృ ప్తిని టెలిఫోన్ సంభాషణలో మోడీ చెప్పి ఉండా ల్సింది. కార్గిల్ యుద్ధం తర్వాత రివ్యూ కమిటీ ఏర్పాటు చేసినట్లే పహల్గాంపై కూడా రివ్యూ కమిటీ ఏర్పాటు చేయాలి. అప్పట్లో కార్గిల్ యుద్ధం ముగిశాక ఏర్పాటు చేసిన రివ్యూ కమిటీకి ప్రస్తుత విదేశాంగ మంత్రి జైశంకర్ తండ్రి కె.సుబ్రమణ్యమ్ నేతృత్వం వహించారు. వాణిజ్య ఒప్పందం పేరుతో భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిర్చినట్లు అమెరికా అధ్యక్షుడు చేస్తున్న వ్యాఖ్యలను పార్లమెంట్‌లో ఖండించాలి' అని రమేశ్ కేంద్ర ప్రభుత్వానికి సూచించారు.

'ట్రంప్‌తో పాక్ సైన్యాధిపతి మునీర్ భోజనం చేయడం, అమెరికా పాకిస్థాన్‌ను భాగస్వామిగా పేర్కొనడం భారత్‌కు ఎదురుదెబ్బ. అలాగే కాల్పుల విరమణ కోసం ట్రంప్ మధ్యవర్తిత్వం వహించడంపై మే 10 నుంచి ప్రధాని మోడీ ఎందుకు మాట్లాడలేదు. ట్రంప్ 14సార్లు చేసిన కామెంట్స్‌పై ప్రధాని మోడీకి మౌనం వీడటానికి 37 రోజులు పట్టింది. ప్రధాని మోడీ తిరిగి వచ్చిన వెంటనే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి ట్రంప్‌తో 35 నిమిషాలు మాట్లాడిన విష యాలు అన్ని వివరించాలి. అలాగే ట్రంప్‌తో మోడీ చర్చించిన అన్ని విషయాలను చెప్పడానికి ప్రత్యేక పార్లమెంట్ సమావేశాన్ని నిర్వహించా లని మేం డిమాండ్ చేస్తున్నాం' అని జైరామ్ రమేశ్ అన్నారు.

అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ప్రధాని మోడీ ఫోన్ కాల్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా భారత్, పాక్ మధ్య ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదని ట్రంప్‌నకు స్పష్టం చేశారు. ఇప్పటివరకు మధ్యవర్తిత్వాన్ని అనుమతించలే దని, ఇక ముందు కూడా అలా జరగదని చెప్పారు. మరోవైపు ట్రంప్‌ను భారత్‌కు రావాలని మోడీ ఆహ్వానించారు. ఈ విషయాన్ని కేంద్ర విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు.



## అమర్‌నాథ్ యాత్రకు లైన్‌క్లియర్..

## యాత్రికుల భద్రతకు 'ఆపరేషన్ శివ'

### జూలై 1 నుంచి ఆగస్టు 10 వరకు 'నో ఫ్లయింగ్ జోన్'

### 50 వేల మంది బలగాలతో భారీ భద్రత

**శ్రీనగర్, జూన్ 18:** పవిత్ర అమర్‌నాథ్ యాత్రకు హాజరయ్యే యాత్రికుల భద్రత దృష్ట్యా జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అమర్‌నాథ్ పుణ్యక్షేత్రానికి వెళ్లే అన్ని మార్గాలను జూలై 1 నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు 'నో ఫ్లయింగ్ జోన్'గా ప్రకటిస్తూ కేంద్ర పాలిత ప్రాంత హోం శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ కాలంలో డ్రోన్లు, బెలూన్లు, ఇతర విమానయాన సాధనాల వినియోగంపై పూర్తి నిషేధం విధిం చింది. ఈ యేడాది అమర్‌నాథ్ యాత్ర జూలై 3న ప్రారంభమై ఆగస్టు 8న ముగియనుంది. భద్రతాపరంగా అత్యంత సున్నితమైన ఈ యాత్ర నేపథ్యంలో ఇంటెలిజెన్స్ ఏజెన్సీల నుంచి తీవ్రవాద ముప్పు పొంచి ఉందన్న హెచ్చ రికలు అందాయి. ముఖ్యంగా ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసరన్ మైదానంలో జరిగిన ఉగ్రదాడి, మే నెలలో భారత్-పాకిస్థాన్ మధ్య తలెత్తిన నాలుగు రోజుల సాయుధ ఘర్షణ తర్వాత ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు భద్రతా వర్గాలు వెల్లడిం చాయి. యాత్రికుల భద్రతను మరింత పటిష్టం చేసేందుకు భద్రతా దళాలు 'ఆపరేషన్ శివ'ను ప్రారంభించాయి. పహల్గాం, బల్తాల్ మార్గాల్లో యాత్రికులకు రక్షణ కల్పించడమే ఈ ఆపరేషన్ ముఖ్య ఉద్దేశం. ఇందులో భాగంగా సుమారు 50,000మంది పారామిలిటరీ సిబ్బంది, జమ్మూ కాశ్మీర్ పోలీసులతో కలిసి యాత్ర మార్గాల్లో ప్రతిరోజూ రోడ్ ఓపెనింగ్ ఆపరేషన్లు నిర్వహిస్తారు. మార్గమధ్యంలో పేలుడు పదా ర్థాలు, ఇంప్రొవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్‌లు (ఐఇడిలు) ఏమైనా ఉంటే గుర్తించి నిర్వీర్యం చేస్తారు.

ఈ యేడాది తొలిసారిగా యాత్రికుల కాన్వాయ్ కదలికల సమయంలో రక్షణగా జామర్లను కూడా మోహరించనున్నారు. ఇప్పటికే భద్రతా దళాలు నిర్దేశిత యాత్రా మార్గాలను తమ అధీనంలోకి తీసుకున్నాయి. కేంద్రపాలిత ప్రాంతం అంతటా అదనపు బలగాలను కూడా మోహరించారు. బహుళ అంచెల భద్రతా వ్యూహం, జామర్లు, మానవరహిత విమానాలపై ఆంక్షలు వంటి సాంకేతిక చర్యలతో ప్రతి యేటా హిమాలయ పుణ్యక్షేత్రానికి తరలివచ్చే వేలాది మంది యాత్రికుల భద్రత మరింత పటిష్టమవు తుందని అధికారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

## ఆ నాలుగు సబ్ వేరియంట్లవల్లే కరోనా వ్యాప్తి

**పుణే, జూన్ 18:** దేశవ్యాప్తంగా ఇటీవల మళ్లీ కరోనా వైరస్ కేసులు పెరుగుతున్న విషయం తెలిసిందే. తాజా పెరుగుదలకు ఒమిక్రాన్‌కు చెందిన నాలుగు ఉపరకాలే కారణమని పుణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (ఎన్ఐవి) వెల్లడించింది. జీనోమ్ సీక్వెన్సింగ్‌లో ఈ కొత్త ఉపరకాలను గుర్తించినట్లు పేర్కొంది. వ్యాక్సిన్ సామర్థ్యాలను అంచనా వేయడంలో తాజా ఫలితాలు దోహదం చేస్తాయని తెలిపింది. 'దేశవ్యాప్తంగా నమోదవుతున్న కేసుల నమూనా లకు జన్యుపదార్థ విశ్లేషణ నిర్వహించగా ఒమిక్రాన్‌కు సంబంధించి నాలుగు ఉప రకాలు వెలుగు చూశాయి. ఎల్ఎఫ్ 7, ఎక్స్ఎఫ్‌జి, జెఎన్ 1.16, ఎన్‌బి 1.8.1 వేరియంట్లుగా గుర్తించాం. తొలుత జెఎన్ 1.16 కారణంగా కేసులు పెరిగినప్పటికీ.. మే నుంచి ఎక్స్ఎఫ్‌జి వేరియంట్ ప్రభావం ఎక్కువగా ఉంది. ఎల్ఎఫ్ 7, ఎల్‌పి 81.2లు కలిసి ఎక్స్ఎఫ్‌జిగా రూపాంతరం చెందాయి' అని ఎన్ఐవి పుణే డైరెక్టర్ డాక్టర్ నవీన్‌కుమార్ వెల్లడించారు. కొత్త వేరియంట్లను ఎప్పటికప్పుడు వేరుచేస్తూ జీనోమ్ సీక్వెన్సింగ్ చేపడుతున్నామని చెప్పారు. ఏప్రిల్ రెండోవారం నుంచి దేశంలో కరోనా వైరస్ కేసులు వెలుగు చూడడం మొదలైంది. కేంద్ర ఆరోగ్య శాఖ గణాంకాల ప్రకారం.. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 6,486 కొవిడ్ -19 క్రియాశీల కేసులు ఉన్నాయి. జనవరి 1 నుంచి ఇప్పటివరకు 113మంది ప్రాణాలుకోల్పోయారు.

# అమ్మదాబాద్ మృతదేహాలు 163 గుర్తింపు

**అహ్మదాబాద్, జూన్ 18:** ఎయిరిండియా బోయింగ్ విమానానికి అహ్మదాబాద్‌లో ప్రమాదం వాటిల్లిన అయిదురోజుల తర్వాత 163 మృతదేహాల గుర్తింపు ప్రక్రియ పూర్త యింది. దీనికోసం డిఎన్ఎ పరీక్షలపై ఆధార పడిన విషయం తెలిసిందే. 124 భౌతిక కాయాలను కుటుంబసభ్యులకు అప్పగించారు. విమానంలో ఉన్న 242 మందిలో ఒక్కరు మినహా అందరూ, బయట మరో 29 మంది ఈ ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ నెల 12న బిజె వైద్య కళాశాల హాస్టల్ భవనంపై విమానం కుప్పకూలి, మంటలు చెల రేగడంతో అందులోని విద్యార్థులు భయాందో ళనకు గురికావడంపై మరో వీడియోలో వెలుగులోకి వచ్చింది. ప్రాణాలు కాపాడుకు నేందుకు కొందరు విద్యార్థులు రెండు, మూడు అంతస్తుల్లోని బాల్కనీల నుంచి బెడ్‌షీట్లు, తాళ్లసాయంతో కిందకి దూకడం అందులో కనిపించింది. భవనానికి ఒకవైపు భారీగా మంటలు చెలరేగగా మరోవైపు నుంచి వీరు కిందకి దూకుతున్నట్లు వీడియోలో ఉంది. ప్రమాద బాధితులకు అవసరమైన న్యాయ సాయం అందించడానికి గుజరాత్ రాష్ట్ర న్యాయ సేవల సంస్థ ముందుకు వచ్చింది. మానసిక చికిత్స అవసరమైనా తగిన ఏర్పాట్లు చేస్తామని తెలిపింది. సభర్వాల్ సేవల్ని గుర్తుచేసుకున్న సహచరులు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఎయిరిండియా పైలట్ సుమీత్ సభర్వాల్‌కు ముంబయిలో అంత్యక్రియలు నిర్వహించారు. 35 ఏళ్లుగా పనిచేస్తూ ఎంతోమందిని ఆయన తీర్చిదిద్దారని సహచరులు చెమర్చిన కళ్లతో గుర్తు చేసుకున్నారు.

మృతిచెందిన సిబ్బందిలో మరికొందరి అంత్యక్రి యలు కూడా పూర్తయ్యాయి. ప్రమాదంపై విచా రణ చేపట్టిన బృందం మూడు నెలల్లో నివేదిక సమర్పించనుందని పౌరవిమానయాన శాఖ సహాయమంత్రి మురళీధర్ మొహోల్ తెలిపారు. ఎయిరిండియా వద్దనున్న 34 బోయింగ్ - 787 డ్రీమ్‌లైనర్ విమానాల్లో 12 వాటికి తనిఖీలు పూర్తయ్యాయని, వాటిలో ఎలాంటి లోపాలు బయటపడలేదని పుణెలో విలేకరుల సమావేశంలో తెలిపారు.




## పాకిస్థాన్‌లో బాంబు పేలుడు

# పట్టాలు తప్పిన జాఫర్ ఎక్స్‌ప్రెస్

**ఇస్లామాబాద్, జూన్ 18:** పాకిస్థాన్‌లో రైల్వే ట్రాక్‌పై బాంబు పేలుడు సంభవించింది. దీంతో అటుగా వెళ్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. స్థానిక మీడియా ఈ విషయాన్ని ధ్రువీకరించింది. బుధవారం సింధ్ ప్రావిన్స్‌లోని జకోబాబాద్ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. దీని కారణంగా మూడు అడుగుల గుంత పడిందని పోలీసులు తెలిపారు. రైలు మార్గంలో ఐఇడి బాంబు అమర్చడం వల్ల పేలుడు సంభవించినట్లు తెలుస్తోంది. పేలుడు నేపథ్యంలో క్వెట్టా నుంచి పెషావర్‌కు వెళ్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌లోని ఆరు బోగీలు పట్టాలు తప్పాయి. ఈ ప్రమాదానికి సంబంధించిన మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

కాగా.. ఇదే రైలు మార్చిలో హైజాక్‌కు గురైన సంగతి తెలిసిందే. పాక్‌లోని వేర్పాటువాద బలోచ్ మిలిటెంట్లు ఈ రైలును హైజాక్ చేశారు. అందులోని వందలాది మందిని బందీలుగా తీసుకొన్నారు. ఈ క్రమంలో వారిని రక్షించడానికి వెళ్లిన పాక్ భద్రతాధికారిని కూడా హతమా ర్చారు. ఆ తర్వాత పాక్ అధికారులు ఆపరేషన్ చేపట్టి బందీలను విడిపించారు.

## సోదరుడి అంత్యక్రియల్లో పాల్గొన్న రమేష్ విశ్వాస్!

**అహ్మదాబాద్, జూన్18:** అహ్మదాబాద్ ఘోర విమాన ప్రమాదం ఘటనలో మృత్యుంజ యుడిగా నిలిచిన ఏకైక వ్యక్తి రమేశ్ విశ్వాస్ కుమార్ స్వల్పగాయాలతో ఆసుపత్రిలో చేరిన అతడు డిశ్చార్జ్ అయ్యాడు. ఆ వెంటనే అతడు తన సోదరుడి అంత్యక్రియల్లో పాల్గొన్నాడు. ఈ దృశ్యం నెట్టింట ఎమోషనల్‌గా మారింది. ఇదే విమానంలో అతడితో పాటు ప్రయాణించిన అతడి సోదరుడు అజయ్ ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. విశ్వాస్ కుమార్ మంగళ వారంరాత్రి ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యాడు.



డిఎన్ఎ పరీక్షలు పూర్తయిన తరువాత అతడి సోదరుడి మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అధికారులు అందించారు. యుకె నుంచి ఇప్ప టికే అతడి బంధువులు ఇక్కడికి చేరుకున్నారు. డయ్యూకు చెందిన విశ్వాస్, అజయ్ తమ కుటుంబసభ్యులతో గడిపిన అనంతరం లండన్‌కు వెళుతుండగా ఈ విమాన ప్రమాదం చోటుచేసుకుంది. బుధవారం డయ్యూలో అజయ్ అంత్యక్రియలు నిర్వహించారు. అతడు సోదరుడి పాడె మోస్తున్న వీడియోలు పలువురిని కంటతడి పెట్టించాయి. ఈ విమాన ప్రమాదంలో బతికి బయటపడ్డ రమేష్ విశ్వాస్‌ను ఆసుపత్రిలో ప్రధాని మోడీ పరామర్శించిన విషయం తెలిసిందే.

## బీహార్‌లో పిడుగుల బీభత్సం 14 మంది మృతి

**పాట్నా, జూన్ 18:** బీహార్‌లో వరుసగా పిడుగులు పడటం అక్కడి ప్రజలను ఆందోళనకు గురిచే స్తోంది. ఈదురుగాలులు, ఉరుములు మెరుపు లతో కూడిన పిడుగులు భయపెడుతున్నాయి. గత 24గంటల్లో 6 జిల్లాల్లో 14 మంది పిడు గుల కారణంగా మరణించినట్లు బీహార్ సిఎం నితీశ్‌కుమార్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 4 లక్షల పరిహారం ప్రకటించారు. బక్సర్‌లో నలుగురు, వెస్ట్ చంపారన్‌లో ముగ్గురు, కటిహార్‌లో ఇద్దరు, కైమూర్‌లో ఒకరు, లక్మీసరాయ్‌లో ఇద్దరు, సీతామర్హిలో ఒకరు పిడుగులు కారణంగా మరణించారు. మృతుల కుటుంబాలకు సిఎం సానుభూత తెలిపారు.

## భారత్ వ్యోమగామి శుభాంశు శుక్లా

# అంతరిక్ష యాత్ర మళ్లీ వాయిదా!



**న్యూఢిల్లీ, జూన్18:** భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర మరోసారి వాయిదా పడింది. జూన్ 19న రోదసి యాత్ర ఉంటుందని తొలుత ఇస్రో తెలిపినప్పటికీ అది 22కు వాయిదా పడింది. ఇప్పటికే సాంకేతిక కారణా లతో యాక్సియం-4 ప్రయోగం పలుమార్లు వాయిదా పడిన సంగతి తెలిసిందే. ఈ మిషన్ కోసం ఉపయోగిస్తున్న ఫాల్కన్ - 9 రాకెట్‌లో ద్రవ ఆక్సిజన్ లీక్ అవుతున్నట్లు అధికారులు గుర్తించడంతో ఈ నెల 11న జరగాల్సిన ప్రయోగాన్ని వాయిదా వేశారు. ఆ సమస్య పరిష్కారమైనట్లు తెలిపిన ఇస్రో 19న రోదసి యాత్ర ఉంటుందని వెల్లడించింది. అయితే తాజాగా మరోసారి వాయిదా పడినట్లు ఇస్రో తెలిపింది. ప్రయోగ తేదీపై ఇస్రో బృందం యాక్సియం స్పేస్‌తో సుదీర్ఘ చర్చలు జరిపింది. ప్రయోగ సంసిద్ధతపై నాసా, స్పేస్ ఎక్స్‌తో యాక్సియం స్పేస్ సంప్రదింపులు జరిపింది. ఇటీవల చేపట్టిన మరమ్మతులు, వాతావరణ పరిస్థితులు, సిబ్బంది ఆరోగ్యపరిస్థితిని పరిగణనలోకి తీసుకుని జూన్22ను తదుపరి ప్రయోగ తేదీగా యాక్సియం స్పేస్ వెల్లడించింది అని ఇస్రో తెలిపింది. యాక్సియం - 4 కింద మరో ముగ్గురు ఆస్ట్రోనాట్లతో కలిసి శుభాంశు రోదసియాత్ర చేపట్టనున్నారు. అమెరికాకు చెందిన వాణిజ్య అంతరిక్ష సంస్థ యాక్సియం స్పేస్ ఈ మిషన్‌ను నిర్వహిస్తోంది. ఇస్రో, అమెరికా అంతరిక్ష సంస్థ, ఐరోపా అంతరిక్ష సంస్థలు ఇందులో భాగస్వామ్యం వహిస్తున్నాయి. ఈ స్పేస్ కాప్సూల్‌ను ఫాల్కన్ -9 రాకెట్ నింగిలోకి మోసుకెళుతోంది. ఇందులో శుభాంశు మిషన్ పైలట్ బాధ్యతలు నిర్వహిస్తారు. ఈ ప్రయోగం తొలుత మే 29న జరగాల్సి ఉంది.

అయితే వాతావరణం అనుకూలించకపోవడం, సాంకేతిక సమస్య తలెత్తడం వంటి కారణాలతో పలుమార్లు వాయిదా పడుతోంది. ఇక, భూమి నుంచి బయల్దేరిన 28 గంటల తర్వాత ఈ వ్యోమనౌక అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంతో అనుసంధానమవుతుంది. శుభాంశు బృందం అక్కడే 14 రోజుల పాటు ఉంటుంది. భారరహిత స్థితిలో పలు ప్రయోగాలు నిర్వహించడంతో పాటు ప్రధాని మోడీ, పాఠశాల విద్యార్థులు ఇతరులతో ముచ్చటిస్తారు.

## జమ్మూకాశ్మీర్‌లో తిరిగి ప్రారంభమైన పర్యాటకం!

**శ్రీనగర్, జూన్18:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత జమ్మూకాశ్మీర్‌లో మూతబడిన పలు పర్యాటక ప్రదేశాలు, ఉద్యానవనాల్లో తిరిగి కోలాహలం నెలకొంది. పర్యాటకులు, స్థానికులు వీటిని సందర్శించి ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జమ్మూకశ్మీర్‌లో మొత్తం 16 పార్కులను తిరిగి ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. ఉద్యాన వనాలను సంరక్షించేందుకు, భద్రతను పెంపొందించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. మొదటి విడతలో పహల్గాంలోని బేతాబ్ లోయ సహా ఎనిమిది పార్కులు, రెండో విడతగా



జమ్మూలోని ఎనిమిది ఉద్యానవనాలను తిరిగి ప్రారంభించినట్లు చెప్పారు.

## కుప్పం ఘటన మీ దుర్మార్గపు పాలన ఫలితమే - మాజీ సిఎం జగన్

**విజయవాడ,జూన్ 18,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అరాచకశక్తులకు అండగా నిలుస్తున్నారని మాజీ సీఎం జగన్ ఆరోపించారు. రాష్ట్రంలో స్త్రీలపై దాడులు అరాచకాలు పెరిగాయన్నారు. వీటిని ముఖ్యమంత్రి, హోంమంత్రి, విద్యామంత్రి పక్కదోవ పట్టిస్తున్నారన్నారు. ఇది నేరస్తులకు అవకాశంగా మారి అరాచకాలకు పాల్పడుతున్నారన్నారు. చివరికి సీఎం చంద్రబాబు ప్రాతినిథ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో ఒక మహిళను చెట్టుకు కట్టేసి, హింసించిన ఘటన మీ దుర్మార్గపు పరిపాలన ఫలితమే' అని ముఖ్యమంత్రి చంద్రబాబుపై మాజీ సిఎం జగన్ మంగళవారం'ఎక్స్' వేదికగా విమర్శలు గుప్పించారు. నారాయణపురం గ్రామంలో తిమ్మరాయప్ప అనే కూలీ అప్పు చెల్లించలేదనే కారణంతో అతడి భార్య శిరీషను మీ పార్టీ కార్యకర్త చెట్టుకు కట్టేసి హింసించాడు. మీ హయాంలో జరిగిన అనేక దారుణమైన ఘటనల్లో ఇదొకటి అని జగన్ మండిపడ్డారు. రాష్ట్రంలో అరాచకాలను అణచివేసి, ప్రజలకు భరోసా ఇవ్వాలన్నారు

## రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్ర మాసోత్సవాలు.. పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు

**విజయవాడ జూన్ 18 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర మాసోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు యోగాంధ్రలో పాల్గొన్నారు. యోగాపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పర్యాటక ప్రదేశాల్లో కలెక్టర్లు, అధికారులు కార్యక్రమాలు నిర్వహించారు. రేవుపోలవరం తీరంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో హోంమంత్రి అనిత పాల్గొన్నారు. గండికోట ముఖద్వారం వద్ద ఐదు వేల మందితో యోగాసనాలు ప్రదర్శించారు. ఇక చిన్నచిన్న గ్రామాల్లో సైతం యోగాంధ్రను నిర్వహిస్తున్నారు.

## డా.బి. ఆర్ అంబేద్కర్ గురుకులాల్లో 6,7,8,9 వ తరగతుల్లో మిగిలిన సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం..

**విజయవాడ,జూన్ 18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 6,7,8,9 వ తరగతుల్లో మిగిలిన సీట్ల అడ్మిషన్ల కోసం ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నాం. ఈ నెల 19నుంచి ఆయా పాఠశాలల్లో ఈ ధరఖాస్తులు స్వీకరిస్తారు. ధరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఈ నెల 25వ తేదీ (25 జూన్ 2025 )పరీక్ష నిర్వహించడం జరుగుతుంది. ఎస్సి, ఎస్టీ, బీసీ వెనుకబడిన వర్గాల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీల వివరాలు .6 వ తరగతి 3,095 7 వ తరగతి 1255 8 వ తరగతి 88 9 వ తరగతి 875 ఇలా ఉన్నాయి.

### జనగణనతో పాటు కులగణన షెడ్యూల్ గెజిట్ ప్రచురణపై కేసన హర్షం

**విజయవాడ, జూన్ 18, ప్రభాతవార్త :** దేశ వ్యాప్తంగా జనగణనతో పాటు సమగ్ర కులగణన జరిపేలా షెడ్యూల్ ప్రకటించి ఈనెల 16 న కేంద్ర ప్రభుత్వం ప్రచురించినందుకు ఏపి బిసి సంక్షేమ సంఘం రాష్ట్రాధ్యక్షులు కేసన శంకరరావు హర్షం వ్యక్తం చేశారు.



చిన్నారుల చేత అక్షరాలు దిద్దిస్తున్న ఎమ్మెల్యే

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో సామూహిక అక్షరాభ్యాసం

### చిన్నారులచే ఓనమాలు దిద్దించిన నాయకులు

**శ్రీకాళహస్తి,జూన్ 18 ప్రభాతవార్త** రాష్ట్ర దేవాదాయశాఖ గత కొన్ని సంవత్సరాలుగా ప్రధాన దేవాలయాల్లో ప్రభుత్వ బడులు ప్రారంభించినపుడు విద్యార్థులకు అక్షరాలను దిద్దించే కార్యక్రమాలను నిర్వహించుటకు ఆదేశించారు. ఈ నేపథ్యంలో వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన ఆలయంలో క్షేత్రపాలకుడుగా భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న గురుదక్షిణామూర్తి ఆలయం ఎదురుగా చిన్నారులకు ఓ,న,మా, లు దిద్దించటం ఆనవాయితిగా వస్తుంది. ఈ నేపేథ్యంలో బుధవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి హాజర య్యారు. దక్షిణామూర్తి ఆలయం వద్ద కలశ స్థాపన గావించారు. ఆలయ పారోహితులు అర్థగిరి స్వామి వేద మంత్రాలను పఠిస్తుండగా ఆలయ ప్రధాన అభిషేక గురుకుల్ ఎస్ఎంకె స్వామినాథన్ గురుకుల్ శాస్త్రోక్తంగా కలశానికి పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షించారు. శ్రీకాళహస్తిలోని ప్రభుత్వ బడులకు సం బంధించిన వేలాది మంది విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులను సమీకరించే కార్యక్రమాలను ఎఇఒ బాలయ్య పర్యవేక్షణలో విద్యాశాఖాధికారులు హాజరయ్యారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసంకు ముఖ్యఅతిధిగా హాజరైన శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి చిన్నారుల చేత ' ఓ, న, మ: శి వా య:'లను దిద్దించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తికిచెందిన వెంకటముని పెట్రోల్ బంకుకు చెందిన నిర్వాహకులు విద్యాసామగ్రిని అందించారు.

కాగా ఆలయం తరపున అక్షింతలు, స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందించారు. తరువాత హాజరైన చిన్నారులు,తల్లిదండ్రులకు స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమాల్లో ఇఓ డి.బాపిరెడ్డి, డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి దంపతులు హాజరయ్యారు. ఎంఎల్ఏతో పాటు బత్తిరెడ్డి,కన్నలి ప్రతాప్‌రెడ్డి, పేరం నాగరాజునాయుడు పాల్గొన్నారు.

## ఏపి మోడల్ ఎడ్యుకేషన్ కోసం నిర్మాణాత్మక సంస్కరణలు

### - కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో లోకేష్ భేటీ

**సచివాలయం,జూన్ 18,ప్రభాతవార్త :** ఏపి మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కోసం నిర్మాణాత్మకసంస్కరణలనుఅమలుచేస్తున్నామని రాష్ట్ర విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. న్యూఢిల్లీలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో మంత్రి లోకేష్ బుధవారం సాయంత్రం భేటీ అయ్యారు., ఈ సందర్భంగా రాష్ట్రంలోకూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక విద్యాప్రమాణాలు మెరుగుదలకు చేపడుతున్న సంస్కరణలను కేంద్రమంత్రికి వివరించారు. ఇందులో భాగంగా ఎడ్యుకేషన్ ఏకో సిస్టమ్ అభివృద్ధికి లెర్నింగ్ ఎక్స్‌లెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని అమలుచేస్తున్నాం, రాష్ట్రవ్యాప్తంగా విద్యాప్రమాణాల మెరుగుదలకు 9600మెడల్ ప్రైమరీ స్కూళ్ళను ఏర్పాటుచేసి, వన్‌క్లాస్-వన్ టీచర్ విధానాన్ని అమలు చేస్తున్నాం. అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175లీప్‌స్కూళ్ళను అభివృద్ధి చేస్తున్నాం. 700యూపి స్కూళ్ళను హైస్కూళ్ళుగా అప్ గ్రేడ్ చేశాం. అకడమిక్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆధారంగా పాఠశాలలకు స్టార్ రేటింగ్ ఇస్తునా ్నం, ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్ తెచ్చిసీనియార్టి ప్రాతిపదికను ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలను విజయవంతంగా పూర్తిచేశాం. రాష్ట్రంలో కొత్తగా 80పిఎంశ్రీ స్కూళ్ళు, పిఎం జన్ మన్ పథకం కింద 79హాస్టళ్ళు మంజూరు చేశారు. స్టెమ్ ల్యాబ్ ్స, కంప్యూటర్ ల్యాబ్స్‌కోసం రూ.186కోట్లు అందించి విద్యారంగ అభివృద్ధికి సహకారం అందిస్తున్నందుకు ధన్యవాదాలు. మనబడి-మన భవిష్యత్తు కార్యక్రమం దా ్వరా పిఎంశ్రీ స్కూళ్లను అభివృద్ధి చేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వసహకారంతో 125ఆటిజం స్కూళ్ళ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నాం. విద్యాభివృద్ధిలో తల్లిదండ్రులను భాగస్వాములుగా చేసేందుకు జూలై 5న రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్స్-టీచర్ ్స మీట్‌ను నిర ్వహిస్తున్నాం. విద్యారంగ అభివృద్ధికి సలహాల కోసం ప్రతివారం టీచర్స్ యూనియన్లు, ఉత్తమ ఉపాధ్యాయులతో సమావేశమవుతున్నాం, జూలై 5న జరిగే మెగా పిటిఎం కార్యక్రమానికి హాజరు కావాలని కేంద్ర విద్యాశాఖమంత్రి ని లోకేష్ ఆహ్వానించారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి సంక్షేమం కోసం పలు చర్యలు చేపడుతున్నాం, నూరుశాతం ఎన్‌రోల్‌మెంట్, చైల్డ్ ట్రాకింగ్‌కోసం 85శాతం అపార్ ఐడి నమోదును ఇప్పటికే పూర్తిచేశామన్నారు.

## ధర్మవరం మాజీ ఎమ్మెల్యే వరదాపురం సూరి వర్గీయునిపై టిడిపి నేత పరిటాల శ్రీరామ్ వర్గీయుల దాడి

### చిగిచెర్ల అరవింద్ రెడ్డికి తీవ్ర గాయాలు - బెంగళూరు ఆసుపత్రికి తరలింపు

**అనంతపురం, జూన్ 18, (ప్రభాతవార్త బ్యూరో** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం మాజీ శాసనసభ్యుడు గోనుగుంట్ల సూర్యనారాయణ అలియాస్ వరదాపురం సూరి అనుచరుడు పై బుధవారం టిడిపి నేత పరిటాల శ్రీరామ్ వర్గీయులు దాడి చేశారు వరదాపురం సూరి అనుచరుడు చిగిచెర్ల అరవింద్ రెడ్డి పై ఎస్ఎస్ గేటు వద్ద ఉన్న ఒక దాబా వద్ద దాడి చేసి చేయటం తో అరవింద్ రెడ్డిని మొదట అనంతపురంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సలు నిర్వహించి తదుపరి వైద్య పరీక్షల కోసం బెంగళూరుకు ఈ దాడి పై ధర్మవరం మాజీ ఎమ్మెల్యే వరదాపురం సూరి వర్గీయుడు అరవింద్ రెడ్డి ఏం చెబుతున్నాడంటే ... తనపై దాడి చేసి చంపాలని పరిటాల శ్రీరామ్ వర్గీయులు ప్రయత్నం చేశారన్నారు. గత రెండు నెలలుగా పరిటాల శ్రీరామ్ ముఖ్య అనుచరుడు వెంకటేష్ యాదవ్ అలియాస్ వెంకీ యాదవ్ తనతో సన్నిహితం గా వుంటూ పెనుకొండ లో ఎదో పని వుంది అంటు నమ్మబలికి పెనుకొండ కి వెళ్దాం అని పిలిచాడు అన్నాడు. నా కారు లో పోదాం అన్నా వినకుండా వెంకి కార్లో నే నన్ను తీసుకెళ్లి చెన్నేకొత్తపల్లి దగ్గర హైవే లో ఒక దాబా వద్ద టీ త్రాగడానికి పథకం ప్రకారం ఆపారు అన్నారు. దాబా దగ్గర వున్న వి. ళీ గేట్, దామాజి పల్లి గ్రామాలకు చెందిన పరిటాల శ్రీరామ్ అనుచరులు కాశీమ్, దుబ్బ నాగరాజు, పులి తో పాటు సుమారు కొంతమంది వ్యక్తులు వచ్చి మా నాయకుడు పరిటాల శ్రీరామ్ ని ప్రెస్ మీట్లలో మాట్లాడే వాడివా అంటు మేము వీడియో తీస్తాం మా అన్నకు క్షమాపణ చెప్పు అంటు నాపై కొట్టారని వరదాపురం సూరి వర్గీయుడు చిగిచెర్ల అరవింద్ రెడ్డి చెప్పాడు. నేను ఎందుకు క్షమాపణ చెప్పాలి

అంటూ మాట్లాడు తుండగా టిడిపి నేత పరిటాల శ్రీరామ్ నిన్ను చంపమన్నాడు అంటూ రాడ్లతో నా రెండు కాళ్ళు, చేతులు మీద విపరీతంగా కొట్టి చంపుతుండగా అక్కడే వున్న కొంతమంది ప్రజలు గట్టిగా అరుపులు వేయగా కొట్టడానికి వచ్చిన వారు పారిపోయారు అని అరవింద్ రెడ్డి వివరించారు. ఇదిలా ఉండగా సికేపల్లి దాబా వద్ద తీవ్ర గాయాలతో ఉన్న చిగిచెర్ల అరవింద్ రెడ్డిని మొదట సికేపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి ఆ తర్వాత అనంతపురంలోని ప్రవేట్ ఆసుపత్రికి తరలించారు.

## జూలై 15న గుత్తి రైల్వే ఇన్‌స్టిట్యూట్‌కు ఎన్నికలు

**గుంతకల్లు రైల్వే, జూన్ 18,ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాలలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలోని గుత్తి రైల్వే ఇన్స్‌టిట్యూట్ పాలక మండలికి సంబంధించిన ఎన్నికలు జూలై 15న నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. కాలవ్యవధి పూర్తయిన రైల్వే ఇన్స్‌టిట్యూట్ పాలకమండలిలకు జూలై 1 నుంచి ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం శ్రీకారం చుట్టింది. ఇప్పటికే రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో ఉన్న పాకాల రైల్వే ఇన్స్‌టిట్యూట్‌కు జూలై 1న, రేణిగుంట రైల్వే ఇన్స్‌టిట్యూట్‌కు జూలై 4న, నందలూరు రైల్వే ఇన్స్‌టిట్యూట్‌కు జూలై 7న, కడప రైల్వే ఇన్స్‌టిట్యూట్‌కు 11న ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేసిన ఎన్నికల యంత్రాంగం తాజాగా జూలై 15న గుత్తి రైల్వే ఇన్స్‌టిట్యూట్ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేసింది.

### మహిళపై దాడి అమానుషం

**: మహిళా కమీషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ**

**విజయవాడ,జూన్ 18,ప్రభాతవార్త ప్రతినిధి:** చిత్తూరు జిల్లా లోని కుప్పం మండలంలో నారాయణపురంలో భర్త అప్పు తీర్చలేదని భార్యను చెట్టుకు కట్టేసి దాడి చేయడం బాధాకరమని మహిళా కమీషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. అభివృద్ధి చెందుతున్న నేటి సమాజంలో ఇలాంటి పాశవిక ఘటనలు చోటు చేసుకోవడం సిగ్గుచేటన్నారు. మంగళవారం ఆమె భాధితురాలిని ఫోన్‌లో పరామర్శించారు. అనంతరం జిల్లా ఎస్పీకి ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. భాధితురాలికి అండగా ఉండాలని జిల్లా అధికారులను ఆదేశించారు.

### పునరావృతం కాకుండా చూడాలి : షర్మిల

అప్పు తీర్చలేదని కుప్పంలో మహిళను చెట్టుకు కట్టేసి దాడి చేయడం అమానుషమని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సభ్యసమాజం తలదించుకునే దుశ్చర్య అంటూ ఖండించారు. కన్న కొడుకు ముందే తల్లిని ఇలా అవమానించడం ఘోరమని పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## తురువోలులో దారుణం అన్నను తుపాకీతో కాల్చిచంపిన తమ్ముడు

### పండుగ సందర్భంగా ఇద్దరి మధ్య ఘర్షణ

**అనకాపల్లి, జూన్ 18 ప్రభాత వార్త :** చీడికాడ మండలంలో తురువోలు గ్రామంలో దారుణ సంఘటన చోటు చేసుకుంది. అన్నదమ్ముల మధ్య స్వల్ప ఘర్షణ చోటుచేసుకోగా క్షణికావేశంలో కాల్పులు జరపగా ఒకరి ప్రాణం గాల్లో కలిసిపోయింది. గ్రామంలో ఒడ్డు పండుగ సందర్భంగా సోదరుల మధ్య తలెత్తిన చిన్నపాటి గొడవ, హత్యకు దారితీసింది. తమ్ముడు క్షణికావేశంలో సొంత అన్నను నాటు తుపాకీతో కాల్చిచంపిన ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. గ్రామంలో ఒడ్డు పండగ నిర్వహించారు. ఈ సందర్భంగా అందరితోపాటు అన్నదమ్ములైన జోగ రాము, జోగ దేముళ్ల కూడా మద్యం సేవించారు. ఈ క్రమంలో ఆవు పెయ్యి, తల్లి దగ్గర పాలు తాగుతుండగా తమ్ముడు దేముళ్ల దానిని అదిలించాడు. దానిని ఎందుకు అదిలించావని అన్న మందలించాడు. దీంతో ఇద్దరి మధ్య స్వల్ప ఘర్షణ జరిగి చినికి చినికి గాలివానలా మారింది. దేముళ్ల, తన వద్ద వున్న నాటు తుపాకీతో రాముపై కాల్పులు జరిపారు. దీంతో రాము తీవ్రంగా గాయపడి కుప్పకూలిపోయాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం చోడవరంలో ఒక ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న కె.కోటపాడు సీఐ పైడంనాయుడు, ఇన్చార్జి ఎస్ఐ నారాయణరావు, పోలీస్ సిబ్బంది మంగళవారం సాయంత్రం సంఘటనా స్థలానికి వెళ్లారు. పలువురిని విచారించిన అనంతరం చోడవరం వెళ్లి, రాము మృతదేహాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. నిందితుడు దేముళ్ల పరారీలో ఉన్నట్టు ఎస్ఐ నారాయణరావు తెలిపారు.

## దుర్గమ్మకు 29న భాగ్యనగర్ నుండి బంగారు బోనం

**ఇంద్రకీలాద్రి, జూన్ 18, ప్రభాతవార్త** ఈనెల 29న దుర్గమ్మవారికి బంగారు బోనం సమర్పిస్తామని హైదరాబాద్‌లోని శ్రీ భాగ్యనగర్ శ్రీ మహంకాళీ బోనాల జాతర ఉమ్మడి కమిటీ సభ్యులు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒకు బుధవారం వినతిపత్రం అందించారు. హైదరాబాద్ నుండి 500 మందితో ఊరేగింపుగా సప్తమాతృకలకు సప్తబంగారు బోనాలను సమర్పిస్తామని బోనాల కమిటీ అధ్యక్షులు జి రాఘవేందర్, ఎంపి గౌడ్ తదితర సభ్యులు పాల్గొని ఇఒ వికె శీనా నాయక్ జూలై 18న విజయవాడ దుర్గమ్మవారి ఆలయం నుండి హైదరాబాద్‌లోని ఉమ్మడి దేవాలయాల అమ్మవార్లకు సారె సమర్పణకు రావాలని ఆహ్వానించారు. దుర్గమ్మవారి ఆలయంలో వున్న షాపులవద్ద తప్పనిసరిగా ధరల పట్టిక ఏర్పాటు చేయాలని ఇఒ వికె శీనా నాయక్ ఆదేశాలిచ్చారు. బుధవారం ఆలయ ఏఇఒ రంగారావు ఈ మేరకు అన్ని షాపులను పరిశీలించి అక్కడ ధరలపట్టిక ఏర్పాటు చేయాలని తెలిపారు. ధరల పట్టిక ఏర్పాటు చేయకుంటే మొదటిసారి రు10వేల జరిమానా, రెండోసారి లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించారు. భక్తులకు ఐవిఆర్ఎస్ ద్వారా నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఫోన్లు వస్తున్నాయని, భక్తుల సంతృప్తి ధ్యేయంగా ఈ చర్య చేపట్టామని ఇఒ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఇఒకు ధరలపట్టికకు సంబంధించిన నివేదికను అందించారు. ఇవో మాట్లాడుతూ ధరలవసూళ్ళల్లో పరిస్థితి మారకుంటే తూని కలు, కొలతల శాఖ వారికి లేఖరాసి ఫిర్యాదు చేస్తామన్నారు. భక్తుల సంతృప్తి ధ్యేయంగా తాము పనిచేస్తామన్నారు. దుర్గమ్మవారిని రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి, కొల్లేరు సమస్యపై సుప్రీంకోర్టు నియమించిన కేంద్ర సాధికార కమిటీ సభ్యులు రఘు రామకృష్ణంరాజు, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ బుధవారం దర్శించు కున్నారు. ఆయనతో పాటు కేంద్ర సాధికార కమిటీ సభ్యులు చంద్రశేఖర్ గోయల్, జెఆర్ భట్, సునీల్ లిమాయే, అటవీ, పర్యావరణ శాఖల అధికారులు దర్శించుకున్నారు.




ఉపసభాపతి రఘురామకృష్ణంరాజు బృందానికి దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న ఇఓ

## విశాఖలో జాతీయ యోగా దినోత్సవానికి శ్రీకాళహస్తి నుంచి రవాణా సదుపాయాలు

### మానసిక ఒత్తిడిని అధిగమించుటకు ప్రతి ఒక్కరు యోగా సాధన చేయాలి: ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి,జూన్ 18 ప్రభాతవార్త** ఈ నెల 21న విశాఖపట్టణంలో నిర్వహించే జాతీయ యోగా దినోత్సవానికి శ్రీకాళహస్తి నుంచి ప్రత్యేకంగా రవాణా సౌకర్యాలు కల్పించామని ఉత్సాహవంతు వెళ్ళ వచ్చునని వారికి రవాణాతో పాటు భోజన, బస వసతి కల్పిస్తామని శాసన సభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం శ్రీకాళహస్తీశ్వరుని పాదాల చెంత రాజగోపురం పచ్చిక బయళ్ళపై జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆలయ ఇఒ, మున్సిపల్ కమిషనర్, జిల్లా అధికారులు రాజకీయ నాయకులు హాజరు కాగా సుమారు 2వేల మందితో యోగా సాధన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు రెండు గంటల పాటు వివిధ ఆశనాలు, సాధన చేసారు. ఈ సందర్భంగా శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి మాట్లాడుతూ మానసిక వత్తిడిని జయించేలా ప్రతి ఒక్కరు యోగా ప్రతి రోజూ ఒక గంట పాటు సాధన చేయాలని పిలుపు నిచ్చారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు విజన్ పిలుపుకు నేడు తాను యోగా సాధన చేస్తుంటే అర్థవమైందన్నారు. ఆయన ఆలోచనలు ఎప్పుడూ విన్నూత్నంగా ఉంటాయన్నారు. జిల్లాలో ఇంత పెద్ద మొత్తంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు గిన్నిస్ బుక్‌లో నిలిచిపోతారన్నారు. జిల్లాలో 9లక్షల మంది యువత, యువకులు, వృద్దులు ఉన్నారని ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సుధీర్‌రెడ్డి పిలుపు నిచ్చారు.



శ్రీకాళహస్తిలో అధికారులతో యోగా సాధన చేస్తున్న జిల్లా కలెక్టర్, ఎంఎల్ఏ తదితరులు

# తిరుమల సమాచారం

## అలిపిరిలో అధునాతన సాంకేతిక స్కానర్లు

### - జిఎంఆర్ రాక్సా ప్రతినిధులతో టిటిడి ఇఒ, అదనపు ఇఒ



**తిరుమల,జూన్ 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వస్తున్న యాత్రికుల సంఖ్య, వాహనాలు పెరిగిపోతున్న తరుణంలో అలిపిరి తనిఖీ కేంద్రంలో అధునాతన సాంకేతిక స్కానర్లు ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉందని టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సూచించారు. ఇందుకు అవసరమైన అధునాతన సాంకేతిక స్కానర్లు తీసుకురావాలని తెలిపారు. ముఖ్యంగా యాత్రికుల వాహనాలు, లగేజీలను మరింత త్వరగా తనిఖీ చేసేందుకు రెండు లేన్లలో మరింతమంది అదనపు భద్రత సిబ్బందిని నియమించేందుకు అనుమతించారు. అలిపిరి తనిఖీకేంద్రం బలోపేతం, రానున్నరోజుల్లో యాత్రికుల సంఖ్యపెరిగినా లగేజీ తనిఖీలు, వాహనాల తనిఖీలు వేగంగా చేపట్టేందుకు తీసుకోవాల్సిన ఏర్పాట్లు, యంత్రాలు అవసరంపై బుధవారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో సమీక్షించారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, రాక్సా సిఇఒ అమిత్‌దార్, సివిఎస్ఒ మురళీకృష్ణ, సిఇ సత్యనారాయణ, ఇఇ వేణుగోపాల్, రవాణా జిఎం శేషారెడ్డి, విఎస్ఒ ఎన్టీవిరామ్‌కుమార్, సదాలక్ష్మి, సురేంద్రతో కలిసి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి సమావేశంలో కీలక అంశాలపై చర్చించారు. అలిపిరిలో తనిఖీ సమయంలో క్రాస్ ఓవర్‌లను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని, ఉన్నలగేజీ స్కానర్‌ల స్థానంలో అధునాతన సాంకేతిక స్కానర్లు ఏర్పాటుచేయాలని, లగేజీ స్కానింగ్ వేగవంతంగా చేపట్టేందుకు అదనపు లగేజీ స్కానర్‌లు పెంచాలని, లగేజీ కన్వేయర్ బెల్ట్‌ను పెంచి భద్రత సిబ్బంది అప్రమత్తంగా తనిఖీచేయాలని సూచించారు. తనిఖీ సమయాన్ని తగ్గించేందుకు దీర్ఘకాలిక, స్వల్పకాలిక పరిష్కార మార్గాలను సూచించాలని కోరారు.

## ఎస్వీప్రాణదానట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం



**తిరుమల,జూన్ 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లు, పథకాలకు భక్తులైన దాతలు తమవంతుగా విరాళాలందించి అవసరమైన వారికి సేవలందించేందుకు ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగా పేదవారికి ఉచితంగా అవసరమైన శస్త్రచికిత్సలు, గుండె ఆపరేషన్లు ఇతరత్రా మెరుగైన వైద్యసేవలందించేందుకు వీలుగా టిటిడి అమలుచేస్తున్న ఎస్వీప్రాణదానట్రస్ట్‌కు బుధవారం హైదరాబాద్‌కు చెందిన శ్రీనివాస్ అనిదృత్ 10లక్షలు రూపాయలు డిడిని అందించారు. దాత తరపున ఆయన ప్రతినిధి రాఘవేంద్ర తిరుమలలోని టిటిడి అదనపు ఇఒ కార్యాలయంలో అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి 10,00,116రూపాయలు డిడిని విరాళంగా అందజేశారు.

## శ్రీవారి ఆశీస్సులందరిపై ఉండాలి:ప్రముఖులు



**తిరుమల,జూన్ 18ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఎంపి అప్పలనాయుడు, రాష్ట్రప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు విద్యాసాగర్, రాష్ట్ర పర్యాటకశాఖ కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. సాంప్రదాయ దుస్తుల్లో ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.


## స్వామి ఆశీస్సులందుకున్నా: తెలంగాణ మంత్రి లక్ష్మణకుమార్



**తిరుమల,జూన్ 18ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణాప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా రాష్ట్రంలోని కాంగ్రెస్‌ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని తెలంగాణమంత్రి లక్ష్మణకుమార్ తెలిపారు. తెలంగాణ మంత్రివర్గంలో కొత్తగా తనకు మంత్రి పదవి రావడంతో కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామికి మొక్కులు తీర్చుకుని ఆశీస్సులందుకోవడానికి వచ్చానన్నారు. బుధవారం ఉదయం స్వామివారి దర్శనం చేసుకున్నానని, ప్రజల ఆకాంక్షలు నెరవేరేలా పాలనసాగించే శక్తిని ప్రసాదించాలని వేడుకున్నానన్నారు. తెలంగాణప్రజలు అన్ని విధాలా అభివృద్ధి చెందాలని, మంత్రిగా తనవంతు ప్రజలకు సేవలందిస్తానన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వంపాలనపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, పుష్కలంగా వర్షాలు కురుస్తుండటంతో రైతాంగం ఆనందంగా ఉన్నారన్నారు. మంత్రి హోదాలో తొలిసారిగా తిరుమలకు వచ్చిన లక్ష్మణకుమార్ అనుచరులతో కలసి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుపతి విమానాశ్రయానికి తిరుమలేశుని పేరు శుభపరిణామం

### - మాజీ ఎంపి విజయసాయిరెడ్డి



**తిరుమల,జూన్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రసిద్ధిగాంచిన హిందూపుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి పేరుతో తిరుపతి(రేణిగుంట)అంతర్జాతీయ విమానాశ్రయం ఉండాలని కోరుకోవడం మంచి నిర్ణయమని మాజీఎంపి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే పేరుమార్పు జరిగి ఉండాలని, తాజాగా రాష్ట్రంలోని కూటమిప్రభుత్వం టిటిడి పాలకమండలి తీసుకున్న నిర్ణయం శుభపరిణామమన్నారు. కేంద్రానికి టిటిడి పాలకమండలి ప్రతిపాదనలు కూడా పంపడం పై ఆయన సామాజికమాధ్యం వేదికగా స్పందించారు. టిటిడి బోర్డు తీసుకున్న నిర్ణయానికి మద్దతు ప్రకటించారు. తిరుపతి విమానాశ్రయానికి "శ్రీవేంకటేశ్వర అంతర్జాతీయ విమానాశ్రయం' 'గా మార్పుకు సిఫార్సులు చేయడం నిజంగా దేశవిదేశాల నుండి వస్తున్న భక్తులకు ఒక ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుందన్నారు.

## జగన్ పర్యటనలో అడుగడుగునా ఆంక్షలు.. పల్నాడులో ఉత్కంఠ

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, జూన్ 18:** వైకాపా అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనలకు అడ్డంకులు సృష్టించేందుకు కొత్త ప్లాన్‌తో ప్రభుత్వం ముందడుగు వేసింది. జగన్ బుధవారం పల్నాడు జిల్లా పర్యటనకు వెళ్తున్న తరుణంలో ఆయన పర్యటనపై పోలీసులు ఒకింత ఆంక్షలు విధించారు. జగన్ పర్యటనపై పోలీసుల సాయంతో ప్రభుత్వం అడ్డంకులు సృష్టించే ప్రయత్నం చేసిందనే వ్యాఖ్యాలు వినవస్తున్నాయి. మాజీ సిఎం జగన్ పల్నాడు జిల్లా రెంటళ్లపాడు పర్యటన సందర్భంగా పోలీసులు పలు ఆంక్షలు విధించారు. జగన్ పర్యటనకు కేవలం వంద మంది మాత్రమే రావాలంటూ పోలీసులు ఆంక్షలు విధించారు. కేవలం మూపడు వాహనాలకు మాత్రమే అనుమతి ఇస్తామని పల్నాడు జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.

# భారతదేశ వారసత్వ, సాంస్కృతిక సంపద యోగా

## సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్



విజయవాడలో యోగాంధ్ర సభలో ప్రసంగిస్తున్న మంత్రి దుర్గేష్

**విజయవాడ జూన్ 18 ప్రభాతవార్త ప్రతినిధి:** భారతీయుల వారసత్వ సాంస్కృతిక సంపదైన యోగాను నేడు యావత్ ప్రపంచ అనుసరిస్తోందని, తద్వారా సమగ్రమైన ప్రశాంతమైన సంతృప్తికరమైన జీవనశైలి వైపు పయనించే అవకాశం ఉందని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. బుధవారం ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు-2025 కార్యక్రమానికి మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా 520 మంది పోటీల్లో పాల్గొనగా విజేతలుగా ఎంపికైన 193 మందికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగాన్ని, విజేతలను మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో యోగా సాధనం భాగం కావాలని సూచించారు. భారతదేశ వారసత్వ , సాంస్కృతిక సంపద యోగా అని తెలుపుతూ ఇటీవల తాను బెర్లిన్ కు పర్యాటక పర్యటనకు వెళ్లినపుడు అక్కడి ఇన్వెస్టర్లను ఆకర్షించే క్రమంలో ఏపీకి ఉన్న ప్రత్యేకతను వారు గుర్తించి సంబంధిత అంశంపై తనతో చర్చించారని తెలిపారు. 974 కి.మీల సుదీర్ఘ సముద్రతీరం ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో యోగా, వెల్ నెస్ సెంటర్లు వృద్ధి చేయాలని యూరోపియన్లు తనకు సూచించినట్లు మంత్రి వివరించారు. యోగాకు ప్రపంచస్థాయిలో ప్రత్యేక స్థానముందన్నారు. భవిష్యత్తు బాగుండాలంటే యోగాను జీవితంలో అంతర్భాగం చేసుకోవాలని సూచించారు. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధించి అన్ని రంగాల్లో ఎదిగేందుకు దోహదపడుతుందన్నారు. ప్రస్తుత ఆధునిక జీవనశైలి నుండి రక్షణ పొందేందుకు, ఆరోగ్యమయ జీవితానికి యోగా మంచి సాధనమన్నారు. తాము చేపడుతున్న కార్యక్రమాల ద్వారా ప్రజలు యోగా సాధనను జీవితాంతం ఆచరించేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని చరిత్రలో నిలిచిపోయేలా యోగాంధ్ర-2025 ను రాష్ట్రప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహిస్తోందన్నారు.

# లాం ఫారంలో మిరప విత్తనాలు అమ్మకానికి సిద్ధం

**విజయవాడ,జూన్18ప్రభాతవార్తప్రతినిధి:** ఆచార్యరంగా విశ్వవిద్యాలయం(ఏపీ) , ప్రాంతీయ ఉద్యాన పరిశోధనా స్థానం లాం ఫారంలో మిరప విత్తనాలు అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి లాం ఫారంలో జూన్ ప్రస్తుతం న ఎల్.సి ఎ-625, ఎల్.సి ఎ-657 మరియు ఎల్.సి.ఎ643 మిరప రకాల ఫౌండేషన్ విత్తనం అమ్మనున్నట్లు ప్రాంతీయ ఉద్యాన పరిశోధనా స్థానం అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్. సి. వెంకట రమణ తెలిపారు. ఎల్. సి ఎ-643 రకం పచ్చిమిర్చికి, ఎండు మిర్చికి అనువైన రకము. కాయలు లేత ఆకుపచ్చ రంగులో పొడవుగా (1314 సెం.మీ) ఆకర్షణీయంగా ఉంటాయి. కాయలు ఎండిన తరువాత కొంచెం ముడత కలిగి ఆకర్షణీయమైన ఎరుపు రంగు కలిగి, బ్యాడగి రకం వలె ఉంటాయి. బాగా బెట్టను తట్టుకొంటుంది, కొంతవరకు జెమిని వైరస్ ను కూడా తట్టుకొంటుంది. అంతే కాక నల్లతామర పురుగు ఉధృతి ఉన్న కూడా, కొద్ది పాటి పురుగు మందుల పిచికారితో, అధిక దిగుబడినివ్వ కలిగిన రకము.ఎల్. సి ఎ-625 రకము ఎండు మిరపకు అనువైన ఈ రకం, మొక్కలు బలిష్టమైన కొమ్మలతో ఎత్తుగా పెరుగుతాయి. కణుపులు దగ్గరగా ఉండి, కాపు చిక్కగా ఉంటుంది. ప్రధాన పొలంలో నేరుగా ఎద పెట్టడానికి మిక్కిలి అనువైన రకం. కాయలు సన్నగా, మధ్యస్థ పొడవుతో (810 సెం. మీ ) ఉంటాయి. తేజ రకాన్ని పోలి ఉంటాయి. పచ్చి కాయలు ముదురు ఆకుపచ్చ రంగులో ఉంటాయి. సూటి రకాలలో కెల్లా అధిక ఘాటు (45000-50000 ఎస్. హెచ్. యు) మరియు మంచి ఆకర్షణీయమైన ఎరుపు రంగు (6065 ఎ.ఎస్.టి.ఏ) కలిగిన రకం. కాయ తోలు పలచగా ఉండి, అధిక ఘాటు వలన కాయకుళ్ళు తెగులును కొంతవరకు తట్టుకొని, తాలు కాయలు చాలా తక్కువుగా వస్తాయి.ఎల్. సి ఎ-657 రకము తొలకరి తరువాత నేరుగా ఎద పెట్టుకోవడానికి అనువైన జెమిని వైరస్ ను తట్టుకునే రకం. మొక్కలు ఎత్తుగా, దృఢ మైన కాండంతో నిటారైన కొమ్మలు కలిగి, బలమైన వేరు వ్యవస్థను కలిగి ఉంటాయి. కాయలు పొడవుగా (1112 సెం.మీ), ముదురు ఆకుపచ్చ రంగులో ఉండి పండినప్పుడు ముదురు ఎరుపు రంగుతో తెల్లటి తొడిమ కలిగి ఆకర్షణీయంగా ఉంటాయి. కాయలు అధిక ఘాటు (50,00055,000 ఎస్. హెచ్. యు), మంచి రంగును కలిగి ఉంటాయి. అధిక బెట్టను తట్టుకునే రకం. విత్తనాలు కొనదలచిన రైతులు నేరుగా ప్రాంతీయ ఉద్యాన పరిశోధనా స్థానము, లాం ఫారంలో జూన్ 16 వ తేదీ మొదలు, ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల లోపు విత్తనము లభ్యత వున్నంత వరకు పొందవచ్చును. ( రెండవ శనివారం, ప్రతి ఆదివారం శెలవు దినములు). ఈ సందర్భంగా ప్రాంతీయ ఉద్యాన పరిశోధనా స్థానము అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్. సి. వెంకట రమణ గారు మాట్లాడుతూ, పైన తెలియజేసిన మిరప విత్తనాలు కేవలం ప్రాంతీయ ఉద్యాన పరిశోధనా స్థానం, లాం ఫారం నందు మాత్రమే పొందగలరని, అవే పేర్లతో బయట ఎవరైనా ఈ విత్తనాలు అమ్మజూపినట్లైతే రైతులు వాటిని ఖరీదు చేసి మోసపోవద్దని విజ్ఞప్తి చేశార సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 99898 09554 / 9440592982. ఈ అవకాశాన్ని రైతులు పద్వినియోగం చేసుకోవాలని పరిశోధనా స్థానం అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్. సి. వెంకట రమణ తెలిపారు.

# మాట నిలబెట్టుకున్న నారా లోకేష్, మాజీ ఎంపిపి వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబానికి అండగా నిలిచిన మంత్రి

**విజయవాడ,జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** గత ప్రభుత్వ పాలనలో వైఎస్సార్సీపీ కార్యకర్తల దాడిలో దారుణహత్యకు గురైన పల్నాడు జిల్లా రొంపిచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబానికి మంత్రి నారా లోకేశ్ అండగా నిలిచారు. వెన్నా బాలకోటిరెడ్డి ఇంటిపై తీసుకున్న రుణాన్ని తీర్చడంతోపాటు ఆయన సతీమణి వెన్నా నాగేంద్రమ్మకు నెలనెలా ఆర్థికసాయం అందజేస్తానన్న హామీని నెరవేర్చారు. అలవాల గ్రామానికి చెందిన వెన్నా బాలకోటిరెడ్డి నాలుగు దశాబ్దాల పాటు పార్టీ కోసం కష్టపడి పనిచేసి ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. దీనిని ఓర్చుకోలేని వైఎస్సార్సీపీ గూండాలు అప్పటి వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అండతో ఇంట్లో నిద్రిస్తున్న బాలకోటిరెడ్డిని తుపాకీతో కాల్చిచంపారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో బాలకోటిరెడ్డి హత్యకు గురయ్యారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మే 21వ తేదీన బాలకోటిరెడ్డి కుటుంబసభ్యులను మంత్రి లోకేశ్ ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆర్థికంగా చాలా నష్టపోయామని, తాము నివసిస్తున్న ఇల్లు తాకట్టులో ఉందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వారికి ఇచ్చిన మాట ప్రకారం మంత్రి తక్కువ సమయంలోనే సాయం అందచేశారు గతంలోనే బాలకోటిరెడ్డి కుటుంబాన్ని కలిసిన మంత్రి నారా లోకేశ వారికి జీవితాంతం అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యకర్తల బాధ్యత తీసుకుంటూ, పార్టీ కోసం కష్టపడిన వారి ఇంటికి పెద్దకొడుకులా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. హత్య ఘటన పూర్వాపరాలు, వెన్నా నాగేంద్రమ్మ ఆరోగ్య పరిస్థితిపై లోకేశ్ వాకబు చేశారు. హత్యకేసులో నిందితులు స్వేచ్ఛగా తిరుగుతున్నారని, కేసు పూర్తి స్థాయిలో విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులు కోరారు ఆర్థికంగా చాలా నష్టపోయామని, ఉపాధి హామీ, గృహనిర్మాణం బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో పాటు, తాము నివసిస్తున్న ఇల్లు తాకట్టులో ఉందని మంత్రి దృష్టికి తెచ్చారు. ఆర్థికంగా ఆదుకుంటానని వారికి లోకేశ్‌హామీ ఇచ్చారు. అదేవిధంగా ఆ హామీని లోకేశ్ నెరవేర్చారు.

# దివ్యదర్శనం టోకెన్ కష్టాలు తీరేదెన్నడు?

## పురావస్తుశాఖ అనుమతులకోసం టిటిడి నిరీక్షణ!

**తిరుమల,జూన్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవాడా గోవిందా గోవింద అంటూ కాలినడకన శ్రీవారిమెట్టుమార్గంలో తిరుమలకు చేరుకునే భక్తులసౌలభ్యం కోసం జారీచేస్తున్న దివ్యదర్శనం టోకెన్లు శ్రీనివాసమంగాపురంలో కౌంటర్లు ఏర్పాటు మరింత సమయం పట్టే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ ఆలయంప్రాంగణంలో విశాలమైన స్థలం కూడా ఉంది. ఇప్పటికే ఇక్కడ టోకెన్ జారీ కౌంటర్లు ఏర్పాటుచేసేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం ఇఒ శ్యామలరావు పురావస్తుశాఖకు లేఖరాశారు. ఈ లేఖ చేరినా అనుమతులు రావడానికి మరికొంత ఆలస్యమవుతోందని తెలుస్తోంది. ఈ మార్గంలో రోజుకు 4వేలనుండి 5వేల దివ్యదర్శనం టోకెన్లు జారీచేస్తున్నారు. గతంలో శ్రీవారిమెట్టుమార్గంలోనే మొదట్లో టోకెన్లు అందుకున్న భక్తులు 1,200మెట్ల వద్ద స్కానింగ్ చేసుకుని,ముద్ర(స్టాంప్)వేసుకుని కొండకు చేరుకోవాల్సి ఉంది. అయితే గతంలో శ్రీవారిమెట్టుమార్గంలో భక్తులను ఆటోడ్రైవర్లు, ట్యాక్సీడ్రైవర్లు మాయమాటలతో నమ్మించి అధికఛార్జీలతోబాటు ఉచిత టోకెన్లుకు డబ్బులు వసూలుచేసేవారని ఫిర్యాదులు రావడంతో మెట్లమార్గంలో కౌంటర్లు మూసివేశారు. తాత్కాలికంగా ఈ టోకెన్లుజారీని తిరుపతి అలిపిరి భూదేవికాంప్లెక్స్‌వద్ద ఏర్పాటుచేశారు. అక్కడ నాలుగుకౌంటర్లలో రోజువారీగా మూడువేల నుండి ఐదువేల దివ్యదర్శనం టోకెన్లు జారీ అవుతున్నాయి. ఈ టోకెన్లు అందుకున్న భక్తులు శ్రీవారిమెట్టువరకు ఉచితంగా ప్రయాణించేలా బస్సులు ఏర్పాటుచేశారు. అయినా చాలామంది భక్తులు శ్రీనివాసమంగాపురం నుండి తిరుపతి అలిపిరి వరకు వచ్చి నిరీక్షించి టోకెన్లు అందుకునేందుకు అసహనం, అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ



నేపథ్యంలో శ్రీనివాసమంగాపురం ఆలయం వద్ద కౌంటర్లు ఏర్పాటుచేసి దివ్యదర్శనం టోకెన్లు జారీచేస్తే బావుంటుందని భక్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడకు కర్నాటకరాష్ట్రం బెంగుళూరు,మైసూరు, తమిళనాడు వేలూరు,తిరు వణ్ణామలై, కుప్పం, చిత్తూరు, అనంతపురం, మదనపల్లి వైపునుండి వచ్చే యాత్రికులు శ్రీవారిమెట్టు మార్గంలోనే కాలినడకన తిరుమలకు వస్తుంటారు. ఇలా రోజువారీగా 10వేల మంది వరకు యాత్రికులు ఈ ప్రాంతాల నుండి చంద్రగిరి శ్రీనివాసమంగాపురం మీదుగా శ్రీవారిమెట్టుమార్గంలో తిరుమలకు చేరుకునేందుకు చూస్తుంటారు. ఇప్పుడు ఇంతమంది యాత్రికులు అలిపిరికి చేరుకుని టోకెన్లు అందుకోవడం పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ టోకెన్లుజారీ కౌంటర్లను త్వరగా శ్రీనివాసమంగాపురం ఆలయంలో ఏర్పాటుచేస్తే బావుంటుందని చెబుతున్నారు. టిటిడి ఆధ్వర్యంలోని శ్రీనివాసమంగాపురం కల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలోనూ స్వామివారికి రోజువారీగా జరిగే సేవలు,పూజలకు సంబంధించి దర్శన టిక్కెట్లు జారీ కౌంటర్లు ఆలయంలో నిర్వహిస్తున్నారు. ఇక్కడ ప్రత్యేక శిబిరంలో రెండు కౌంటర్లు ఏర్పాటుచేసిన టిటిడి భక్తులకు ఆయా సమయాల్లో సకాలంలో టిక్కెట్లు ఇస్తుంటారు. ఇక ఇప్పుడు కాలినడక భక్తులకు దివ్యదర్శనం టోకెన్లు జారీకి ప్రత్యేకంగా క్యాలైన్లతోబాటు ఆలయం ప్రాంగణంలోనే కౌంటర్లు ఏర్పాటు దిశగా చూస్తున్నారు. ఈ పనులు టిటిడి ఇప్పటికే చేపట్టినా పురావస్తుశాఖ నుండి అనుమతులు కోసం విజ్ఞప్తి చేసింది. టోకెన్లు కౌంటర్లను వీలైనంత త్వరలోనే శ్రీనివాసమంగాపురం ఆలయానికి తరలించే అవకాశాలు ఉన్నాయి. పురావస్తుశాఖ అనుమతులు వస్తే వెంటనే టోకెన్లు జారీని టిటిడి ప్రారంభించేందుకు సన్నాహాలు చేసింది. దీనివల్ల భక్తులు దోపిడీకి గురికావడం ఉండదు. దళారీలను నమ్మాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం అలిపిరి భూదేవి కాంప్లెక్స్‌లో జారీఅవుతున్న దివ్యదర్శనం టోకెన్లు కౌంటర్లను శ్రీనివాస మంగాపురం మార్పుచేసే వరకు అలిపిరిలోనే భక్తులు టోకెన్లు పొందాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.

# ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తాం: మంత్రి నాదెండ్ల మనోహర్

**ఏలూరుపెదవేగి, జూన్, 18:** ఏలూరు జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు పెద్దఎత్తున ప్రోత్సహించే దిశగా ఈఏడాది 15 వేల హెక్టార్లలో ఆయిల్ ఫామ్ పంట విస్తరించాలనే లక్ష్యంగా ప్రణాళిక సిద్ధం చేశామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖామంత్రి, జిల్లా ఇన్ చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. బుధవారం పెదవేగిలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ పామ్ పరిశోధన కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు, రైతులు మరియు ఆయిల్ ఫామ్ కంపెనీ ప్రోసెసర్లతో ఆయిల్ ఫామ్ పరిశోధనా, అభివృద్ధి కార్యకలాపాలను మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్షించారు. కొత్త అధిక దిగుబడినిచ్చే రకాలు, కోకో వంటి అంతర్ పంటల అవగాహన డెల్టా భూముల్లో ఆయిల్ ఫామ్ ప్రోత్సహించడం వరి, పొగాకు, తదితర పంటల నుండి పంట వైవిధ్యీకరణ ఆయిల్ పామ్ లో యాంత్రీకరణను ప్రోత్సహించడం మొదలైన వాటిపై సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోనే పెదవేగిలోని ఆయిల్ పామ్ పరిశోధనా కేంద్రం ఉన్నతమైన స్థానంలో ఉందన్నారు. ఈ కేంద్రం ద్వారా అనేక మంది రైతులకు ఆయిల్ ఫామ్ ప్రోసెసర్లకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కేంద్రంలో దాదాపు 29 మంది శాస్త్రవేత్తలు ఉన్నారన్నారు. చక్కటి మౌలిక సదుపాయాలతో ఏలూరు జిల్లాలో ప్రత్యేకంగా పెదవేగి మండలంలో 250 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ పంట పరిశోధన, టిష్యూకల్చర్ తదితర అంశాలు జరుగుతున్నాయన్నారు. ఇక్కడ రైతాంగానికి ఎక్కువ దిగుబడులు వచ్చే ప్రక్రియను, వివిధ పరిశోధనలను సంస్థ డైరెక్టర్ డా. కంచర్ల సురేష్ లోతుగా వివరించడం జరిగిందన్నారు. ప్రధానంగా ఉన్న 5 కంపెనీల ప్రతినిధులతో, శాస్త్రవేత్తలతో సుదీర్ఘంగా ఆయిల్ ఫామ్ పంటసాగుపై సమీక్షించడం జరిగిందన్నారు. రైతాంగం పంటసాగులో ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించామన్నారు. అభివృద్ధిలో జిల్లాను 5వ స్థానం నుంచి 3 వ స్థానంకు తీసుకువెళ్లేందుకు కృషిచేస్తున్నామన్నారు. జిడిపి పెరిగేందుకు ఉద్యానశాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ పంట మరింత విస్తరించాలని, రైతులను ప్రోత్సహించే విషయంపై గౌ. ముఖ్యమంత్రి సమక్షంలో అనేక సందర్భాల్లో చర్చించడం జరిగిందన్నారు. ఈఏడాది 5 వేల హెక్టార్ల నుండి 15 వేల హెక్టార్లకు ఆయిల్ ఫామ్ సాగు చేపట్టాలని టార్గెట్ గా నిర్ణయించామన్నారు. దెందులూరు శాసన సభ్యులు చింతమనేని ప్రబాకర్ ఆయిల్ ఫామ్ పంటసాగులో పంట సమస్యలను వివరించారని, డెల్టా ప్రాంతంలో కూడా ఆయిల్ ఫామ్ పంట సాగును ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారన్నారు. పంటసాగులో రైతులు ఎదుర్కొంటున సమస్యల పరిష్కారంలో, క్షేత్రస్థాయిలో వాస్తవ సమాచారం అందరితో పాలుపంచుకోవడంలో కొంత జాప్యం కనబడుతుందన్నారు. దీనిని పరిష్కరించేందుకు జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయిలో మోనాటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. రైతు సహాయకేంద్రంలో సిబ్బంది, క్షేత్రస్థాయిలో పర్యటించే హార్టికల్చర్ ఫీల్డ్ విస్తర్ణాధికారులతో పాటు ప్రధానమైన 5 ప కంపెనీల ప్రతినిధులు పెదవేగి ఆయిల్ ఫామ్ పరిశోదన కేంద్రం సహకారంతో శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ప్రతినెలా ఒక సమావేశం ఏర్పాటుచేసి సమస్యలు ఏమైనా ఉంటే వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పురుగుల నివారణకు ఎటువంటి ఎరువులు వినియోగించాలి, డ్రిప్ ఇరిగేషన్ తదితర అంశాలపై కూడా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం చాలా దారుణంగా ఆయిల్ ఫామ్ కు ఒక రూపాయి కూడా సబ్సిడీ ఇవ్వకుండా రైతులను మోసం చేసిందని, అదే విధంగా ఆయిల్ ప్రొడ్యూసర్లను కూడా మోసం చేసి సుమారు రూ. 54 కోట్లు బకాయిలు పెట్టిందని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఎంతవరకు ప్రభుత్వం తరపున నిలబడగలమో పరిశీలిస్తామన్నారు.

# హీలియం గ్యాస్ పెట్టుకుని వ్యక్తి ఆత్మహత్య

## ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు సూసైడ్ లేఖ

**సైబరాబాద్ ప్రతినిధి, జూన్ 18 ప్రభాతవార్త:** తలకు ప్లాస్టిక్ కవర్ చుట్టుకుని, హీలియం గ్యాస్ పెట్టుకుని చార్టెడ్ అకౌంటెంట్ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గచ్చిబౌలి పోలీసు స్టేషన్ పరిధిలో బుధవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిజామాబాద్‌జిల్లా వాడి మండలం ఫరీద్ పేట్ గ్రామానికి చెందిన నిమ్మల సురేష్ రెడ్డి (28) గత కొంతకాలంగా చార్టెడ్ అకౌంటెంట్‌గా పనిచేస్తూ తన అన్నతో కలిసి మణికొండలో నివాసం ఉంటున్నాడు. ఈనెల 16న అక్క దగ్గరకు వెళ్లి వస్తానని చెప్పి ఇంటిలో నుండి బయటకు వెళ్లాడు. అదేరోజు గచ్చిబౌలి పోలీసు స్టేషన్ పరిధిలోని కొండాపూర్ రాజరాజేశ్వరి కాలనీకి వచ్చిన సురేష్ రెడ్డి ఓ సర్వీస్ అపార్ట్‌మెంట్‌లో గదిని అద్దెకు తీసుకున్నాడు. ఒక్కరోజుకే గదిని అద్దెకు తీసుకున్న అతను రెండవ రోజు కూడా ఉండేందుకు సిద్ధమయ్యాడు. ఈ క్రమంలో బయటకు వెళ్లిన అతను హీలియం గ్యాస్ సిలిండర్ తీసుకుని గదికి వెళ్లాడు. గత కొంతకాలంగా మానసిక ఒత్తిడితో బాధపడుతున్న సురేష్ ఆ ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యకు



సురేష్ రెడ్డి (ఫైల్ )



హీలియం గ్యాస్

పాల్పడుతున్నట్లు సూసైడ్ నోట్ రాసి తలకు ప్లాస్టిక్ కవర్ చుట్టుకుని అందులో హీలియం గ్యాస్ పెట్టుకుని సురేష్ రెడ్డి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఉస్మానియా హాస్పిటల్‌కు తరలించారు. పోలీసులుసూసైడ్ లేఖను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకున్న గచ్చిబౌలి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# విశ్రాంత ఉద్యోగిని హానీట్రాప్ చేసిన సైబర్‌నేరగాళ్లు

## కుటుంబ సమస్యలంటూ ఫేస్‌బుక్‌లో చాటింగ్

## బాధితుడి నుంచి 38.73లక్షలు వసూలు

**హైదరాబాద్,జూన్ 18,ప్రభాతవార్త:** నగరానికి చెందిన విశ్రాంత ఉద్యోగి(70)ని సైబర్ నేరగాళ్లు హనీ ట్రాప్ చేసి రూ.38.73 లక్షలు కాజేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వృద్ధుడికి ఫేస్‌బుక్‌లో ఓమహిళ పేరుతో ఫ్రెండ్ రిక్వెస్ట్ పెట్టారు. తండ్రి తమను వదిలేసి వెళ్లిపో యాడని, తల్లి టైలర్ వృత్తి చేస్తోందని పరిచ యం చేసుకున్నారు. చాటింగ్ చేసేందుకు ఇం టర్నెట్ సదుపాయం ఏర్పాటు చేయాలని కేబుల్ ఆపరేటర్ నంబర్ ఇచ్చారు. దీంతో ఆమె ఇచ్చిన నంబర్‌కు ఫోన్ చేసి మాట్లాడిన బాధితుడు రూ.10వేలు పంపించాడు. అనంతరం మహిళ నుంచి ఫేస్ బుక్ స్పందన లేకపోవడంతో కేబుల్ ఆపరేటర్‌తో బాధితుడు చాటింగ్ చేశాడు. సదరు మహిళ జబ్బు పడిందని, ఆస్పత్రిలో ఉందని చెప్పడంతో రూ.10లక్షలు పంపిచాడు. ఆతర్వాత క్రెడిట్ ద్వారా రూ.2.65 లక్షలు చెల్లించాడు. కొన్ని రోజుల తర్వాత మహిళ దుబాయి వెళ్లిపోయిందని, ఆమె కాంటాక్ట్ ఏమీ లేవని కేబుల్ ఆపరేటర్ బాధితుడికి చెప్పాడు. తన తల్లి, సోదరి మీతో మాట్లాడాలని అనుకుంటున్నారని కేబుల్ ఆపరేటర్ చెప్పగా సరే అన్న బాధితుడు వారితో చాటింగ్ చేశాడు. అనంతరం తల్లి, మైనర్ చెల్లితో చాటింగ్ చేశావని పోలీసులకు ఫిర్యాదు చేస్తానని కేబుల్ ఆపరేటర్ బెదిరించాడు. ఈ విషయాన్ని సెటిల్ చేసుకోవాలని పోలీస్ కానిస్టేబుల్ పేరుతో ఓ సందేశం బాధితుడికి వచ్చింది. బాలిక చదువు, తల్లి డ్వాక్రా రుణం చెల్లింపు నిమిత్తం రూ.12.5లక్షలు బాధితుడు చెల్లించాడు. సెటిల్ చేసిన కానిస్టేబుల్, ఎస్సైకి రూ. లక్ష ఇచ్చాడు. కొత్త ఎస్సైని వచ్చానని కేసు అవ్వకుండా ఉండాలంటే రూ.10లక్షలు ఇవ్వాలని మరో వ్యక్తి డిమాండ్ చేశాడు. దీంతో భయపడిన బాధి తుడు రూ. 7లక్షలు పంపించాడు. ఇలా మొత్తం రూ.38.73 లక్షలు బాధితుడి నుంచి సైబర్ నేరగాళ్లు కాజేశారు. మోసపోయానని గ్రహించిన బాధితుడు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలి: ఆర్.కృష్ణయ్య

## కేంద్ర ప్రభుత్వం తెచ్చిన సెన్సెక్స్ జీవోను తక్షణమే మార్చాలి: విహెచ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జూన్ 18, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్ర సత్య నారాయణ ఆధ్వర్యంలో 42శాతం రిజర్వేషన్ల హామీల అమలుకై మహా దీక్షలు చేపట్టారు. ఈ దీక్షా కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా ఆర్.కృష్ణయ్యతో పాటు కాంగ్రెస్ సీనియర్‌నేత వి.హనుమంతరావు, సీపీఐ నాయకులు నారాయణ, మాజీ స్పీకర్ మధు సూదనా చారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలలో 42శాతం రిజర్వేషన్ల అమలులో అయోమయానికి గురిచేస్తోందని ఆరోపించారు. కేంద్రానికి పంపామని రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులుపుకోవటం సమంజసం కాదని, రాజ్యాంగం ప్రకారం స్థానిక సంస్థల రిజర్వేషన్లు అమలు చేయటంలో రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి అధికారం ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి, ఆదర్శంగా నిలవాలని సూచించారు. వి.హనుమంత




బుధవారం జరిగిన మహాదీక్షలో నినాదాలు చేస్తున్న వివిధ పార్టీల నేతలు

రావు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు అమలుచేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డిలు అగ్రవర్ణాలు అయినప్పటికీ బీసీల గురించి ఆలోచన చేస్తున్నారని, ప్రధాని మోదీ బీసీ అయినప్పటికీ బీసీల సంక్షేమం గురించి పట్టించుకోవటం లేదని ఆరోపించారు. నిన్న కేంద్ర ప్రభుత్వం తెచ్చిన జీవో ప్రకారం క్యాస్ట్‌వైజ్ సెన్సెక్స్ కాకుండా కేవలం సెన్సెక్స్ అంటే బీసీలకు న్యాయం జరగదని, తక్షణమే ఆ జీవోను మార్చాలని కుల జన గణన జరిగే విధంగా జీవో చేయాలని డిమాండ్ చేశారు.

# అమెరికా కాన్సస్ స్టేట్ వర్సిటీతో వ్యవసాయ వర్సిటీ అవగాహన

## ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య

**అత్తాపూర్ జూన్18,ప్రభాతవార్త:** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం అమెరికాలోని కాన్సాస్ స్టేట్ యూనివర్సిటీతో ఎంతో కాలంగా ఉన్న సత్సంబంధాలను 12 ఏళ్ల విరామం తరవాత పునరుద్ధరించుకొంది. బుధవారం పిజెటిఏయు పరిపాలన భవనంలో జరిగిన ఓ కార్యక్రమంలో కాన్సస్ విశ్వవిద్యాలయం ప్రముఖ ప్రొఫెసర్, పంటల పరిశోధనా సంస్థ సంచాలకులు ప్రొఫెసర్ వి.వరప్రసాద్,పిజెటిఏయు ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ఒప్పంద పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. ఈ సందర్భంగా అల్దాస్ జానయ్య మాట్లాడుతూ 1964లో ప్రస్తుత వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటైన సమయంలో కాన్సస్ విశ్వవిద్యాలయం సహకరించిందని వివరించారు. అదేవిధంగా 70



ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న ఉపకులపతి అల్దాస్ జానయ్య, ప్రొ.వరప్రసాద్

ఏళ్ల క్రితం రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ కళాశాల, వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని 17 మంది ప్రొఫెసర్లకు పీహెచ్ డి చేసే అవకాశం కల్పించి మానవ వనరుల అభివృద్ధికి సాయం చేసిందని జానయ్య తెలిపారు. పునరుద్ధరించుకున్న ఒప్పందం ప్రకారం ఇటీవల పిజెటిఏయులో ఏర్పాటుచేసిన డిజిటల్ వ్యవసాయ కేంద్రం, సహజ వనరులు, పర్యావరణ కేంద్రానికి సంబంధించిన పరిశోధనాంశాలకు కాన్సస్ విశ్వవిద్యాలయం పూర్తి సహకారం అందిస్తుందని జానయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సీహెచ్ విద్యాసాగర్, అధికారులు, పూర్వ ఉపకులపతి డాక్టర్ ఎస్. రఘువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# కొమ్మిడి సుగుణ మృతికి మంత్రి సీతక్క సంతాపం

**హైదరాబాద్ జూన్ 18 ప్రభాతవార్త:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీర వనిత కొమ్మిడి సుగుణ మృతి పట్ల పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సంతాపం ప్రకటించారు.ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.సుగుణ మహిళా చైతన్యం,సమానహక్కుల కోసం అహర్నిశలు పోరాడిన గొప్ప త్యాగశీలి అని మంత్రి ఆమె సేవలను గుర్తు చేశారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్రాహ్మణపల్లిలో జన్మించిన సుగుణ చిన్న వయసులోనే భువనగిరి ఆంధ్ర మహాసభలో వాలంటీర్‌గా పని చేశారన్నారు.

# ఎన్టీఆర్ యూనివర్స్ సక్సెస్ సెలబ్రేషన్స్




తెలుగు నట దిగ్గజం ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలను దేశ విదేశాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలన్నీ దిగ్విజయంగా సాగాయి. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ యూనివర్స్ సక్సెస్ సెలబ్రేషన్స్ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ కుమారుడు నందమూరి రామకృష్ణ, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఛైర్మన్, టీడీపీ పొలిటికల్ సెక్రటరీ టీజీ జనార్ధన్, టీఎఫ్ పీసీ సెక్రటరీ, ప్రొడ్యూసర్ ప్రసన్నకుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నందమూరిరామకృష్ణ మాట్లాడుతూ, తెలుగు వారి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన మహానుభావుడు ఎన్టీఆర్. సినీ రంగంతో పాటు రాజకీయాల్లోనూ తన ప్రత్యేకత చూపించారు. ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాలు ఉన్నాయని నిరూపించారు. ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకల్ని దేశ దేశాల్లో ఘనంగా నిర్వహించుకున్నాం. ఆ సక్సెస్‌ను పురస్కరించుకుని ఎన్టీఆర్ యూనివర్స్ సక్సెస్ సెలబ్రేషన్స్ నిర్వహించుకుంటున్నాం. ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్న మా టీడీ జనార్ధన్‌కి ఇతరులకు నా అభినందనలు తెలియజేస్తున్నా. మేము విదేశాలకు వెళ్లినప్పుడు అక్కడి తెలుగు వారు ఎన్టీఆర్ పట్ల చూపించిన అభిమానం మాటల్లో చెప్పలేనంత సంతోషాన్ని కలిగించింది. ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ ఉన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను, ఆయన స్ఫూర్తిని ఇలాంటి కార్యక్రమాల ద్వారా మరింతగా తెలుగు ప్రజలకు చేరువచేయాలి అన్నారు.

ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఛైర్మన్ టీడీ జనార్ధన్ మాట్లాడుతూ, ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం కార్యక్రమాన్ని విజయవాడలో ప్రారంభించాం. మొదటి కార్యక్రమంలో సీఎం చంద్రబాబుతో పాటు ఏఎన్నార్, కృష్ణ, చిరంజీవి, దగ్గుబాటి వారి కుటుంబాల నుంచి అతిథులుగా పాల్గొన్నారు. ఆ తర్వాత అమెరికాలో కార్యక్రమం నిర్వహించారు. ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం గురించి తెలిసి దేశ విదేశాల్లోని అన్న అభిమానులు మా దేశంలో నిర్వహిస్తాం అంటూ ముందుకొచ్చారు. అలా దుబాయ్, సింగపూర్, బహ్రెయిన్, కువైట్, సౌదీ అరేబియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వంటి 8 దేశాల్లోని 13 నగరాల్లో ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం జరిపారు. ఇటీవల ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లో జరిగిన కార్యక్రమాల్లో రామకృష్ణ గారు, చంద్రమోహన్ రెడ్డి, నర్సిరెడ్డి, నారా రోహిత్, బోడె ప్రసాద్ పాల్గొన్నారు. ప్రపంచ సినీ చరిత్రలో ఎన్టీఆర్ వంటి గొప్ప నటుడు లేరు. ఆయన గొప్పదనం ఈతరం వారికి తెలిసేలా మొదట్లో ఒక వెబ్ సైట్ లాంచ్ చేశాం. టీఎఫ్ పీసీ సెక్రటరీ, ప్రొడ్యూసర్ ప్రసన్నకుమార్ ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం దేశ దేశాల్లో ఘనంగా జరగడం సంతోషకరం. నటుడిగా, ప్రజా నాయకుడిగా ఎన్టీఆర్ గురించి ఎన్నేళ్లయినా చెప్పుకోవచ్చు. సినీ రంగంలో హీరోగా వెలుగుతు న్నప్పుడు బాలీవుడ్, హాలీవుడ్ నుంచి ఆఫర్స్ వచ్చినా మన తెలుగు సినీ రంగం, తెలుగు ప్రేక్షకులకే నా నటన అంకితమని చెప్పి ఆ అవకాశాలు తిరస్కరించిన ఏకైక నటుడు ఎన్టీఆర్. ఇప్పుడు ఏపీలో చంద్రబాబు ఎన్టీఆర్ జయంతి రోజైన మే 28ని సెలవు దినంగా ప్రకటించారు.

# 'మెగా157' ముస్సోరి షూటింగ్‌లో నయనతార



మెగాస్టార్ చిరంజీవి, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి మోస్ట్ అవైటెడ్ మెగా157 చిత్రీకరణ శరవేగంగా సాగుతోంది. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీమతి అర్చన సమర్పిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం ముస్సోరీలో జరుగుతోంది. చిరంజీవి సరసన కథానాయికగా నటిస్తున్న నయనతార ముస్సోరీలో షూటింగ్‌లో జాయిన్ అయ్యారు. కథా పరంగా, తన పాత్రపై ఎంతో ఆనందంగా వున్న నయనతార, సినిమా ప్రమోషన్‌ల్లో చురుకుగా పాల్గొనాలని నిశ్చయించుకున్నారు. ఇటీవలే ఆమె ఒక ప్రత్యేక ప్రమోషనల్ వీడియో చేశారు. దీనికి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. రాబోయే ప్రచార కార్యక్రమాల్లో నయనతార అదరగొట్టబోతున్నారు. కమర్షియల్ ఫార్మాట్లలో హిలేరియస్ ఎంటర్ టైనర్స్ చిత్రాలను రూపొందించడంలో మాస్టర్ అయిన అనిల్ రావిపూడి ప్రమోషనల్ కంటెంట్‌ను రూపొందించడంలో స్పెషలిస్ట్. ఇప్పటివరకు ప్రతి ప్రమోషనల్ వీడియో మంచి ముద్ర వేసింది. ఇటివలే రిలీజ్ చేసిన వీడియోలో చిరంజీవి వింటేజ్ అవతార్‌లో కనిపించారు. ఈ చిత్రానికి సమీర్ రెడ్డి సినిమాటోగ్రాఫర్. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. తమ్మిరాజు ఎడిటర్. ఎస్. కృష్ణ, జి. ఆది నారాయణ కో రైటర్స్. ఎస్. కృష్ణ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఏఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్. మెగా157 మూవీ 2026 సంక్రాంతికి విడుదల కానుంది. నటీనటులు: మెగాస్టార్ చిరంజీవి, నయనతార, వీటీవీ గణేష్

సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం అనిల్ రావిపూడి, నిర్మాతలు: సాహు గారపాటి సుస్మిత కొణిదెల, బ్యానర్లు: షైన్ స్క్రీన్స్: గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్ సమర్పణ: శ్రీమతి అర్చన సంగీతం: భీమ్స్ సిసిరోలియో డీవోపీ: సమీర్ రెడ్డి ప్రొడక్షన్ డిజైనర్: ఎ.ఎస్.ప్రకాష్ ఎడిటర్: తమ్మిరాజు, రచయితలు: ఎస్ కృష్ణ, జి ఆది నారాయణ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్ కృష్ణ, లైన్ ప్రొడ్యూసర్ నవీన్ గారపాటి అడిషినల్ డైలాగ్స్: అజ్జు మహంకాళి, తిరుమల నాగ్ చీఫ్ కో డైరెక్టర్: సత్యం బెల్లంకొండ, పీఆర్వో: వంశీ శేఖర్, మార్కెటింగ్: హాష్‌ట్యాగ్ మీడియా.

# నేడే 'కాంబో క్రేజీ' టైటిల్ గ్లింప్స్ విడుదల



నువ్విలా, జీనియస్, రామ్ లీలా, సెవెన్ వంటి చిత్రాలతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న యంగ్ టాలెంటెడ్ హీరో హవీష్, సినిమా చూపిస్త మావ, నేను లోకల్, ధమాకా, మజాక వంటి సూపర్ హిట్ చిత్రాల దర్శకుడు నక్కిన త్రినాథరావు కాంబోలో ఓ క్రేజీ మూవీ రూపొందుతోంది. ఈ సినిమాకు సంబంధించిన టైటిల్ గ్లింప్స్ ను ఈ నెల 19న రిలీజ్ చేయబోతున్నారు. ఈ మూవీకి నిఖిల కోనేరు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.ఓ డిఫరెంట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా హవీష్, నక్కిన త్రినాథరావు మూవీ తెరకెక్కుతోంది. ఈ చిత్రానికి మిక్కీ జే మేయర్ సంగీతాన్ని అందిస్తుండగా, నిజార్ షఫీ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. ఇటీవలే ఫస్ట్ షెడ్యూల్ కంప్లీట్ చేసుకున్న ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో మేకర్స్ వెల్లడించనున్నారు. నటీనటులు హవీష్, తదితరులు. టెక్నికల్ టీమ్: నిర్మాణం: హార్నిక్స్ ఇండియా ఎల్ ఎల్ పి, ఫైట్స్: రామకృష్ణ, ఎడిటర్: ప్రవీణ్ పూడి, డీవోపీ: నిజార్ షఫీ, సంగీతం: మిక్కీ జే మేయర్, స్టోరీ, డైలాగ్స్: విక్రాంత్ శ్రీనివాస్, మార్కెటింగ్: క్రేజీ షాట్.

# పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా 'సంయుక్త'




డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి నటిస్తున్న తన అత్యంత ప్రతిష్టాత్మక పాన్ ఇండియా ప్రాజెక్ట్ షూటింగ్‌ను ప్రారంభించనున్నారు. హై ఆక్టేన్ కథలకు పాపులరైన పూరి, తన సిగ్నేచర్ మాస్, కమర్షియల్ స్టయిల్‌ని విజయ్ సేతుపతి మాగ్నెటిక్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో బ్లెండ్ చేసి ఒక యూనిక్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతున్నారు. ఈ చిత్రాన్ని పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, చార్మీ కౌర్ నిర్మిస్తారు. అన్ని ప్రీప్రొడక్షన్ ఫార్మాలిటీలు పూర్తయ్యాయి. ఈ సినిమాలోని కీలక నటీనటులను నిర్మాతలు ఒకరి తర్వాత ఒకరిని అనౌన్స్ చేస్తున్నారు. టబు, దునియా విజయ్ కుమార్ ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పుడు, టాలీవుడ్ లక్కీ చార్మ్‌గా సంయుక్త ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. ఇది రెగ్యులర్ హీరోయిన్ పాత్ర కాదు. సంయుక్త పాత్ర కథనంలో కీలకంగా ఉంటుంది. ఎమోషనల్ డెప్త్, పెర్ఫార్మెన్స్‌కి స్కోప్ వుండే పాత్రలో కనిపించబోతున్నారు. కథ, ఆమె పాత్రతో సంయుక్త చాలా థ్రిల్ అయ్యింది. షూటింగ్ స్టార్ట్ చేయడానికి ఆసక్తిగా వుంది. ఫస్ట్ షెడ్యూల్ కోసం లొకేషన్లను ఖరారు చేయడానికి టీం ఇటీవల హైదరాబాద్, చెన్నైలలో రెక్కీని పూర్తి చేసింది. జూన్ చివరి వారంలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. దేశవ్యాప్తంగా ప్రేక్షకులను అలరించే ఈ పాన్‌ఇండియా ప్రాజెక్ట్ తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలో విడుదలకానుంది. తారాగణం: విజయ్ సేతుపతి, సంయుక్త, టబు, విజయ్ కుమార్. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: పూరి జగన్నాథ్ నిర్మాతలు: పూరి జగన్నాథ్, చార్మి కౌర్.

# 'తమ్ముడు' నుంచి 'భూ అంటూ భూతం' సాంగ్



ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందుతున్న ప్రెస్టీజియస్ మూవీ తమ్ముడు. దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూలై 4న తమ్ముడు సినిమా వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ భూ అంటూ భూతం.. రిలీజ్ చేశారు. మేనకోడలు బేబి దిత్యకు మేన మామ నితిన్ ధైర్యం చెప్పే సందర్భంలో ఈ పాటను చిత్రీకరించారు. భూ అంటూ భూతం.. పాటను అజనీష్ లోకనాథ్ బ్యూటిఫుల్‌గా కంపోజ్ చేయగా, అనురాగ్ కులకర్ణి, అక్షిత పోల ఆకట్టుకునేలా పాడారు. సింహాచలం మన్నేలా లిరిక్స్ రాశారు. భూ అంటూ భూతం.. పాట ఎలా ఉందో చూస్తే భూ అంటూ భూతం వస్తే ఆగకే అమ్మాడీ, ఛూమంత్రం వేసి దాంతో బొమ్మలాటలాడాలి. భూ అంటూ భూతం వస్తే ఆగకే అమ్మాడీ, ఛూ మంత్రం వేసి దాంతో బొమ్మలాటలాడాలి..పుట్టగానే నేరుగా నువు పరుగెత్తలే, పట్టుకుంటూ పడుతూ నడకేనేర్చావే, భయపడి అడుగు ఆపకే..అంటూ సాగుతుందీ పాట. నటీనటులు నితిన్, లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ, స్వసిక విజయన్, బేబీ శ్రీరామ్ దిత్య, తదితరులు. టెక్నికల్ టీమ్: సినిమాటోగ్రఫీ కేవీ గుహన్ ఎడిటింగ్: ప్రవీణ్ పూడి, మ్యూజిక్: అజనీష్ లోకనాథ్, పీఆర్వో: వంశీ కాకా, జీఎస్ కే మీడియా, బ్యానర్: శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్.

## మిర్నా మీనన్ నయా లుక్



# '8 వసంతాలు' ప్రి రిలీజ్ ఈవెంట్



పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన 8 వసంతాలు ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమోతోంది. ఈ చిత్రానికి ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించారు.అనంతిక సునీల్‌కుమార్ లీడ్ రోల్ పోషించారు. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మించిన 8 వసంతాలు సోల్‌ఫుల్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతోంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం జూన్ 20న వరల్డ్ వైడ్ విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్‌గా ప్రిరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ప్రిరిలీజ్ ఈవెంట్‌లో డైరెక్టర్ ఫణీంద్ర నర్సెట్టి మాట్లాడుతూ, అందరికి నమస్కారం. మైత్రి మూవీ మేకర్స్ నవీన్ గారు, రవి చాలా అద్భుతమైన వ్యక్తులు. చిన్న సినిమా పెద్ద సినిమాని కాదు... మంచి సినిమానా కాదా అనేది చూస్తారు. ఒక మంచి సినిమా వస్తే చేస్తారనే దానికి నేనే నిదర్శనం. మనిషిని మనిషిగా చూడటం చాలా కష్టం. మైత్రి మూవీ మేకర్స్ మనిషిని మనిషిలాగా చూస్తారు. అందుకే ఇండియాలో బిగ్గెస్ట్ ప్రొడక్షన్ హౌస్‌గా వున్నారు. ఈ సినిమాతో ఒక మంచి నిర్మించారనే పేరు వారికి వస్తుందని ఖచ్చితంగా చెప్పగలను. చాలా మంది కొత్తవారికి ఉనికిని ఇచ్చారు. ఇది డబ్బు కంటే చాలా గొప్ప విషయం. ఈ సందర్భంగా మా టీం తరఫున వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. మంచి కథ ఉంటే మైత్రిలోకి ఎలాగోలా రావచ్చు. సినిమాకి పని చేసిన నటీనటులకు టెక్నీషియన్స్‌కి అందరికీ పేరుపేరు నా ధన్యవాదాలు. అనంతిక ఈ సినిమా చేయడానికి డబ్బు కూడా అక్కర్లేదని చెప్పింది. టాలెంట్ కంటే ఇలాంటి పాషన్ ఉండడం చాలా గొప్ప విషయం. ఒక 17 ఏళ్ల అమ్మాయికి డబ్బు సంపాదించుకోవడం తెలుసు, వద్దు అనుకోవడం తెలుసు. ఇది చాలా గొప్ప విషయం. తను చాలా గొప్ప పెర్ఫార్మర్ అవుతుంది. శుద్ధి అయోధ్య పాత్రలో అద్భుతంగా నటించింది. ఈ సినిమా ఓపెన్ సీక్వెన్స్ మిస్ అవ్వొద్దు. సినిమా అంతా రివర్స్‌లో వెళ్తుంది. అందుకే ఓపెనింగ్ సీక్వెన్స్ ఎవరు మిస్ అవ్వద్దు అని కోరుతున్నాను. చాలా మంది కమర్షియల్ సినిమా తీయొచ్చు కదా అంటున్నారు. పెన్ ఓ పదినిమిషాలు పక్కన పెట్టి ఈ ప్రేమ, మనసుకు సంబంధించిన విషయాలు ఎందుకని ఆలోచిస్తే ఎలా ఉంటుందో వారణాసిలో ఫైట్ చూస్తారు. ఇంత బలంగా చెప్పడానికి కారణం ఆలోచన, టీం వర్క్. కమర్షియల్ సినిమా తీయలేక కాదు తీయాలని లేక. నాకు ఆడియన్స్‌పై ఎప్పుడూ నమ్మకం వుంది. తప్పకుండా ఈ ప్రయత్నాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారు. సినిమా చూసిన తర్వాత ప్రేమ తత్వం బోధపడుతుంది. ప్రేక్షకుడిగా థియేటర్‌కి వెళ్ళిన ప్రేక్షకులు ప్రేమికులిగా తిరిగివస్తారు. జూన్ 20న తప్పకుండా సినిమా థియేటర్స్‌లో చూడాలని కోరుతున్నాను అన్నారు. హీరోయిన్ అనంతిక మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. అయోధ్య లాంటి గొప్ప పాత్రలో నన్ను నమ్మిన ఫణింద్రకి ధన్యవాదాలు. ఇప్పటి వరకు నాలుగైదు సినిమాలు చేశాను. కానీ ఇలాంటి ఎక్స్పీరియన్స్ నా జీవితంలో ఎప్పుడూ లేదు. ఇదంతా ఒక డ్రీమ్ లాగా ఉంది. శుద్ధి లాంటి స్ట్రాంగ్ క్యారెక్టర్ చేస్తానని అని ఎప్పుడూ అనుకోలేదు. ఫణి వల్లే సాధ్యమైయింది. యాక్షన్ ఎమోషన్ లవ్ అన్ని ఎలిమెంట్స్ ఉన్న సినిమా ఇది. అయోధ్య పాత్రకు చాలా డీప్‌గా కనెక్ట్అయ్యాను. ఆడియన్స్ కూడా అలా డీప్‌గా కనెక్ట్ అవుతారని నమ్ముతున్నాను. చాలా స్పెషల్ మూవీ ఇది. మైత్రి లాంటి బిగ్గెస్ట్ ప్రొడక్షన్ హౌస్‌లో పనిచేయడం చాలా ఆనందంగా ఉంది. ఎంతోమంది హీరోయిన్స్ ఉన్నప్పటికీ ఈ క్యారెక్టర్‌లో నన్ను బిలీవ్‌చేసిన మైత్రి మూవీ మేకర్స్‌కి థాంక్యూ. మీ జర్నీలో చాలా సపోర్ట్ చేశారు. విశ్వ చాలా విజువల్స్ ఇచ్చారు. ప్రతి ఫ్రేం ఒక పెయింటింగ్ లాగా ఉంటుంది. ఈ సినిమాలో పని చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఈ సినిమా తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది.

# 'కుబేర' లాంటి కథ చెప్పడం ఆనందంగా ఉంది



డైరెక్టర్ శేఖర్ కమ్ముల

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న, హైలీ యాంటిసిపేటెడ్ పాన్‌ఇండియా మూవీ శేఖర్ కమ్ముల కుబేర. అద్భుతమైన తారాగణంతో కుబేర ఇండియన్ సినిమాలో గేమ్‌ఛేంజర్‌గా నిలవబోతోంది. ఇప్పటికే విడుదలైన కుబేర ప్రమోషనల్ కంటెంట్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. పోయిరా మామ, ట్రాన్స్ ఆఫ్ కుబేర, పీపీ డమ్ డమ్ సాంగ్స్ చార్ట్ బస్టర్ రెస్పాన్స్‌తో మ్యూజిక్ చార్ట్స్‌లో టాప్ ట్రెండింగ్‌లోవున్నాయి. శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి శీజుదిలిలిశపై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని హై బడ్జెట్ హై ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మిస్తున్నారు. కుబేర తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో జూన్ 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ శేఖర్ కమ్ముల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**కుబేర తీయడానికి మోటివేషన్ ఏమిటి?** మోటివేషన్ అంటూ ఏం లేదు కానీ ఇది ఒక ఇంట్రెస్టింగ్ లైన్ అనిపించింది. ఒక సూపర్ రిచ్ ప్రపంచం, ఇంకొకటి అట్టడుగున ఉండే ప్రపంచం.. బిలినియర్ వర్సెస్ బెగ్గర్.. అది ఇంట్రెస్టింగ్‌గా అనిపించింది. నిజానికి ఇది కథగా చెప్పడం చాలా కష్టం. చాలా పెద్ద పాయింట్. అది మెల్లగా ఇవాల్వ్ అయిన ఒక ఎమోషనల్ థ్రిల్లర్ తయారయింది. అక్కడ నుంచి డెవలప్ చేయడం జరిగింది. ఈమధ్యకాలంలో చాలా సినిమాలు కథలు వస్తున్నాయి కానీ ఇలాంటి ఒక కథ నేను చెప్పినందుకు చాలా ఆనందంగా ఉంది. ఇలాంటి కథ డెఫినెట్‌గా చెప్పబడాలి. ఈ కథ అవేర్నెస్‌ని తీసుకొస్తుంది. మంచి థ్రిల్లింగ్ పాయింట్.

**ఈ కథకు నాగర్జున గారే కావాలి మీరు పట్టుపట్టారని తెలిసింది?**

కొన్ని షేడ్స్ ఉన్న క్యారెక్టర్స్ నాగార్జున చేస్తే బాగుంటుంది. ఈ క్యారెక్టర్‌కి ఆయన పర్ఫెక్ట్ యాప్ట్. ఆయనని స్క్రీన్ మీద చూసినప్పుడు ఒక వావ్ ఫ్యాక్టర్ ఉంటుంది. అయితే ఇందులో ఆయన్ని ఒక వేరే విధమైన యాక్టింగ్, మేనేజర్స్‌తో క్యారెక్టర్‌కి తగ్గట్టుగా చూపించడం జరిగింది.

**కుబేర పాత్ర కోసం ధనుష్‌ని ఎంపిక చేయడానికి కారణం?**

ఈ క్యారెక్టర్‌ని ఆయన తప్పితే ఎవరూ చేయలేరు. సినిమా చూసిన తర్వాత ఆడియన్స్ ఇదే మాట చెబుతారు. అంతా అద్భుతంగా పెర్ఫాం చేశారు. అవుట్ స్టాండింగ్ పర్ఫామెన్స్ అనేది చిన్న మాట. ఆ క్యారెక్టర్‌లో ఇంకా ఎవరిని ఊహించలేరు.

# ఒంటరి మహిళలకు ఉపాధి



ఒక పక్క భర్త చనిపోయిన ... మరో పక్క కుటుంబ పోషణ ఇలాంటి పరిస్థితుల్లో ఎవరిపై ఆధారపడాలో తెలియక ఎంతోమంది మహిళలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటారు. వాళ్లను చూసి చలించిపోయారు ఉమాకార్తీక్ వాళ్లకు తనవంతు సహాయం చేస్తున్నారు. ఎలాగంటే.

తన పుట్టిపెరిగింది హైదరాబాద్ తండ్రి ప్రైవేటు ఉద్యోగి, నలుగురు సంతానం. దాంతో ఆమె ఇంటర్ నుంచే చదువుకుంటూ ఉద్యోగం చేసేవారు. డబ్బుల్లేక ఫీజు కట్టలేని పరిస్థితుల్లో తెలిసిన వాళ్ల సాయం కోరేవారట. అలా డిగ్రీ పూర్తిచేసి బ్యాంక్‌లో కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగం తెచ్చుకున్నారు తన సంపాదనలో కొంత మొత్తం అవసరమైన వాళ్లకి ఇచ్చేవారట. పెళ్లి, పిల్లలు పుట్టడంలో ఉద్యోగం మానేశారు కుటుంబ బాధ్యతల్లో పడిపోయిన ఆమెనీ కొవిడ్ మళ్లీ సామాజిక సేవవైపు నడిపించింది. 'మా బంధువుల్లో ఒక అమ్మాయికి పెళ్లై రెండేళ్లే కొవిడ్‌లో భర్త చనిపోయారు. ఆమె ఇద్దరు పిల్లలు చదువు లేదు అత్తింటి వాళ్లు ఆదుకోలేదు. తల్లిదండ్రులు



చనిపోవడంతో పుట్టింటికి వెళ్లలేకపోయింది. ఫోన్ చేసి ఎలా ఉన్నావని అడిగితే తన బాధ చెప్పుకొని ఏడ్చింది తెలిసిన వాళ్ళు ఇంకొకరిదీ ఇదే పరిస్థితి తల్లీ, తండ్రీ ఇద్దరూ కొవిడ్ వల్ల చనిపోయారు. పిల్లలు ఆనాధల య్యారు. ఎవ్వరూ పట్టించుకోలేదు. అనాధశ్రమంలో చేర్చారు. ఇలాంటి ఘటనలు చాలానే చూశా నంటారు ఉమ. అప్పుడే భర్త చనిపోయి, కుటుంబ పోషణ భారమై ఇబ్బందులు పడుతున్న మహిళల్ని అదుకోవాలను కున్నారు. పీజు కట్టలేక చదువు ఆపేసిన పిల్లలని ఎంపిక చేసుకున్నారు. తను పొదుపు చేసిన వాళ్ల చదువులకు ఖర్చుబెట్టడం మొదలుపెట్టారు. అయితే మొదట సాయం చేస్తే చాలనుకున్నారట. ఆ ఇద్దరు ముగ్గురై నలుగురై ఇప్పటి వరకు 100 మందికి ఫీజులు కట్టారు. ఆ ఒంటరి మహిళలకు ఉపాధి కూడా చూపిస్తున్నారు. ఆమె చేస్తున్న పని నచ్చి సాయం చేయడం మొదలుపెట్టారు ఒక టీమ్‌గా ఏర్పాటై 'ఆర్‌జె ఇన్‌స్పిరేషన్ హ్యాండ్' ఎన్జీవోనూ ఏర్పాటు చేశారు. బంధువులు, మిత్రుల నుంచి డొనేషన్లు సేకరించి అవసరమైనవాళ్లకి అందిస్తున్నారు. 'సాయం చేయడం ఎంత ముఖ్యమో .. అది నిజం చేయడం ఎంత ముఖ్యమో.. అది నిజంగా అవసరమున్న వాళ్లకి అందిస్తున్నారు. వాళ్ళకే చేరుతోందా అన్నది చూడటమూ అంతే ముఖ్యం అంటారామె. అందుకే తనని ఆశ్రయించిన వారింటికి వెళ్లి, పరిస్థితులు తెలుసుకుని సహకరిస్తున్నారు. వారంలో రెండు రోజులు దానికి కేటాయిస్తున్నారట. అలు ఇల్లాలిగా, ఇటు సమాజ సేవకురాలిగా ఒంటరి మహిళల్ని ఆదుకుంటోన్న ఉమ ప్రయత్నం అభినందించదగినదే కదూ.

# ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే ఆర్చ్ వంతెన



**ఎత్తైన పర్వతాలు, సూదుల్లా గుచ్చే చలిగాలులు... అత్యంత క్లిష్టమైన వాతావరణం. కానీ అవేమీ లెక్కచేయలేదు. ఉక్కు సంకల్పంతో బృందంతో కలిసి 17 ఏళ్లు అహోరాత్రులు శ్రమించారు. చేపట్టిన ప్రాజెక్టును పూర్తిచేశారు... దానికి కన్సల్టెంట్‌గా వ్యవహరించిన గాలి మాధవీలత. కష్టతరమైన ఆ ప్రాజెక్టే చినాబ్... కాశ్మీర్‌ను దేశంలోని ఇతర ప్రాంతాలతో కలిపే ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే ఆర్చ్ వంతెన. భారతీయ ఇంజినీరింగ్‌లోనే గొప్ప మైలురాయి. ఆ అద్భుత నిర్మాణం గురించి తెలుసుకుందాం..**

జమ్మూశ్రీనగర్ రైల్వే లైన్‌ను అనుసంధానించాలనేది 130 ఏళ్ల నాటి కల. ఎట్టకేలకు సాకారమైంది. భారతీయ రైల్వే 2004లో ఉధంపూర్ బారాముల్లాల్ని కలిపే రైలు మార్గంలో చినాబ్ పైన వంతెన నిర్మించాలనుకుంది. అలాంటి ప్రతిష్టాత్మక నిర్మాణంలో నేనూ భాగమవడం గర్వంగా ఉంది. ఈ వంతెన చినాబ్ నదికి 359 మీటర్లఎత్తులో ఉంది. అంటే, ఐఫెల్ టవర్ కన్నా 35 మీటర్ల ఎత్తు ఎక్కువ అయితే ఈ వంతెన నిర్మాణం అంత తేలికగా సాధ్యం కాలేదు. 2005లో ఆ స్థలాన్ని సర్వే చేయడానికి కొంతదూరం పడవలోనూ పర్వతాల దగ్గరకు కాలినడకనా వెళ్లాల్సి వచ్చింది. అక్కడికి చేరుకోవడమే దుసాహసం అనిపించింది. పాకిస్థాన్‌కి సమీపంలోని అత్యంత సున్నితమైన ప్రదేశం. అప్పుడే అర్థమైంది. ఇది అనుకున్నంత సులభం కాదని, వీటికితోడు విదేశాల్లో ఈ ప్రాజెక్టు గురించి వివరించేందుకు వెళ్లినప్పుడు అసాధ్యం అనేవారంతా. కానీ సాధ్యం చేసి చూపించాం. అదీ పూర్తిగా ఇండియన్ టెక్నాలజీతోనే.


**అడుగడుగునా సవాళ్లు...** ఎత్తైన రెండు కొండలు. కింద నది. వాటి మధ్యలో వంతెన నిర్మించాలి. కొండల్ని చెక్కేటప్పుడు రాళ్ల రహస్యాలెన్నో బయటపడేవి. రాళ్ల మధ్య పెద్ద పెద్ద కుహరాలు కనిపించేవి. వాటిని సవరించకపోతే కొండ చరియలు విరిగిపోతాయి. సిమెంట్‌తో గ్రౌటింగ్ చేసి ఖాళీల్ని పూరించాం రాళ్ల పడిపోకుండా ఊతంకోసం స్టీల్ యాంకర్లను అమర్చాం. ఆ రాళ్లతీరు అర్థంగాక స్టీల్ మాంకర్ల పొడవూ అమరికా.. ఝుల్లీ మళ్లీ లెక్కించాల్సి వచ్చేంది. ఎప్పటికప్పుడు ప్లాన్ మార్చుకోవాల్సి వచ్చేది. దాంతో 'డిజైన్ యాజ్ యూ గో' పద్ధతినే అనుసరించాం. పైగా భూకంపాలు ఎక్కువగా వచ్చే ప్రాంతం. దాంతో పునాదుల్ని లోతుగా వేయాల్సి వచ్చింది. వంతెన పై భాగంలో గంటకు 260 కి.మీ. వేగంతో వీచే గాలులు.. వాటినీ దృష్టిలో పెట్టుకుని 120 ఏళ్ల వరకూ ఎలాంటి సమస్యా రాకుండా నిర్మించాం.


**కుటుంబంతో కశ్మీర్‌కి...**మాది ప్రకాశంజిల్లా ఏరుగుండ్లపాడు. ఇంటర్ వరకూ ప్రభుత్వ స్కూలు, కాలేజీల్లోనే చదివా.. ఇంజినీరింగ్ జేఎన్టీయూ కాకినాడలో చేశాను. వరంగల్ నిట్‌లో ఎంటెక్ చేశా. మద్రాస్ ఐఐటీలో పీహెచ్‌పీ చేసి, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్సీ)లో రాక్ మెకానిక్స్‌లో పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ చేశాను.



గువాహటి ఇంటిలో ఏడాదిపాటు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేశా. ఆ తరవాత బెంగళూరు ఐఐఎస్‌లో చేరా. ప్రస్తుతం హెచ్‌పీజీ ప్రొఫెసర్‌గా ఉన్నా అక్కడే సెంటర్ కొండ సస్టెయినబుల్ టెక్నాల్యాషన్ ఛైర్‌పర్సన్‌గా అనేక ప్రాజెక్టులకు నాయకత్వం వహించారు. బయట ఈ వంతెన నిర్మాణ బాధ్యతను నార్త్ రైల్వే ఆఫ్కాన్స్ సంస్థకు ఇచ్చింది. ఆ సంస్థకు జియో కలిపి టెక్నికల్ కన్సల్టెంట్‌గా ఉండటంతో ప్రాజెక్టులో పనిచేసే అవకాశం వచ్చింది. రాక్ మెకానిక్స్‌లో ఉన్న బారిగా అనుభవం వల్లే రివాబ్ ప్రాజెక్ట్ బాధ్యతల్ని విజయవంతంగా నిర్వర్తించా. 2022లో నిర్మాణం పూరి పూర్తయింది. దాదాపు 17 సంవత్సరాల తరువాత ట్రయల్ రన్లు జరిగాయి. ప్రతిష్టాత్మక ఈ ప్రాజెక్టు కోసం ఎన్నో త్యాగాలు చేశా. ఎప్పుడంటే అప్పుడు వెళ్లాల్సి వచ్చేది. నాకు మొదటిసారి 2006లో బాబు పుట్టాడు. అలాగే వెళ్లేదాన్ని ఈ ప్రయాణంలో మావారు హరిప్రసాద్ రెడ్డి, పిల్లలు శౌర్య అభిజ్ఞ ఎంతో సహకరించారు. మొదట్లో అక్కడకు వెళ్లడానికి రోడ్డు మార్గం కూడా లేదు. జమ్మూ వరకూ వెళ్లి అక్కడి నుంచి క్రాబ్రాకి మరో వాహనంలో చినబ్ దగ్గరకు వెళ్లాల్సి వచ్చింది. ప్రాజెక్టు ప్రారంభమయ్యాకే రోడ్డు వేశారు. కొండగాలి ఈడ్చి కొట్టేది కొన్ని రోజుల వరసగా నాలుగైదు రోజులు నిద్ర ఉండేది కాదు అయితేనేం వ్యూహాత్మక ప్రణాళికలతో ప్రారంభం నుంచి తుది వరకూ ప్రాజెక్టులో కోలగా ఉండటం ఆనందాన్ని మిగిల్చింది. నిర్మాణ సమయంలో ఎన్నోసార్లు ఆ బ్రిడ్జి మీదకు వెళ్లా. అంతెత్తులో చల్లగాలినీ ఆస్వాదించం. ఇప్పుడూ వంతెన మీదుగా అందిరిలానే నేనూ కుటుంబంతో కలిసిరైల్లో కశ్మీర్‌ను దర్శించాలనుకుంటున్నా.

# జిగేల్ జిలేబీ నెక్లెస్













పెళ్ళో, పేరంటమో మెడ నిండుగా నగలు వేసుకుంటే ఆ అందమే వేరు. అలాగని ఒకటికి మించి మరొకటి పెట్టుకోవడాన్ని ఇష్టపడటం లేదు. మీరూ అంతేనా! అయితే, మిమ్మల్ని ఈ జిలేబీ నెక్లెస్ కచ్చితంగా మెప్పిస్తుంది. జిలేబీ ఏంటి, నెక్లెస్ ఏంటి అనుకుంటున్నారా? మనందరం వేడివేడిగా తినడానికి ఇష్టపడే తియ్యని జిలేబీ మాదిరిగానే ఈ నెక్లెస్ పట్టీనీ డిజైన్ చేస్తున్నారు. దాన్ని పోలి ఉంటుందనే ఈ పేరొచ్చింది. అటు సంప్రదాయాన్నీ ఇటు సౌందర్యాన్నీ ప్రతిబింబించేలా ఈ నెక్లెస్‌లను తీర్చిదిద్దుతున్నారు. ఈ్బపసిడి నగకు కుందన్లు, నవరత్నాలు, రాళ్లు... నిలిచిపోవడంతో.... ఒక్కటి పెట్టుకున్నా ధగధగలాడిపోవచ్చు. ఈ నెక్లెస్‌కి గుత్తపూసలు, మామిడిపిందెలు, బొట్లు... వంటి అలంకరణలు చేర్చి కొత్తదనం సృష్టిస్తున్నారు. వీటిని ఓసారి మీరూ చూసేయండి.

















# పుస్తక పఠనం ఎంతో ప్రయోజనకరం

కొంతమంది పిల్లలు గట్టిగా బయటకు చదివితే నెమ్మదిగా చదవలేవా అంటూ తిడుతుంటాం. కానీ ఇలా పుస్తక పఠనం చేయడం వల్ల కొన్ని ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు. నిపుణులు. అవేంటంటే..

- పిల్లలు పుస్తకంలో పదాలను గుర్తిస్తూ బయటకు చదివేటప్పుడు వాటిని గుర్తుంచుకోవడానికి ప్రయత్నిస్తారు. అంతేకాదు విషయాన్ని సులభంగా గ్రహించగలుగుతారు. ఇది వారిలో జ్ఞాపకశక్తి పెంచుతుంది.
- .విని నేర్చుకునే వారిని ఆడియో లెర్నర్స్ అంటారు. ఇలాంటివారు దేన్నైనా శ్రద్ధంగా వినడానికి ప్రయత్నిస్తారు. వారిలో భాషానైపుణ్యం మెరుగుపడి చిన్నతనం నుంచే ఉచ్చారణ అలవాటు అవుతుంది. పదాలు సులభంగా నేర్చుకుంటారు.
- చాలామంది పిల్లలకు చదవమంటే చిరాకు వస్తుంది. అదే గట్టి చదువు అంటే మాత్రం ఎంతో హుషారుగా ఉంటారు. దీని వల్ల వారిలో ఉన్న ఒత్తిడి, ఆందోళనలు దూరం అవుతాయని అంటూన్నారు.



## చెలి చిట్కా


వామును నీళ్ళలో నానబెట్టి ఆ నీటిలో కొద్దిగా ఉప్పు కలిపి తాగితే వాంతులు తగ్గుతాయి.

# వ్యథ బలవంతపు పెళ్ళి మంచిది కాదు



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

ప్రశ్న : మా అమ్మాయి ఆలోచనలు దారితప్పుతున్నాయి. చదువు, సంధ్య మానేసి ప్రేమ, దోమ అంటోంది. చాల కష్టపడి చదివి మెడిసిన్‌లో సీటు సంపాదించింది. మొదటి సంవత్సరంలోనే ఒక అబ్బాయి మోజులో పడింది. మార్కులు తగ్గడంతో అనుమానం వచ్చి ఆరాతీస్తే ఆమె ప్రేమ వ్యవహారం బయటపడింది. దీనితో ఇంటికి తీసుకుని వచ్చి మందలించాము. ఇక నుంచి బుద్ధిగా చదువు కుంటానని చెప్పడంతో నమ్మి తిరిగి హాస్టల్లో పెట్టాము. అయినా ఆమె బుద్ధి మారలేదు. అబ్బాయితో కలిసి సినిమాలు షికార్లకు వెళ్లుతోంది. ఆమె స్నేహితుల ద్వారా విషయం తెలిసింది. దీంతో కొంత కఠినమైన నిర్ణయం తీసుకున్నాము. కాలేజి మాన్పించి పెళ్ళి చేస్తే మంచిదని భావించాము. మా బంధువులలో సన్నిహితులకు చెప్పాము. వారు కూడ మా నిర్ణయాన్ని సమర్థించారు. మా మామకూడ అదే మంచిదన్నారు. పెళ్ళి చేస్తే పిచ్చికుదురుతుందని సామెత కూడ చెప్పారు. దీనితో మా బంధువుల అబ్బాయితో మాట్లాడి పెళ్లికి ఒప్పించాము. మా అమ్మాయి కూడ బలవంతం మీద సమ్మతించింది. వచ్చే నెలలో ముహూర్తం కుదిరింది. మేము పెళ్ళి ఏర్పాటున చేసుకుంటుండగా ఆమె తన ప్రియుడితో కలిసి వెళ్ళి పోయింది. గుడిలో పెళ్ళి చేసుకోవడానికి ప్రయత్నం చేశారు. అయితే మా అమ్మాయి 18 ఏళ్ళు, అబ్బాయికి 17 ఏళ్ళు కావడంతో యే గుడిలోను సమ్మతించలేదు. మేము పోలీసు లకు ఫిర్యాదు చేయడం వల్ల వారు వెదికి తమిళనాడులోని తిరుత్తణిలో పట్టుకున్నారు. అబ్బాయి తల్లితండ్రులను మమమల్ని పిలిపించి కౌన్సెలింగ్ చేసి పంపేశారు. అమ్మాయి ఇంటికి వచ్చినప్పటి నుంచి ముఖావంగా ఉంటోంది. సరిగా అన్నం తినడంలేదు. ఒంటరిగా తనగదిలోనే ఉంటోంది. ఈ విషయం పెళ్ళి చేయాలనుకుంటున్న అబ్బాయి, అతని తల్లితండ్రులకు తెలిసింది. అయితే వారికి సర్ధి చెప్పాము. వారు కూడ క్షమించి పెళ్ళికి సమ్మతించారు. ఈ దశలో ఆమె మనసు మార్చి పెళ్లికి ఒప్పించే మార్గం చెప్పండి. - ఒక సోదరి, కడప



జవాబు : అమ్మా అమ్మాయి ప్రేమ పేరుతో వ్యామోహంలో పడింది అనడంలో సందేహం లేదు. అంత మాత్రాన ఇష్టంలేని వ్యక్తితో బలవంతంగా పెళ్ళి చేయడం ఎంత మాత్రం మంచిది కాదు. ఇటీవల ఇష్టంలేని పెళ్ళి చేసుకుని, ప్రియుడితో కలసి భర్తను చంపిన భార్యల సంఘటనలు కొనినన వెలుగు చేశాయి. ఒకామె విహార యాత్రకు తీసుకెళ్ళి కిరాయి గుండాలతో చంపిం చింది. ఒకామె భర్తకు విషయం పెట్టి హతమార్చింది. ఇలాంటి సంఘట నలు చూసిన తరువాత కూడ ఆమెకు బతవంతంగా పెళ్లి చేయడం తగదు. ముందు ఆమెకు అనుభవం ఉన్న సైకాల జిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయించండి. డిప్రెషన్ ఎక్కువగా ఉంటే సైకియాట్రిస్టు ద్వారా చికిత్స చేయించండి. ఆమె కోలుకున్న తరువాత తిరిగి కాలేజీకి పంపండి. తన లక్ష్యాన్ని గుర్తుచేసి, సాధస్తే వచ్చే ఫలితాలు వివరించండి. డాక్టరు అయిన తరువాత పెళ్లి చేసు కోమని చెప్పండి. ఆమె ఇప్పుడు వ్యామోహానికి గురై తప్పుడు నిర్ణయం తీసుకున్నది. కొంత వివేకం కలిగిస్తే చదువుపై దృష్టి పెడుతుంది. మెడిసిన్ పూర్తయే నాటికి పిజి చేయలన్న లక్ష్యం ఏర్పాటు చేసుకుం టుంది. కెరీర్ మీద దృషి పెట్టడంతో ప్రేమ, పెళ్ళి వ్యవహారాలు పక్కన పెడుతుంది. హోదా పెరిగిన తరు వాత తగిన వ్యక్తిని భర్తగా స్వీకరించా లని లక్ష్యంగా పెట్టుకుంటుంది. తన జీవితాన్ని సాఫీగా గడిపేందుకు ప్రయత్నిస్తుంది. సహజంగా ఆ టీనేజిలో అమ్మాయిలు, అబ్బాయిల్లో హార్మోన్ల ప్రభావం ఉంటుంది. ఎక్కువ అయిన వారు వ్యామోహానికి గురవుతుం టారు. అంత మాత్రాన తప్పు పట్టాల్సిన పనిలేదు. అలాంటి వారికి సరైన మార్గనిర్దేశం చేయడం పెద్దల బాధ్యత అన్న విషయం గుర్తించండి.

# ఉప్పు ఏది వాడుతున్నారు?

ఎంత గొప్ప వంట చేసినా చిటికెడు ఉప్పు వేయకపోతే దాన్ని రుచి చూడలేం. అయితే, మనం ఒకప్పుడు కల్లుప్పునీ, ఈ మధ్యకాలంలో అయొడైజ్డ్ సాల్ట్‌నీ ఎక్కువ వాడుతున్నాం. కానీ, ఇందులోనూ బోలెడు రకాలున్నాయని తెలుసా?



**రాతి ఉప్పు:** హిమాలయన్ పిక్ సాల్ట్.. లేత గులాబీ రంగులో కనిపించే ఇందులో ఐరన్ ఆక్సైడ్ ఎక్కువగా ఉంటుంది. అందుకే దీనికా ఛాయ వచ్చింది. సాధారణ ఉప్పులో కంటే ఇందులో సోడియం తక్కువ. ఉప్పు తక్కువ వాడాలనుకునేవారు దీన్ని ఎంచుకుంటే మంచిది. సూపులు, సలాడ్లలో ఎక్కువగా వినియోగిస్తారు.

**కోషెర్ సాల్ట్:** ముతకగా ఉండే ఈ ఉప్పుతో ఆహార పదార్థాలు నిల్వ చేస్తారు. కాక్‌టెయిల్ గ్లాసుల చుట్టూ పూయడానికీ వాడతారు. వేపుళ్లు, గ్రిల్ వంటకాలకు ముందు చికెన్, కూరగాయలు వంటివాటిని మారినేట్ చేసేందుకూ దీన్ని ఎక్కువగా వినియోగిస్తారు.

**సెల్టిక్ సాల్ట్:** లేత బూడిద రంగులో ఉండే ఈ ఉప్పులో తేమ ఎక్కువ. సాధారణ ఉప్పుతో పోల్చితే దీనిలో ఖనిజాల గాఢత సోడియం తక్కువే. రుచినీ పెంచుతుంది.

**నల్లఉప్పు:** దీనిలో ఇనుము, ఇతర ఖనిజాలు ఉండటం వల్ల దీనికా పేరు వచ్చింది. చాట్, పానీపూరి పదార్థాల తయారీలో ఎక్కువగా వాడతారు.

**సీ సాల్ట్:** ఇందులో ఖనిజాల మోతాదు ఎక్కువ. దీన్ని సాస్‌లు, మసాలా, గ్రేవీ కూరల్లో ఎక్కువగా వాడతారు. టాపింగ్, డ్రెస్సింగ్‌ల్లోనూ వినియోగిస్తారు.

# చోఖామేళా

ఆధ్యాత్మికం



సాయిబాబా షిరిడీకి వచ్చినప్పుడు ఖండేరావు గుడిలోనికి పోబోతుంటే, ఆ ఆలయ పూజారి మహల్సాపతి వారించాడు. సాయిబాబా అప్పుడు కోపం తెచ్చుకోకుండా.. నీ అభిమతాన్ని అనుసరించి నేను దూరం నుండే దర్శనం చేసుకుంటాలే! దానికి అభ్యంతరం లేదనుకుటాను. మీ పురాణాలలో ఒక కథ ఉన్నది. పంచముడైన చోఖామేళా పాండురంగనికి ప్రియమైనవాడు. పాండురంగని వద్ద పూజ చేసే పురోహితులకంటే వంద రెట్లు శ్రేష్ఠుడు. శ్రీహరి ద్వారాన్ని చేరుటకు శ్రద్ధతో ప్రయత్నంచేసేవారు తప్ప మిగిలిన అందరూ పంచములే! ఎవరి ఆంతర్యం పరిశుద్ధంగా ఉంటుందో, వాడు సర్వత్ర పరిశుద్ధుడే! అన్నాడు. మహారాష్ట్రలో చోఖామేళాను గూర్చి తెలియని వారుండరు. అతనిని పాండురంగని ఆలయంలోపలకు రానీయలేదు. కానీ అంతటా పాండురంగని చూచి మైమరచిపోయే భక్తుడు. ఒకనాడు ఒక గోడను కడుతూండగా, అది కూలటం వలన చోఖామేళా, మరి కొందరు మరణించారు. శవాలను తీయటానికి చాలా సమయం పట్టింది. సామూహిక దహనం చేశారు. నామదేవునితో పాండురంగడు 'నా భక్తుడు చోఖామేళా అతని సమాధి నా మందిరమునకు ఎదురుగా ఉండాలనే ఒకే ఒక్క కోరికతో జీవించాడు. ఆ కోర్కె తీర్చుట నా లక్ష్యం' అన్నాడు. చోఖామేళా ఎముకలను గుర్తించటం సాధ్యం కాదుకదా? అన్నాడు నామదేవు. పాండురంగడు చోఖామేళుని ఎముకలు సహితం నా నామాన్ని ఉచ్చరిస్తాయి అన్నాడు. నాదేవుడు ఆ ఎముకల గుట్ట దగ్గరకు వెళ్లి, ఒకొక్క ఎముకను చెవి దగ్గర పెట్టుకొని, ఏవి అయితే పాండురంగని నాకు స్మరణ చేసినవో, వాటిని ఏరి తీసుకువచ్చి, పాండురంగని ఆలయమునకు ఎదురుగా చోఖామేళా సమాధిని నిర్మించాడు. చోఖామేళుని ఎముకలు రంగని నామాన్ని ఉచ్చరిస్తాయి. చోఖామేళుడు వైశాఖ బహుళ పంచమినాడు (మే నెల) దేహాన్ని త్యజించాడు. సాయిదేహాన్ని త్యజించాడు. మహా సమాధిని నిర్మించాడు. బొంబాయి నివాసియగు శ్రీమతి రుస్తుంజీ బాబా మహా సమాధిపై శిరమునుంచి బాబా నీవు జీవించి ఉన్నప్పుడు నా కష్టాలను కడతేర్చి నన్ను రక్షించినావు, ఇప్పుడు నాకు దిక్కెవ్వరు? అని రోదించగా ఆమెకు సమాధి నుండి రుస్తుంబేటా కబ్ ఆయా? అన్న మాటలు మూడుసార్లు వినిపించినవి. సాయి బాబా అంటారు నా ఎముకలు సహితము భక్తులతో మాట్లాడును.

- యం.పి.సాయినాథ్

## ఫీఫా క్లబ్ వరల్డ్ కప్‌లో రివర్ ప్లేట్ విజయం



**న్యూఢిల్లీ:** ఫీఫా క్లబ్ ప్రపంచ కప్‌లో రివర్ ప్లేట్ 3-1 తేడాతో టోర్నమెంట్‌ను విజయంతో ప్రారంభించింది. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా ఆతిథ్యం ఇచ్చిన ఫీఫా క్లబ్ ప్రపంచ కప్-2025లో భాగంగా బుధవారం అర్జెంటీనా ప్రతినిధి రివర్ ప్లేట్ మరియు జపాన్ జట్టు ఉరావా రెడ్ డైమండ్స్ సియాటిల్‌లోని లుమెన్ ఫీల్డ్‌లో ఒకదానికొకటి తలపడ్డాయి. 12వ నిమిషంలో ఫకుండో కొలిడియో గోల్ చేయడంతో రివర్ ప్లేట్ 1-0 ఆధిక్యంలోకి వెళ్ళింది. ఈ ఫలితంతో మొదటి అర్ధభాగం ముగియగా, 48వ నిమిషంలో, ఉరావా రెడ్ డిఫెన్స్‌లో జరిగిన పెద్ద తప్పిదానికి సద్వినియోగం చేసుకున్న సెబాస్టియన్ డ్రూస్సీ, తన తలతో బంతిని నెట్‌లోకి పంపి, తేడాను 2కి పెంచాడు. మ్యాచ్ 58వ నిమిషంలో, యుసుకే మాట్సువో పెనాల్టీ గోల్‌తో స్కోరును 21కి తీసుకువచ్చాడు. 73వ నిమిషంలో, మార్కోస్ అకునా ఉపయోగించిన కార్నర్ కిక్‌లో, మాక్సిమిలియానో మెజా హెడర్‌తో నెట్‌ను కొట్టి అర్జెంటీనా జట్టుకు మళ్లీ 2విభిన్న ఆధిక్యాన్ని అందించాడు. మిగిలిన నిమిషాల్లో ఇతర గోల్స్ లేనప్పటికీ, రివర్ ప్లేట్ 3 పాయింట్లతో టోర్నమెంట్‌ను ప్రారంభించింది.

## మహిళల టి20 వరల్డ్ కప్ షెడ్యూల్ విడుదల

### 2026 జూన్ 14న భారత్, పాక్ మధ్య హైటెన్షన్ మ్యాచ్

**న్యూఢిల్లీ:** మహిళల టి20 ప్రపంచకప్-2026 షెడ్యూల్ ఖరారైంది. ఈ మేరకు దీనికి సంబంధించి అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇంగ్లండ్ వేదికగా 2026 జూన్ 12వ తేదీన ఈ టోర్నమెంట్ ప్రారంభంకానుంది. తొలిసారిగా ఈ టోర్నమెంట్‌లో 12 జట్లు పాల్గొంటున్నాయి. భారత్, ఆస్ట్రేలియా, పాకిస్థాన్, సౌతాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, శ్రీలంక, వెస్టిండీస్‌లతో పాటు గ్లోబల్ క్వాలిఫయర్స్ ఫలితాల ఆధారంగా మరో నాలుగు జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు అర్హత సాధిస్తాయి. జూన్ 12వ తేదీన తొలి మ్యాచ్ ఆతిథ్య ఇంగ్లండ్, శ్రీలంక మధ్య జరగనుంది. టోర్నమెంట్‌లో గ్రూప్1లో ఇండియా, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, పాకిస్థాన్ ఉన్నాయి. గ్లోబల్ క్వాలిఫయర్‌లో అర్హత సాధించిన జట్లు ఈ గ్రూప్‌లో చోటు దక్కించుకుంటాయి. లీగ్ దశలో జూన్ 14 నుంచి 28 వరకూ ఇండియా ఐదు మ్యాచ్‌లు ఆడనుంది. ఇందులో తొలి మ్యాచ్‌లో భారత్ చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడనుంది. ఇక టోర్నమెంట్ సెమీఫైనల్స్ జూన్ 30, జులై 2 తేదీల్లో ఓవెల్ వేదికగా జరుగుతాయి. లార్డ్స్ వేదికగా ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. టి20 ప్రపంచకప్ 2026లో ఇండియా షెడ్యూల్ చూస్తే జూన్ 14న ఇండియా వర్సెస్ పాకిస్థాన్, 17న ఇండియా వర్సెస్ క్వాలిఫయర్, 21న ఇండియా వర్సెస్ సౌతాఫ్రికా, 25న ఇండియా వర్సెస్ క్వాలిఫయర్, 28న ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లు ఉన్నాయి.




## ఆసియా కప్: ఫైనల్స్‌కు భారత్ ఆర్చర్లు

**న్యూఢిల్లీ:** ఆసియా కప్-2026లో పురుషుల మరియు మహిళల ఫైనల్స్‌కు భారత కాంపౌండ్ ఆర్చర్లు దూసుకుపోయారు. ఆసియా కప్ లెగ్ 2లో భారత జూనియర్ కాంపౌండ్ ఆర్చరీ జట్టు తన ఆధిపత్యాన్ని ప్రదర్శించడం కొనసాగిస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న ఈ ఈవెంట్‌లో యువ భారత ఆర్చర్ల నైపుణ్యం, స్థిరత్వం మరియు రికార్డు స్థాయి ప్రదర్శనలు కనిపించాయి. కుశాల్ దలాల్ పురుషుల ఫైనల్లోకి దూసుకెళ్లాడు. సెమీఫైనల్లో బంగ్లాదేశ్‌కు చెందిన హిము బచ్చర్‌పై 147-143 తేడాతో విజయం సాధించి టాప్ సీడ్ కుశాల్ దలాల్ పురుషుల వ్యక్తిగత కాంపౌండ్ ఫైనల్‌లో స్థానం సంపాదించాడు. ఈ రౌండ్లలో అతని స్థిరమైన షూటింగ్ ఇప్పటికే పురుషుల విభాగంలో





భారత్‌కు కనీసం రజత పతకాన్ని ఖాయం చేసింది. మరో సెమీఫైనల్‌లో, 10వ సీడ్‌గా ఎలిమినేషన్ రౌండ్లలోకి ప్రవేశించిన భారత్‌కే చెందిన సచిన్ చెచీ, ఆస్ట్రేలియాకు చెందిన జాషువా మాచన్ చేతిలో ఓడిపోయాడు. చెచీ ఇప్పుడు కాంస్య పతకం కోసం బంగ్లాదేశ్‌కు చెందిన బచ్చర్‌తో పోటీ పడనున్నాడు. ఇక మహిళల వ్యక్తిగత కాంపౌండ్‌లో ఆల్ ఇండియన్ ఫైనల్ మహిళల కాంపౌండ్ ఆర్చరీలో భారత్ యొక్క బలమైన స్థానం షణ్ముఖి బుడ్డే మరియు తేజల్ సాల్వే ఫైనల్‌కు చేరుకుని, ఈ విభాగంలో భారతదేశానికి స్వర్ణం మరియు రజతం రెండూ లభించేలా చేశారు. 706 అర్హత స్కోరుతో టాప్ సీడ్ షణ్ముఖి, సెమీఫైనల్లో ఇండోనేషియాకు చెందిన యురికే నినా బోనిటా పెరీరాను 145-139 తేడాతో ఓడించింది. అలాగే క్వాలిఫైయింగ్ రౌండ్‌లో 700 పాయింట్లు సాధించిన రెండవ సీడ్ తేజల్ సాల్వే, మలేషియాకు చెందిన ఫాతిన్ నూర్ఫతేహ్ మట్ సల్లెహ్‌ను 147-142 తేడాతో ఓడించి ఫైనల్ లైనప్‌ను పూర్తి చేశాడు. ఈటోర్నమెంట్ ప్రారంభంలో, భారత జట్టు జూనియర్ కాంపౌండ్ విభాగంలో రెండు ప్రపంచ రికార్డులను బద్దలు కొట్టింది. షణ్ముఖి, తేజల్ మరియు తనిష్క తోకల్‌లతో కూడిన మహిళల కాంపౌండ్ జట్టు మొత్తం 2101 పాయింట్లతో కొత్త ప్రపంచ రికార్డును నమోదు చేసింది. మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో, కుశాల్, షణ్ముఖి అర్హతలో 1420 పాయింట్లతో మరో ప్రపంచ రికార్డును సృష్టించడం ద్వారా భారత్ కీర్తికి జోడించారు.




ఆట

## ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్‌లో.. భారత్ స్టార్లకు రికార్డుల ఛాన్స్

### శుభ్‌మన్ కెప్టెన్సీపై ఉత్కంఠ

**న్యూఢిల్లీ:** భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ప్రారంభం కానుంది. తొలి టెస్టు మ్యాచ్ 20 నుంచి 24 వరకు లీడ్స్‌లో జరగనుంది. ఈ సిరీస్ కోసం ఇప్పటికే ఇంగ్లాండ్ చేరుకున్న టీమ్‌ఇండియా ఆటగాళ్లు ముమ్మరంగా ప్రాక్టీస్ చేస్తున్నారు. సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్‌లు సుదీర్ఘ ఫార్మాట్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించిన తరువాత భారత జట్టు ఆడనున్న తొలి సిరీస్ ఇదే. ఈ క్రమంలో శుభ్‌మన్ గిల్ నాయకత్వంలోని భారత జట్టు ఎలా రాణిస్తుందోనన్న అందరిలో ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో టీమ్‌ఇండియా ఆటగాళ్లు శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా, రిషబ్ పంత్, యశస్వి జైస్వాల్, సిరాజ్‌లు పలు రికార్డులు అందుకునే అవకాశం ఉంది. టీమ్‌ఇండియా టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ టెస్టుల్లో 2వేల పరుగుల మైలురాయిని చేరుకునేందుకు మరో 107 పరుగులు అవసరం. ఇప్పటి వరకు గిల్ 32 మ్యాచ్‌ల్లో 35.05 సగటుతో 1893 పరుగులు చేశాడు. ఇందులో 5 సెంచరీలు, 7 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అయితే ఇంగ్లాండ్‌లో గిల్ రికార్డు ఏమంత గొప్పగా లేదు. 6 ఇన్నింగ్స్‌ల్లో 88 పరుగులు మాత్రమే చేశాడు. ఇక టీమ్‌ఇండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ టెస్టుల్లో 2వేల పరుగుల మైలురాయిని చేరుకునేందుకు మరో 202 పరుగులు అవసరం. ఇప్పటి వరకు యశస్వి 19 టెస్టుల్లో 52.88 సగటుతో 1798 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు శతకాలు, 10 అర్ధశతకాలు ఉన్నాయి. అంతర్జాతీయ క్రికెట్‌లో 9వేల పరుగుల మైలురాయిని చేరుకునేందుకు కేఎల్ రాహుల్ దగ్గరగా ఉన్నాడు. ఇప్పటి వరకు రాహుల్ 215 మ్యాచ్‌ల్లో 8565 పరుగులు చేశాడు. ఇందులో 17 సెంచరీలు, 57 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. టీమ్‌ఇండియా వికెట్ కీపర్, బ్యాటర్ రిషబ్ పంత్ టెస్టుల్లో 3వేల పరుగులు పూర్తి చేసేందుకు మరో 52 పరుగులు అవసరం. ఇప్పటి వరకు పంత్ 47 టెస్టుల్లో 42.1 సగటుతో 2948 పరుగులు చేశాడు. ఇందులో 6 శతకాలు, 15 అర్ధశతకాలు ఉన్నాయి. స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా కూడా ఓ ప్రత్యేక మైలురాయిని చేరుకోవాలని చూస్తున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 7వేల పరుగుల మైలురాయిని చేరుకునేందుకు జడేజాకు ఇంకా 309 పరుగలు అవసరం. అలాగే పేసర్ సిరాజ్ అంతర్జాతీయ క్రికెట్‌లో 200 వికెట్ల క్లబ్‌లో చేరేందుకు కేవలం 15 వికెట్ల దూరంలో ఉన్నాడు. వీరంతా రాణిస్తే ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌లో అవార్డుల పంట పండించే ఛాన్స్ కలుగుతుంది.

## మహిళల వన్ డే సిరీస్ దక్షిణాఫ్రికాదే

### వెస్టిండీస్‌పై 166 పరుగుల భారీ విజయం

**న్యూఢిల్లీ:** మహిళల వన్ డే సిరీస్‌ను దక్షిణాఫ్రికా కైవసం చేసుకుంది. బార్బడోస్‌లోని కేవ్ హిల్‌లో నిర్ణయాత్మక మ్యాచ్‌లో వర్ష ప్రభావంతో దక్షిణాఫ్రికా మహిళలు వెస్టిండీస్ మహిళలపై డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో 166 పరుగుల భారీ విజయాన్ని సాధించి సిరీస్‌ను గెలుచుకుంది. బుధవారం టాస్ ఓడి దక్షిణాఫ్రికాను బ్యాటింగ్‌కు ఆహ్వానించి ంది. కానీ లారా వోల్వార్ట్ మరియు టాజ్మిన్ బ్రిట్స్ మధ్య మొదటి వికెట్‌కు 184 పరుగుల ఆధిపత్య భాగస్వామ్యంతో పరిస్థితిని తలకిందులు చేశారు. జైదా జేమ్స్‌పై బౌండరీలు సాధించి, జానిలియా గ్లాస్గో బౌలింగ్‌లో ఒక సిక్స్ మరియు ఫోర్ బాదిన బ్రిట్స్ జట్టు ఈ చొరవను ఆరంభంలోనే అందిపుచ్చుకుంది. బ్రిట్స్, వోల్వార్డ్ అర్ధ




సెంచరీలు చేశారు. ఇద్దరూ కలిసి 100 పరుగుల భాగస్వామ్యాన్ని 13వ ఓవర్‌కు పెంచారు. బ్రిట్స్ 89 బంతుల్లో సెంచరీతో రాణించి, 91 బంతుల్లో 101 పరుగుల వద్ద అఫీ ఫ్లెచర్ చేతిలో, వోల్వార్డ్ 75 పరుగుల వద్ద ఔటయ్యారు. ఫ్లెచర్ కూడా 53 పరుగులకు 3 వికెట్లు పడగొట్టింది. దక్షిణాఫ్రికా తడబడినప్పుడు ఇన్నింగ్స్ మధ్యలో 200 పరుగులకే 1 వికెట్ నష్టానికి 6 వికెట్లకు 264 పరుగులు చేసినప్పటికీ, మారిజాన్ కాప్ దానిని సమర్థంగా ఎదుర్కొంది. ఆమె అజేయంగా 34 పరుగులు చేయడంతో దక్షిణాఫ్రికా 45.5 ఓవర్లలో 6 వికెట్లకు 278 పరుగుల వద్ద నిలిచింది, వర్షంతో ఇన్నింగ్స్‌ను ముందుగానే ముగించింది. డిఎల్ఎస్ ప్రకారం 288 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో వెస్టిండీస్ జట్టు కష్టాల్లో పడింది. ఫామ్‌లో ఉన్న కెప్టెన్ హేలీ మాథ్యూస్ 8 పరుగులకే ఔటైంది. మసాబాట క్లాస్ తొలి దశలోనే బౌలింగ్ ప్రారంభించి మొదటి రెండు ఓవర్లలోనే మూడు వికెట్లు పడగొట్టింది, దానికి నోన్కులులెకో మ్లాబా మరో రెండు వికెట్లు జోడించడంతో వెస్టిండీస్ 6 వికెట్లకు 40 పరుగులు చేసింది. ఏడో వికెట్‌కు 65 పరుగులు అందించిన ఆలియా అల్లీన్ (34) మరియు జహ్జారా క్లాక్సన్ కొద్దిసేపు పోరాడారు. కానీ క్లాస్ అసోసియేషన్‌ను దెబ్బతీసి 21 పరుగులకు 4 వికెట్లు పడగొట్టింది. వెస్టిండీస్‌ను 27.5 ఓవర్లలో 121 పరుగులకే ఆలౌట్ చేయడం ద్వారా సిరీస్ విజయాన్ని సాధించాడు.

## వాణిజ్యం

## అత్యంత సంపన్న కుటుంబాల్లో అంబానీయే టాప్!

**న్యూఢిల్లీ, జూన్ 18:** దేశంలోఅత్యంత ధనవంతులుగా అంబానీ కుటుంబం నిలిచింది. అంబానీ కుమారులు ఆకాశ్, అనంత్ అంబానీలు ఒక్కొక్కరు రూ. 3.6లక్షల కోట్ల నికరవిలువతో భారతదేశంలో అత్యంత ధనవంతులుగా నిలిచారు. క్రిసిల్ సహకారంతో దేశంలోని వివిధ రంగాల్లో సేవలందిస్తున్న అత్యంత సంపన్నుల జాబితాను 360 వన్ వెల్త్ తయారు చేసింది. ఈ జాబితాలో అంబానీ కుటుంబమే అగ్రస్థానంలో నిలిచింది మన దేశంలో ఈ నివేదికలో 2,013 మంది భారతీయ సంపద సృష్టికర్తల గురించి వివరించారు. వీరి మొత్తం నికరవిలువ సుమారు రూ.100 లక్షల కోట్లుగా ఉంది. ఈ నివేదిక కనీసం రూ.5 బిలియన్ల నికర విలువ కలిగిన ధన వంతులను పరిగణలోకి తీసుకుంది. వీరిలో వ్యవస్థాపకులు, నిపుణులు, పెట్టుబడి దారులు, టాప్ కంపెనీల వారసులు ఉన్నారు. వీరి సగటు నికర విలువ రూ.14.2 బిలియన్లు. ట్రాక్ చేయబడిన సంపదలో భారతదేశంలోని టాప్50 వ్యాపార సంస్థలు 59శాతం వాటా కలిగి ఉన్నాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, అదానీ ఎంటర్ ప్రైజెస్ మాత్రమే 12 శాతం నియంత్రణలో ఉన్నాయి. ఈ



అధ్యయనం ప్రకారం సమగ్ర జాబితాలో కనీసం రూ.500 కోట్ల నికర విలువ కలిగిన 2,013 మంది ధనవంతులు ఉన్నారు. వీరి సంపద దాదాపు రూ.100 లక్షల కోట్లుగా ఉందని వెల్త్ నివేదిక తెలిపింది. దేశంలో 161 మంది వ్యక్తులు రూ.10,000 కోట్లకు మించి ఆస్తులను కలిగి ఉండగా, 169 మంది వ్యక్తులు రూ.5,000 రూ.10,000 కోట్ల మధ్య సంపద కలిగి ఉన్నారని ఈ తాజా అధ్యయనం తెలిపింది. దేశంలోని తిరుగులేని ఆర్థిక కేంద్రంగా దేశ ఆర్థిక రాజధాని ముంబై అవతరించింది. ముంబైలో దేశంలోనే మొత్తం సంపదలో 40శాతం వాటాను కలిగి ఉంది. ఆర్థిక రాజధానిలో 577 మంది సంపద సృష్టికర్తలు ఉన్నారు. ముంబై తర్వాత న్యూఢిల్లీ, బెంగళూరు వరుసగా 17శాతం, 8శాతం వాటాతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.బ్యాంకింగ్, టెలికాం, విమానయాన రంగాలు సగటు వ్యక్తిగత సంపదలో అగ్రస్థానంలో ఉన్నాయి. ఇవి రూ.7,900 కోట్ల నుండి రూ.8,500 కోట్ల వరకు ఉన్నాయి. ఫార్మా స్యూటికల్స్ రంగం ముందంజలో ఉంది. దీని తరువాత ఆర్థికపరమైన సేవలు, ఐటీ రంగం ఉన్నాయి. మహిళలు ముందంజలో ఉన్నారు.

## కొత్త ఫాస్టాగ్ వార్షిక పాస్ తెచ్చిన కేంద్రం

**న్యూఢిల్లీ, జూన్ 18:** జాతీయ రహదారులపై ప్రయాణం విషయంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ను తీసుకొచ్చింది. స్వాతంత్ర్య దినోత్సవం రోజైన ఆగస్టు 15 నుంచి ఈ యాన్యువల్ పాస్ అందుబాటులోకి రానుంది. రూ.3 వేలు చెల్లించి ఈ పాస్ తీసుకోవాల్సి ఉంటుందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ బుధవారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. యాక్టివేట్ చేసిన పాస్‌లు ఏడాదిపాటు లేదా 200 ట్రిప్పులు (ఏది ముందైతే అది) చెల్లుబాటు అవుతుందని పేర్కొన్నారు. కార్లు, జీపులు, వ్యాన్లు వంటి నాన్ కమర్షియల్ వాహనాలకు ఇది వర్తిస్తుందని వెల్లడించారు. దేశవ్యాప్తంగా అన్ని జాతీయ రహదారులపై ఇది పనిచేస్తుందని నితిన్ గడ్కరీ తెలిపారు. దీని యాక్టివేషన్ కోసం త్వరలోనే ఓ లింక్‌ను అందుబాటులోకి తెస్తామని చెప్పారు. రాజ్‌మార్గ్ యాప్‌లో ఈ లింక్ అందుబాటులోకి వస్తుందన్నారు. వార్షిక పాస్ తీసుకురావాలన్న




ప్రయాణికుల దీర్ఘకాలిక డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ పాస్‌ను తీసుకొచ్చినట్లు తెలిపారు. టోల్‌ప్లాజాల వద్ద రద్దీని, వివాదాలు తగ్గించేందుకు ఇది ఉపకరిస్తుందని పేర్కొన్నారు. లక్షలాది మంది ప్రైవేటు వాహనదారులకు సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందిస్తుందని గడ్కరీ పేర్కొన్నారు.

## మెటా భారీ ఆఫర్లకు ఓపెన్‌ఏఐ గట్టి షాక్ !

**వాషింగ్టన్, జూన్ 18:** ప్రముఖ టెక్ సంస్థ మెటాపై ఓపెన్‌ఏఐ సీఈఓ శామ్‌ఆల్ట్‌మన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ సంస్థలోని ఏఐ నిపుణులను ఆకర్షించేందుకు మెటా భారీ ఆఫర్లు ప్రకటించిందన్నారు. అత్యధిక వార్షిక ప్యాకేజీతో పాటు, 100 మిలియన్ డాలర్ల వరకు సైన్‌ఆన్ బోనస్‌లను ఆశజూపినట్లు తెలిపారు. తాజాగా తన సోదరుడు జాక్ ఆల్ట్‌మన్ నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మెటా తమను పోటీదారుగా భావిస్తోందని శామ్ ఆల్ట్‌మన్ అన్నారు. అందుకే నిపుణులైన ఇంజినీర్లను ఆకర్షించడానికి 100 మిలియన్ డాలర్లు (సుమారు రూ.864 కోట్లు) ఇచ్చేందుకు సిద్ధమైందని వెల్లడించారు. అయితే తమ సంస్థ ప్రత్యేక ప్యాకేజీలు అందిస్తోందని తెలిపారు. దీంతో ఒక్క ఉద్యోగి కూడా మెటా ఆఫర్‌ను స్వీకరించలేదని వివరించారు. భారీ వేతనంతో ఉద్యోగులను ఆకర్షించే మెటా వ్యూహం దీర్ఘకాలికంగా కొనసాగలేదని, డబ్బు మాత్రమే ఏఐ రేసులో విజయాన్ని తెచ్చిపెట్టదన్నారు. మెటా తన ఏఐ లక్ష్యాలను సాధించేందుకు తీవ్రంగా శ్రమిస్తోంది. ఇటీవల స్కేల్



ఏఐ మాజీ సీఈఓ అలెగ్జాండర్ వాంగ్ నేతృత్వంలో సూపర్ ఇంటెలిజెన్స్ బృందాన్ని ఏర్పాటు చేసింది. అంతే కాదు ఏఐ కోసం 14 బిలియన్ డాలర్లపైగా పెట్టుబడి పెట్టింది. మరో వైపు.. ఓపెన్‌ఏఐ, గూగుల్‌డీప్‌మైండ్ నుంచి ప్రతిభావంతుల్ని ఆకర్షించేందుకు మెటా అత్యధిక వేతన ఆఫర్లను అందిస్తోందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి.

## 'ఇవి' కారు వాడే వారికి అలర్ట్..

**ముంబై, జూన్ 18:** ఎండలు అధికంగా ఉన్న సమయంలో మీ ఎలక్ట్రిక్ కారును ఫుల్ కండిషన్‌లో ఉంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఉష్ణోగ్రత పెరుగుదల కారణంగా బ్యాటరీ సామర్థ్యం తగ్గే అవకాశం ఉంది. వేసవిలో 'ఇవి' పరిధిని పెంచడానికి నిపుణులు చెప్పే సులభమైన చిట్కాల గురించి మరిన్ని విషయాలను తెలుసుకుందాం. వేసవిలో ఏసీ వాడడం వల్ల బ్యాటరీ వినియోగం పెరుగుతుంది. దూరం ఆదా చేయడానికి, కారును నీడలో పార్క్ చేసి, కారు ఛార్జింగ్‌లో ఉన్నప్పుడు ప్రీకూలింగ్ ఫీచర్‌ను ఉపయోగించండి. ఏసీను తక్కువ ఉష్ణోగ్రతకు సెట్ చేయాలి లేదా డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఫ్యాన్‌ను మాత్రమే ఉపయోగించాలి. ఎండలు అధికంగా ఉంటే టైర్ ప్రెజర్ పెరుగుతుంది. ఇది రోలింగ్ నిరోధకతను ప్రభావితం చేస్తుంది. కాబట్టి మీ కారు కంపెనీ సిఫార్సు చేసిన విధంగా టైర్ ప్రెజర్ ఉందని నిర్ధారించుకోవాలి. సరైన టైర్ ప్రెజర్ మైలేజ్‌ను 5 నుండి 10 శాతం పెంచుతుంది. స్పీడ్ డ్రైవింగ్, ఆకస్మిక బ్రేకింగ్ బ్యాటరీని డ్రెయిన్ చేస్తాయి. కాబట్టి కారు వేగాన్ని స్థిరంగా ఉంచాలి. అలాగే పునరుత్పత్తి బ్రేకింగ్‌ను గరిష్టంగా ఉపయోగించుకోవాలి. ఇది బ్యాటరీకి కొంత శక్తిని తిరిగి ఇస్తుంది. క్రూయిజ్ కంట్రోల్‌ని ఉపయోగించడం వల్ల కూడా పరిధి మెరుగుపడుతుంది. బ్యాటరీ టెంపరేచర్ అధిక ఉష్ణోగ్రతలు బ్యాటరీ జీవితకాలం, పరిధిని తగ్గిస్తాయి. కాబట్టి మీ కారు నీడలో లేదా గ్యారేజీలో పార్క్ చేయడం మంచింది.



వాహనంలో బ్యాటరీ థర్మల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఉంటే దానిని యాక్టివ్‌గా ఉంచాలి. ఛార్జింగ్ సమయంలో బ్యాటరీని 80కి పరిమితం చేయండి. ఎందుకంటే పూర్తిగా ఛార్జ్ చేయడం వల్ల వచ్చే వేడి బ్యాటరీపై ఒత్తిడి పెంచుతుంది. పైకప్పు రాక్‌లు లేదా అదనపు సామగ్రి గాలి నిరోధకతను పెంచుతాయి. ఇలా జరగడం వల్ల మైలేజ్‌పై తీవ్ర ప్రభావం చూపతుంది. వాహనం నుంచి అనవసరమైన బరువును తొలగించడంతో పాటు ఏరోడైనమిక్స్‌ను మెరుగుపరచడం ద్వారా ఈవీ పరిధిని పెంచవచ్చు. వేసవిలో ఉష్ణోగ్రతలు తక్కువగా ఉన్నప్పుడు రాత్రిపూట లేదా తెల్లవారుజామున ఛార్జ్ చేయాలి. బ్యాటరీ వేడెక్కుతుంది కాబట్టి ఫాస్ట్ ఛార్జింగ్‌ను తక్కువగా ఉపయోగించండి. మీ ట్రిప్‌ను ప్లాన్ చేసుకునే ముందు ఛార్జింగ్ స్టేషన్లు ఎక్కడ ఉన్నాయో తెలుసుకోవాలని సూచిస్తున్నారు.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 18:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప నష్టాల్లో ముగిశాయి. పశ్చిమాసియాలో ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల ప్రభావంతో సూచీలు వరుసగా రెండో రోజూ నష్టాల్లో ముగిశాయి. ఫైనాన్షియల్, ఆటో స్టాక్స్ రాణించడం సూచీలకు కొంతమేర కలిసొచ్చింది. మరోవైపు

అమెరికా ఫెడరల్ రిజర్వ్ పాలసీ నిర్ణయం వెలువనుండడంతో మదుపర్లు ఆచితూచి వ్యవహరించారు. రూపాయి మారకం విలువ బంగారం ధర సెన్సెక్స్ ఉదయం 81,314.62 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,583.30) నష్టాల్లో ప్రారంభమైంది. తర్వాత లాభాల్లోకి వచ్చినప్పటికీ ఎంతో సేపు నిలవలేదు. ఇంట్రాడేలో 81,237.01 81,858.97 పాయింట్ల మధ్య కదలాడిన సూచీ.. చివరికి 138 పాయింట్ల నష్టంతో 81,444.66 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 41 పాయింట్లు కోల్పోయి 24,812.05 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.48గా ఉంది. టీసీఎస్, అదానీ పోర్ట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. ఇండస్ ఇండ్ బ్యాంక్, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతీ సుజుకీ, ఏషియన్ పెయింట్స్ లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 76 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 3397 డాలర్ల వద్ద ట్రేడయింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ పాలసీ నిర్ణయం వెలువడనుంది. ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్ల విషయంలో స్పష్టత కోసం ఇన్వెస్టర్లు వేచి చూస్తున్నారు. ఫలితంగా కమోడిటీ మార్కెట్లు, ఇండెక్స్ ఫ్యూచర్స్‌లో తక్కువ ట్రేడింగ్ కనిపించింది. ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతలు, అంతర్జాతీయ వడ్డీ రేట్లు, రూపాయి బలహీనత వంటి అంశాలు దగ్గరగా గమనించాల్సిన అంశాలు. ఇన్వెస్టర్లు తక్కువ మౌలికత కలిగిన స్టాక్స్‌కు దూరంగా ఉండడం మంచిదని విశ్లేషకులు సూచిస్తున్నారు.



## 16శాతం తగ్గిన రత్నాభరణాల ఎగుమతులు

**ముంబై, జూన్ 18:** మనదేశం నుంచి రత్నాభరనాల ఎగుమతులు ఈ యేడాది మే నెలలో 2,263.42 మిలియన్ డాలర్ల అంటే రూ.19,260.81 కోట్లకు పరిమితమయ్యాయని రత్నాభరణాల ఎగుమతి ప్రోత్సాహక మండలి వెల్లడించింది. గతేడాది ఇదే నెలలో ఎగుమతులు 2688.38 మిలియన్ల అంటే రూ.22,414.02 కోట్లతో పోలిస్తే 15.81శాతం పడిపోయాయి. ఇదే నెలలో మన దేశంలోకి రూ.14,393.12 కోట్ల విలువైన రత్నాభరణాలు దిగుమతి అయ్యాయి. గతేడాది ఇదే నెలలో వచ్చిన రూ.16,184.80 కోట్ల కంటే 12.96 శాతం తగ్గాయి. ప్రధానంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన టారిఫ్ కారణంగా అంతర్జాతీయ వాణిజ్యంలో నెలకొన్న అనిశ్చితి వల్ల డిమాండ్ బలహీనపడిందని, దీనికి తోడు భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు మరింత ఒత్తిడిని పెంచాయని కూడా అభిప్రాయపడింది. సమీక్షించిన నెలలో కట్ అండ్ పాలిషన వజ్రాల ఎగుమతులు 35.49 శాతం పడిపోయాయి. ప్రధాన మార్కెట్లు అయిన అమెరికా, చైనాలలో డిమార్ తగ్గడంతో వీటి ఎగుమతుల విలువ రూ.12,272 కోట్ల నుంచి రూ.8,889.81 కోట్లకు తగ్గాయి. ఇదే నెలలో కట్ అండ్ పాలిషన చేసిన వజ్రాల దిగుమతులు 38.76శాతం పడిపోయాయి. ముడి వజ్రాల దిగుమతులు 5.46 శాతం తక్కువగా రూ.19,949.36 కోట్ల విలువైన దిగుమతులు జరిగాయి. అమెరికా, చైనా మార్కెట్ల ప్రభావంతో పాటు ధరలు తగ్గిపోవడం, సరఫరా దెబ్బతినడం వంటి అంశాలు వ్యాపారులకు ఇబ్బందిగా పరిణమించాయి.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.